/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | ఆదివారం • 9-4-2023 • సంపుటి:7 • సంచిక:68 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


చైత్రమాసం, ఆదివారం, తిథి: చవితి, ఉ.9.35 నుంచి రేపు ఉ.8.37 వరకు, నక్షత్రం: విశాఖ, మ.2.00 వరకు తదుపరి అనూరాధ, వర్జ్యం: రా.11.30 నుంచి రేపు ఉ.1.06 వరకు, దుర్ముహూర్తం: సా.4.52-5.42 వరకు, రాహుకాలం: సా.4.59-6.32 వరకు

## ప్రపంచంలోని మొత్తం బంగారు నిల్వల్లో 8 శాతం భారత్‌లోనే..

వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ వెల్లడి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఫిబ్రవరి 2023లో బంగారం ధరలు భారీగా పెరిగినప్పటికీ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 3 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. ఈ కొనుగోలు తర్వాత, ఆర్బీఐ వద్ద బంగారం నిల్వ 790.2 టన్నులకు పెరిగింది. వరల్ గోల్ కౌన్సిల్‌ను ఉటంకిస్తూ ఈ సమాచారాన్ని వెల్లడించింది. వరల్డ్ గోల్ కౌన్సిల్ ప్రకారం.. ఈ ఆర్బీఐ కొనుగోలు తర్వాత, ప్రపంచంలోని 8 శాతం బంగారం నిల్వలు ఇప్పుడు భారతదేశంలోనే ఉన్నాయి. 2022 మొదటి త్రైమాసికంలో భారతదేశం మొత్తం 760.42 టన్నుల ..మిగతా 2లో

## భారత్‌ను సందర్శించనున్న ఉక్రెయిన్ మంత్రి..

యుద్ధం తర్వాత తొలి అధికారిక పర్యటన



న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఉక్రెయిన్ ఉప విదేశాంగ మంత్రి ఎమిన్ జపరోవా నాలుగు రోజుల పాటు భారత్‌లో పర్యటించనున్నారు. సోమవారం భారత్‌లో అడుగుపెట్టనున్న ఆమె.. ఈ పర్యటనలో ద్వైపాక్షిక సంబంధాలు, ఉక్రెయిన్‌లోని ప్రస్తుత పరిస్థితులు, గ్లోబల్ ..మిగతా 2లో



## హడలెత్తిస్తున్న కరోనా..

వరుసగా రెండో రోజూ 6 వేలకు పైగా కేసులు..

5.63 శాతానికి పాజిటివిటీ రేటు

పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్న కొత్త వేరియంట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: భారత్ మరోసారి కరోనా హడలెత్తిస్తోంది. వరసగా రెండో రోజు ఆరువేలకుపైగా కరోనా కేసులు నమోదు అయ్యాయి. శనివారం కొత్తగా మరో 6,155 మంది కరోనా బారినపడ్డారు. 204 రోజుల్లో ఇవే అత్యధిక కేసులు. దీంతో అదుపులోనే ఉందనుకుంటే మెల్లగా కోరలు చాస్తోంది కరోనా ..మిగతా 2లో



# కుటుంబ పాలన నుంచి.. విముక్తి కలిగిస్తాం

అవినీతిని భారీగా పెరిగింది.. : ప్రధాని

వారి పట్ల కఠినంగా వ్యవహరిద్దామా? వద్దా?

అభివృద్ధికి సహకరించడం లేదు

ప్రధాని నరేంద్ర మోదీ

మీ అందరికీ నమస్కారాలు..

అంటూ తెలుగులో ప్రసంగించిన మోదీ

హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): 'రాష్ట్రంలో కుటుంబ పాలన, అవినీతి రాజ్యమేలుతున్నాయి. తండ్రి, కొడుకు, కుమార్తె.. అంతా అధికారంలో ఉంటారు. కుటుంబ పాలన కారణంగా అవినీతి పెరుగుతోంది. కుటుంబ పాలన, అవినీతి వేర్వేరు కాదు. కొంత ..మిగతా 2లో



### పట్టాలెక్కిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్

సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్ రైలును ప్రారంభించిన మోదీ 2



## రాబోయే ఐదు రోజుల్లో దంచికొట్టనున్న ఎండలు

ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ పెరిగే అవకాశం

వడగాలుల తీవ్రత ఎక్కువ ఐఎండీ హెచ్చరిక..

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఏప్రిల్ మొదటి వారంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. అయితే రాబోయే 5 రోజుల్లో దేశంలోని చాలా ప్రాంతాల్లో ఎండలు దంచికొట్టనున్నట్లు భారత వాతావరణ శాఖ(ఐఎండీ) హెచ్చరించింది. చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో మధ్యప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఉరుములు, బలమైన ఈదురుగాలులతో వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. వాయువ్య, ద్వీపకల్ప ప్రాంతాన్ని మినహాయించి చాలా ప్రాంతాల్లో ఏప్రిల్ నుంచి జూన్ వరకు సాధారణం కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని ఐఎండీ ఇటీవల తెలిపింది. బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్ మరియు హర్యానాలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రత గణనీయంగా పెరుగుతుందని వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని ..మిగతా 2లో



## సుఖోయ్‌లో ప్రయాణించిన రాష్ట్రపతి

గువాహటి, ఏప్రిల్ 8: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈశాన్య రాష్ట్రం అస్సాంలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె తొలిసారిగా సుఖోయ్-30 యుద్ధ విమానంలో ప్రయాణించారు. ఈ ఉదయం తేజ్‌పూర్‌లోని భారత వాయుసేనకు చెందిన వ్యూహాత్మక వైమానిక స్థావరానికి చేరుకున్న రాష్ట్రపతి ముర్ము.. తొలుత భద్రతా దళాల నుంచి సైనిక వందనం అందుకున్నారు. అనంతరం ఆమె ఫ్లయింగ్ సూట్ ధరించి సుఖోయ్-30 విమానంలో కొద్దిసేపు విహరించారు. ఈ విమానాన్ని గ్రూప్ కెప్టెన్ నవీన్ కుమార్ తివారీ ..మిగతా 2లో

## కేటీఆర్ లీగల్ నోటీసులపై రేవంత్ రెడ్డి కౌంటర్!



హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి రిప్లై ఇచ్చారు. లీగల్ నోటీసులో పలు అంశాలతో ఆయన కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. లీగల్ నోటీసులు వెనక్కి తీసుకోకపోతే క్రిమినల్ చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమమే ఉద్యోగాల కేంద్రంగా జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమంతో కేటీఆర్‌కు సంబంధం లేదని.. ఆసమయంలో ఆయన దేశంలో లేనందున ఆ బాధ తెలియదన్నారు. టీఎస్పీఎస్సీకి టెక్నికల్ సపోర్ట్ అంతా ఐటీశాఖ అందిస్తోందని ఆరోపించారు. అలాంటప్పుడు కేటీఆర్ తనకు సంబంధం లేదని ఎలా చెబుతారని ప్రశ్నించారు. నేరారోపణలు ఎదుర్కొంటున్న రాజశేఖర్ రెడ్డి నియామకం కూడా ఐటీశాఖ ద్వారానే జరిగిందన్నారు. టీఎస్పీఎస్సీ ఉద్యోగాల విషయంలో నిరుద్యోగుల తరపున మాట్లాడానని చెప్పారు. పేపర్ లీకేజీపై హైకోర్టులో పిటిషన్ వేశామని.. ఈడీ, సీబీఐకి ఫిర్యాదు చేశామని తెలిపారు.

## అభివృద్ధిపై చర్చకు ప్రధాని సిద్ధమా?

ప్రధాని వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన మంత్రులు

హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): సికింద్రాబాద్‌లో జరిగిన బహిరంగసభలో ప్రధాని మోదీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మంత్రులు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభం కోసం సికింద్రాబాద్ వచ్చిన ప్రధాని.. రాజకీయాలు చేయడం మంచిది కాదని మండిపడ్డారు. కుటుంబ పాలన ఉన్న పార్టీలతో బీజేపీ పొత్తు పెట్టుకోలేదా అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన ప్రధాని రాజకీయాలు చేయడం మంచిది కాదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామన్న మంత్రి తలసాని.. ప్రధాని తమతో చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం ఎందులో సహకరించలేదో ప్రధాని చెప్పాలన్నారు. హైదరాబాద్ వచ్చి మరీ తిట్టాలా.. ఢిల్లీలో కూర్చొని



తిట్టొచ్చు కదా మంత్రి ఎద్దేవా చేశారు. కేంద్రం ఏం అభివృద్ధి పనులు చేస్తుంటే అడ్డుకుంటున్నామో చెప్పాలని మంత్రి అన్నారు. తెలంగాణలో అభివృద్ధి జరగకపోతే అవార్డులు ఎందుకు ఇస్తున్నారు. అవార్డులు ఇస్తున్నారు కానీ నిధులు మాత్రం ..మిగతా 2లో



## 8 ఏళ్లలో 23.2లక్షల కోట్ల 'ముద్ర' రుణాలు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: చిరు వ్యాపారులు, సూక్ష్మ, చిన్నతరహా సంస్థలకు రుణాలను అందించడమే లక్ష్యంగా కేంద్రం తీసుకొచ్చిన ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకం కింద ఇప్పటి వరకు రూ.23.2 లక్షల కోట్ల రుణాలు బ్యాంకులు మంజూరు చేశాయని కేంద్రం వెల్లడించింది. గడిచిన ఎనిమిదేళ్లలో 40.82 కోట్ల మంది ఈ పథకం కింద లబ్ధి పొందారని పేర్కొంది. కొత్తగా వ్యాపారం చేయాలనుకునే వారికి, వ్యాపార విస్తరణకు ఆర్థిక చేయూతను అందించేందుకు రూ.10 లక్షల వరకు ..మిగతా 2లో

## ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటాం..

మోదీని గద్దె దించుతాం..

సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

ఉపాధి హామీపై పోస్టు కార్డుల ఉద్యమం ప్రారంభం

మొదటి పోస్ట్ కార్డు రాసిన మంత్రి ఎర్రబెల్లి



హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): ప్రధాని మోదీ బహిరంగ సభలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండిపడ్డారు. రైతులపై విద్యుత్ భారం పెంచుతామంటే వ్యతిరేకించాం తప్ప, కేంద్రానికి అన్ని విషయాల్లో సహకరించామని ఆయన తెలిపారు. సహకరించలేదని మోదీ ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. 9 ఏళ్ల పాటు కేంద్రానికి సహకరించామని.. ఏ బిల్లు పెట్టినా ఓటేశామన్నారు. దేశంలో లాభాల బాటలో ఉన్న సంస్థ తెలంగాణలోని ..మిగతా 2లో

## ప్రకృతి వైద్యానికి కేరాఫ్‌గా తెలంగాణ

వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): ప్రకృతి వైద్యానికి తెలంగాణ కేరాఫ్ అడ్రస్‌గా నిలిచేలా కృషి చేయాలని సీఎం కేసీఆర్ చెప్పారని మంత్రి హరీశ్ రావు అన్నారు. సనాతన భారతీయ వైద్యాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్నివిధాలుగా పనిచేస్తున్నదని వెల్లడించారు. హెల్త్ హబ్ అయిన హైదరాబాద్లో చికిత్స పొందేందుకు దేశవిదేశాల నుంచి ఇక్కడికి పేషెంట్లు వస్తుంటారని, ఆయుష్ వైద్యం పొందేందుకు సైతం వచ్చేలా నేచర్ క్యూర్ దవాఖాన ఎదుగాలన్నారు. హైదరాబాద్ అ



మీర్‌పేటలోని నేచర్ క్యూర్ దవాఖానలో రూ.10 కోట్లతో ఏర్పాటు చేసిన ..మిగతా 2లో



## ప్రభుత్వ ఉద్యోగులకు ఒంటిపూట విధులు..

పంజాబ్ సర్కార్ కీలక నిర్ణయం

చండీగఢ్, ఏప్రిల్ 8: సాధారణంగా వేసవిలో పిల్లలకు ఎండల నుంచి ఉపశమనం కల్పించేందుకు బడులను ఒంటిపూటే నిర్వహిస్తుంటారు. అయితే ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఇలాంటి సదుపాయాన్ని కల్పించింది ..మిగతా 2లో

### మంచిమాట

నిలబడి ఆలోచిస్తే
అద్భుతాలు జరగవు..
నిరంతం శ్రమిస్తేనే
విజయం నిన్ను
వరిస్తుంది.

శుభోదయం

## పదో తరగతి విద్యార్థి హరీశ్‌కు హైకోర్టులో ఊరట



హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): ఇటీవల కమలాపూర్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నుంచి పదో తరగతి హిందీ ప్రశ్నపత్రం వాట్సాప్‌లో చక్కర్లు కొట్టిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. పదోతరగతి విద్యార్థి హరీశ్ వద్ద నుంచి ప్రశ్న పత్రం బయటకు వచ్చినట్టు తేలడంతో చీఫ్ సూపరింటెండెంట్ అతన్ని ఐదేళ్ల ..మిగతా 2లో

## కేసీఆర్ కోసం ఎదురుచూశాం

శాలువా కూడా తెచ్చా

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): ప్రధానమంత్రి నరేంద్రమోదీ సభకు సీఎం కేసీఆర్ ఎందుకు రాలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్‌కు అంత ముఖ్యమైన పని ఏంటని, నేటి సీఎం షెడ్యూల్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కోసం ఎదురు చూశానన్న సంజయ్.. ఆయనను సన్మానించేందుకు శాలువ కూడా తీసుకువచ్చానని సెటైర్లు వేశారు. దేశ ప్రధాని రాష్ట్ర అభివృద్ధి కోసం హైదరాబాద్‌కు వస్తే కేసీఆర్ ఎందుకు రాలేదని నిప్పులు చెరిగారు ..మిగతా 2లో



## 12న ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): ఈ నెల 12వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించాలని సీఎం కేసీఆర్ ..మిగతా 2లో

## భారత్‌ను సందర్శించనున్న ఉక్రెయిన్ మంత్రి..

(మొదటిపేజీ తరువాయి)

సమస్యల గురించి చర్చించనున్నారు. గతేడాది ఫిబ్రవరిలో రష్యా దాడి ప్రారంభమైనప్పటి నుంచి ఉక్రెయిన్‌కి ఇది మొదటి అధికారిక పర్యటన. తన ఈ పర్యటనలో విదేశాంగ వ్యవహారాలు, సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి మీనాక్షి లేఖితో పాటు డిప్యూటీ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ విక్రమ్ మిస్రీని కూడా ఝపరోవా కలవనున్నారు. ఈ సందర్భంగా.. 'ఉక్రెయిన్ భారతదేశంతో స్నేహపూర్వక సంబంధాలు, బహుముఖ సహకారాన్ని పంచుకుంటోంది. దౌత్య సంబంధాలను నెలకొల్పిన గత 30 సంవత్సరాలలో.. విద్య, వాణిజ్యం, సంస్కృతి, రక్షణ రంగాల్లో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారం గణనీయమైన పురోగతిని సాధించింది. ఈ పర్యటన.. పరస్పర అవగాహన, ఆసక్తులను మరింత పెంచుకునే సందర్భంగా నిలవనుంది'' అంటూ ఒక అధికారిక ప్రకటన తెలిపింది. భారత ప్రభుత్వంతో చర్చల సందర్భంగా.. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీ ప్రతిపాదించిన 10 పీస్ ఫార్ములాను మంత్రి రూపరోవా ప్రస్తావించనున్నారని, దీన్ని గ్లోబల్ వాయిస్‌గా మార్చడంలో భారత్ మద్దతును కోరనున్నారని తెలిసింది. అలాగే.. ఆమె ప్రధాని మోడీని కైవ్‌కు ఆహ్వానించే అవకాశం ఉంది. జీ20 సమ్మిట్‌లో ఆహ్వానం పొందేందుకు కూడా ఉక్రెయిన్ ఆసక్తిగా ఎదురుచూస్తోంది. కాగా.. ఈ ఏడాది జీ20 సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనున్న భారత్, ఉక్రెయిన్‌పై దాడి చేసినందుకు మిత్రదేశమైన రష్యాను నిందించడానికి నిరాకరించిన విషయం తెలిసిందే. అలాగే.. రష్యన్ చమురు కొనుగోళ్లను పెంచుతూ, దౌత్యపరమైన పరిష్కారాన్నీ కోరింది. ప్రధాని మోదీ సైతం ఇరు దేశాల అధ్యక్షులతో ఇప్పటికే చాలాసార్లు ఫోన్‌లో మాట్లాడారు. ఈ సమస్యని శాంతియుతంగా పరిష్కరించాలని సూచిస్తూ వచ్చారు. మరోవైపు.. యుద్ధంలో దెబ్బతిన్న విద్యుత్ మౌలిక సదుపాయాలను సరిచేయడానికి ఔషధాలు, వైద్య పరికరాలు, ఇంధన పరికరాలతో సహా మరిన్ని మానవతా సహాయం కోసం భారతదేశాన్ని ఉక్రెయిన్ అభ్యర్థించింది.

## ప్రపంచంలోని మొత్తం బంగారు నిల్వల్లో 8 శాతం భారత్‌లోనే..

(మొదటిపేజీ తరువాయి)

బంగారం కలిగి ఉంది. రెండో త్రైమాసికం ముగిసే సమయానికి 767.89 టన్నులు, మూడో త్రైమాసికం ముగిసే సమయానికి 785.35 టన్నులు, 2022 నాలుగో త్రైమాసికం ముగింపు నాటికి 787.40 టన్నుల నిల్వలు ఉన్నాయి. అంటే గత ఏడాది కాలంలో ఆర్బీఐ దాదాపు 30 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. గ్లోబల్ ఒత్తిడి కారణంగా గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్‌లో నెలకొన్న గందరగోళాన్ని దృష్టిలో ఉంచుకుని మంచి రాబడి, సురక్షితమైన పెట్టుబడి కోసం ఆర్బీఐ బంగారాన్ని భారీగా కొనుగోలు చేసింది. జూన్ 2020, మార్చి 2021 మధ్య, ఆర్బీఐ 33.9 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసిందని నివేదికలు చెబుతున్నాయి. 2021-22లో ఆర్బీఐ దాదాపు రెట్టింపు అంటే 65 టన్నుల బంగారం. ఏప్రిల్ 2020, సెప్టెంబర్ 2022 మధ్య, ఆర్బీఐ 132.34 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. అదే సమయంలో భారతీయుల వద్ద దాదాపు 25,000 టన్నుల బంగారం ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి.

## హడలెత్తిస్తున్న కరోనా..

(మొదటిపేజీ తరువాయి)

మహమ్మారి. దేశంలో కరోనా వ్యాప్తి మళ్లీ మొదలవ్వడంతో ఆందోళన కలిగిస్తోంది. దేశంలో కరోనా కేసులు రోజురోజుకు అధికమవుతున్నాయి. నిన్న 6వేల 50 కేసులు నమోదవగా, ఇవాళ కొత్తగా మరో 6వేల 155 మంది కరోనా బారినపడ్డారు. వరుసగా రెండు రోజులు 6వేలకు పైనే నమోదైన కరోనా కేసులు. ఇక దేశంలో యాక్టివ్ కేసులు ఏకంగా 31వేల మార్క్ దాటడంతో మరింత డేంజర్ సిగ్నల్ సూచిస్తోంది. ప్రస్తుతం దేశంలో 31వేల 194 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. గడిచిన 24 గంటల్లో 11 మరణాలు నమోదయ్యాయి. పాజిటివిటీ రేటు 5శాతం దాటింది. దేశంలో కొవిడ్ కేసులు మళ్లీ పెరగడానికి ఎక్స్‌బీబీ. 1.16 వేరియంట్ కారణమై ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. వైరస్‌లో మ్యుటేషన్లు జరుగుతున్న కొద్దీ కొత్త వేరియంట్లు పుట్టుకొస్తూనే ఉంటాయన్నారు. దీంతో రాష్ట్రాలనూ అలర్ట్ చేసింది కేంద్రం.. కరోనా కట్టడికి తగ్గిన చర్యలు చేపట్టింది.

**పిల్లల్లో కొత్త లక్షణాలు..**

ఇదిలావుండగా.. ఈ సబ్ వేరియెంట్ చిన్న పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతోందని తాజాగా షాకింగ్ రిపోర్ట్ వెల్లడైంది. ఈ వేరియంట్ సోకిన పిల్లల్లో కొత్త లక్షణాలు కనిపిస్తున్నట్టు తేలింది. ఈ వేరియెంట్ బారిన పడిన పిల్లల్లో కళ్లు దురదగా ఉండటం, పుసులు కట్టడం వంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నట్టు వైద్యులు వెల్లడించారు. గతంలో ఈ కొత్త లక్షణాలు ఉండేవి కావని వైద్యులు తెలిపారు. ఈ కొత్త లక్షణాలతో పాటు గతంలో మాదిరిగానే కోవిడ్ బాధితులకు హైఫీవర్, జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లునొప్పులు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే.. కొత్త లక్షణాల విషయంలో కలకలం రేకెత్తుతోంది. ఈ నేపథ్యంలో కరోనా కట్టడిపై ప్రభుత్వం అప్రమత్తమైంది. అటు.. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఈ కొత్త వేరియంట్‌పై పరిశోధనలు చేస్తున్నట్టు వెల్లడించింది.

## 8 ఏళ్లలో 23.2 లక్షల కోట్ల 'ముద్ర' రుణాలు

(మొదటిపేజీ తరువాయి)

తనఖాలేని రుణాలను అందించేందుకు 2015 ఏప్రిల్ 8న ప్రధాని నరేంద్రమోదీ ఈ పథకాన్ని ప్రారంభించారు. పథకం ప్రారంభించి 8 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడారు. 2023 మార్చి 24 నాటికి ఈ పథకం కింద రూ.23.2 లక్షల కోట్ల మొత్తం రుణాలను 40.82 కోట్ల రుణ ఖాతాలకు అందించినట్లు పేర్కొన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందిన వాళ్లలో 68 శాతం మంది మహిళా వ్యాపారులే ఉన్నారని నిర్మలా సీతారామన్ తెలిపారు. మొత్తం రుణాలు పొందిన వారిలో ఎస్సీ/ఎస్టీ, ఓబీసీ కేటగిరీకి చెందిన వారు 51 శాతం మందిని ఉన్నారని పేర్కొన్నారు. భారత్‌లో తయారీకి ఎంఎస్ఎంఈలు ఊతమిస్తున్నాయని, వాటి ఏర్పాటుకు ముద్ర యోజన పథకం ఉపయోగపడుతోందని చెప్పారు. ఈ పథకం వల్ల క్షేత్రస్థాయిలో ఉపాధి అవకాశాలు మెరుగుపడడంతో పాటు దేశ ఆర్థికం వృద్ధి చెందుతోందని చెప్పారు. ఈ పథకంలో మూడు రకాల రుణాలు ఉంటాయి. శిశు రుణాల కింద రూ.50,000 వరకు, కిశోర రుణాల కింద రూ.50,000 నుంచి రూ.5లక్షల వరకు, తరుణ్ రుణాల కింద రూ.5-10లక్షల మేర ఆర్థిక తోడ్పాటు అందిస్తారు. రుణాలు శిశు రుణాలు ఉండగా.. 15 శాతం కిశోర్ రుణాలు ఉన్నాయి.

## సుఖోయ్‌లో ప్రయాణించిన రాష్ట్రపతి

(మొదటిపేజీ తరువాయి)

నడిపారు. కాగా.. అంతకుముందు 2009లో భారత తొలి మహిళా రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ కూడా యుద్ధ విమానంలో ప్రయాణించారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గత గురువారం అస్సాం చేరుకున్నారు. శుక్రవారం కజిరంగ జాతీయ పార్కులో జరిగిన గజ్ ఉత్సవ్‌ను ఆమె ప్రారంభించారు. పర్యటనలో భాగంగా మౌంట్ కాంచనగంగ సాహసయాత్ర - 2023ను కూడా ఆమె ప్రారంభించారు.

# కుటుంబ పాలన నుంచి.. విముక్తి కలిగిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

మంది ప్రగతి నిరోధకులుగా మారారు. ప్రజల సొమ్ము అవినీతిపరులకు చేరకుండా చర్యలు తీసుకుంటున్నాం. నేరుగా రైతులు, విద్యార్థుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నాం. డిజిటల్ విధానం ద్వారా దళారీ విధానం లేకుండా చేశాం. నిజాయితీతో పనిచేసే వారంటే అవినీతిపరులకు భయం. అభివృద్ధి పనుల్లో కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం కలిసి రావడం లేదు. దేశాన్ని అవినీతి నుంచి విముక్తి చేయాలా వద్దా? అవినీతిపై పోరాటం చేయాలా? వద్దా? అవినీతిపరుల విషయంలో చట్టం తనపని తాను చేసుకోవాలా? వద్దా?.. కుటుంబ పాలన నుంచి ఈ ప్రజలకు విముక్తి కలిగిస్తాం' అని ప్రధాని వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సికింద్రాబాద్ - తిరుపతి మధ్య వందేభారత్ రైలును ప్రారంభించిన అనంతరం పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన బహిరంగ సభలో మోదీ ప్రసంగించారు. ప్రియమైన సోదర, సోదరీమణులారా.. అంటూ తెలుగులో ప్రసంగాన్ని మొదలుపెట్టారు. సికింద్రాబాద్-తిరుపతి మధ్య వందేభారత్ రైలును అందుబాటులోకి తీసుకురావడం ద్వారా భాగ్యలక్ష్మి నగరాన్ని వేంకటేశ్వర స్వామి నగరంతో కలిపామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ''కరోనా, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచం తిరోగమనంలోకి వెళ్లింది. భారత్ మాత్రం ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. బడ్జెట్‌లో ఈ ఏడాది మౌలిక వసతుల కల్పన కోసం రూ.10లక్షల కోట్లు కేటాయించాం. రాష్ట్రంలో రూ.35వేల కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టాం. జాతీయ రహదారుల విస్తరణకు భారీగా నిధులు కేటాయించాం. రాష్ట్రంలో భారీ టెక్స్‌టైల్ పార్క్ నిర్మించుకున్నాం. టెక్స్‌టైల్ పార్క్‌తో రైతులు, కార్మికులకు ఎంతో ఉపయోగం. తొమ్మిదేళ్లలో భారత్ రూపురేఖలు సమూలంగా మార్చాం. దేశ అభివృద్ధిలో తెలంగాణ భాగమయ్యేలా చేశాం. రూ.11 వేల కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించుకున్నామని మోదీ పేర్కొన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వం కలిసి రావడం లేదు**

తెలంగాణ అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను తీసుకొచ్చిందని... అయితే, ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం సహకరించడం లేదని ప్రధాని మోదీ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వల్ల కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు దూరమవుతున్నాయని విమర్శించారు. కుటుంబ పాలన ఉంటే ఇలాగే జరుగుతుందని చెప్పారు. ప్రతి ప్రాజెక్టులో తమ వారి స్వార్థాన్ని ఇక్కడి పాలకులు చూస్తున్నారంటూ పరోక్షంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. 'హైదరాబాద్‌లో ఎంఎంటీఎస్ సేవలు విస్తరిస్తున్నాం. ఒక్కరోజే 13 ఎంఎంటీఎస్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చాం. సికింద్రాబాద్ - మహబూబ్‌నగర్ రైల్వే డబ్లింగ్ పనులు పూర్తి చేశాం. తెలంగాణలో హైవే నెట్వర్క్‌ను వేగంగా అభివృద్ధి చేస్తున్నాం. హైదరాబాద్ - బెంగళూరు అనుసంధానాన్ని మెరుగుపరుస్తున్నాం. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తీర్ణాన్ని భారీగా పెంచుతున్నాం. తెలంగాణలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం కలిసి రావడం లేదు. కేంద్రం ప్రగతి పనులు చేపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం బాధపడుతోంది. తెలంగాణలో 12 లక్షల మందికి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం. తెలంగాణ అభివృద్ధి కోసం మమ్మల్ని ఆశీర్వదించాలి' అని మోదీ పేర్కొన్నారు.

'తెలంగాణకు అనేక సౌకర్యాలు కల్పించేందుకు ప్రధాని వచ్చారు. వచ్చే 40ఏళ్లను దృష్టిలో పెట్టుకుని సికింద్రాబాద్ స్టేషన్ ఆధునికీకరణ పనులు చేపడుతున్నాం. ఎలాంటి భేదభావాలు లేకుండా ప్రధాని అభివృద్ధి చేస్తున్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనేది ప్రధాని సంకల్పం' అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

# అభివృద్ధిపై చర్చకు ప్రధాని సిద్ధమా?

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వట్లేదన్నారు. అదానీపై జేపీసీ ఎందుకు ఏర్పాటు చేయట్లేదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. తెలంగాణలో ఏ ప్రాంతానికి వెళ్లినా అభివృద్ధి కనిపిస్తోందన్నారు. 24 గంటలు కరెంట్ ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని.. 24 గంటల కరెంట్‌పై ప్రధాని మోదీ బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. బీజేపీలో కుటుంబ పాలన లేదా అంటూ మంత్రి ప్రశ్నించారు. భారత్ బయోటెక్‌కు ప్రధాని వచ్చినప్పుడు సీఎం కేసీఆర్‌ను ఎందుకు పిలవలేదని మంత్రి ప్రశ్నించారు. అక్కడి నుంచే కదా ప్రధాని-సీఎం మధ్య దూరం పెరిగిందంటూ మంత్రి తలసాని పేర్కొన్నారు. రాష్ట్రానికి మెడికల్ కళాశాలలు ఇస్తే ఎవరైనా కాదన్నారా అని ఆయన ధ్వజమెత్తారు. దేశానికి ఎక్కువ శాతం పన్నులు కడుతున్నది తెలంగాణ అని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణకు కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వలేదన్నారు. తెలంగాణపై కేంద్రానికి ఎందుకింత కక్ష అంటూ ఆబ్కారీ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. కుటుంబ పాలన ఉన్న పార్టీలతో బీజేపీ పొత్తు పెట్టుకోలేదా మంత్రి ప్రశ్నించారు. కేంద్రం ఇచ్చేది గోరంత.. చెప్పుకునేది కొండంత అని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో ఉన్నవారే ఇప్పుడూ రాజకీయాల్లో ఉన్నారన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు అవార్డులు ఎందుకు రావట్లేదని శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. తెలంగాణ నుంచి కూడా రైళ్లు వెళ్లాలి కాబట్టే.. వందేభారత్ ఇక్కడి నుంచి ప్రారంభిస్తున్నారని పేర్కొన్నారు. ప్రాజెక్టులకు జాతీయ హోదా లేదని.. అప్పర్‌భద్రకు ఎందుకు ఇచ్చారని శ్రీనివాస్ గౌడ్ నిలదీశారు. రైతుల వద్ద పంట కొంటారా.. లేదా అనేది మోదీ మాట్లాడలేదని పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణలో ఎక్కువ మంది వలస వచ్చిన వారు ఉంటారన్న ఆయన.. రేషన్ పెంచమని అడిగితే పెంచలేదన్నారు. కేంద్రం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా పెంచలేదని పేర్కొన్నారు. ప్రతి ఏడాది రేషన్ కార్డులు పెంచుతూ.. 97 లక్షల మందికి రేషన్ కార్డు ఇచ్చిన రాష్ట్రం తెలంగాణ అని మంత్రి గంగుల స్పష్టం చేశారు.

# ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటాం..

(మొదటిపేజీ తరువాయి)

సింగరేణి అని.. ఆ సంస్థను ప్రైవేటుపరం చేస్తాం అంటే చూస్తూ ఊరుకోమన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేస్తామంటే చూస్తూ ఊరుకోమన్నారు. ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటామని, అవసరమైతే మోడీని గద్దె దించుతామన్నారు. రైతులపైన విద్యుత్ భారం మోపుతామంటే వ్యతిరేకించామని ఎర్రబెల్లి చెప్పుకొచ్చారు. విభజన చట్టంలోని అంశాలను అమలు చేయకపోవడంతో వ్యతిరేకించామని.. ఆ చట్టంలోని హామీలను అమలుచేయని వారికి ఎలా సహకరించాలని ప్రశ్నించారు. మన డబ్బులు తీసుకొని వేరే రాష్ట్రాల్లో ఖర్చు పెట్టినందుకు సపోర్టు చేయాలా అని ఎర్రబెల్లి ప్రశ్నలు కురిపించారు. గ్యాస్, పెట్రోల్ రేట్లు, నిత్యావసర వస్తువుల రేట్లు పెంచినందుకు సపోర్టు చేయాలా అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు టార్గెట్ చేస్తున్నారని.. వారికి కుటుంబ విలువలు తెలియవన్నారు. ఉద్యమంలో కీలకంగా పోరాడిన కుటుంబంపై నిందలు వేస్తున్నారని ఆయన అన్నారు. ప్రధానిగా మోదీకి గౌరవం ఇస్తాం కానీ కేటీఆర్, కేసీఆర్‌ని టార్గెట్ చేస్తూ అభాసుపాలు చేస్తే ఊరుకోమన్నారు.

**'ఉపాధి'పై పోస్టు కార్డుల ఉద్యమం..**

ఉపాధి హామీ పథకంపై పోస్టు కార్డుల ఉద్యమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావువరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం మహమ్మదాపురం నుంచి ప్రారంభించారు. మొదటి పోస్ట్ కార్డును కేంద్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రికి పంపించారు. రెండో పోస్ట్ కార్డును నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా ఆ పోస్ట్ కార్డుపై ఈ విధంగా రాశారు. ''ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని కేంద్రం చూస్తోంది. గత ఏడాది రూ.30 వేల కోట్ల బడ్జెట్ కోత విధించారు. దీంతో ఉపాధి కూలీలకు పని దినాలు తగ్గాయి. వ్యవసాయ కూలీకి రోజుకు రూ. 257 ఇవ్వాలని చట్టం ఉన్నప్పటికీ, ఒక్కో కూలీకి రూ. వందకు మించడం లేదు. పని ప్రదేశాల్లో కనీస మౌలిక సదుపాయాలు టెంటు, మంచినీరు, గడ్డపారలు, పారలు, తట్టలు వంటివి అందించడం లేదు. కనీస వేతన చట్ట ప్రకారం 8 గంటలు పని చేసిన కూలీకి రూ. 480 ఇవ్వాలని ఉన్నప్పటికీ, ఉపాధి హామీ కూలీలకు మాత్రం కనీస కూలీ గిట్టడం లేదు. ఆన్‌లైన్ పద్ధతి వల్ల గ్రామీణ అటవీ ప్రాంతాల్లోని ప్రజలకు సెల్‌ఫోన్ సిగ్నల్స్ లేకపోవడం వల్ల ఉదయం 10 గంటలకు, సాయంత్రం 4 గంటలకు కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేయాలనే నిబంధనలు పాటించలేకపోతున్నారు. దీంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు.

# కేసీఆర్ కోసం ఎదురుచూశాం..

'తెలంగాణలో రూ.11 వేల కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కేంద్రం అభివృద్ధికి సహకరించడం లేదని నిత్యం ఆరోపించే కేసీఆర్ ఇప్పుడు తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలి. రాష్ట్ర అభివృద్ధిని కేసీఆర్ కోరుకోవడం లేదు. దేశ ప్రధానికి రాష్ట్రానికి వస్తే కేసీఆర్ ఎందుకు రాలేదు. కేసీఆర్ అభివృద్ధి నిరోధకుడిగా మారాడు రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది.. కానీ రాష్ట్ర సర్కార్ సహకరించడం లేదు' అని ఆరోపించారు.

**బండి సంజయ్‌ను భుజాలపై ఎత్తుకుని..**

ప్రధాని నరేంద్ర మోదీ నేడు హైదరాబాద్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. అయితే.. ప్రధాని ఈ పర్యటనలో భాగంగా పరేడ్ గ్రౌండ్ బీజేపీ బహిరంగ సభను నిర్వహించింది. అయితే.. పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన సభలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. పరేడ్ గ్రౌండ్స్‌లో బండి సంజయ్‌ను భుజాలపై ఎత్తుకుని పరేడ్ మైదానమంతా బీజేపీ కార్యకర్తలు తిరిగారు. హిందూ టైగర్ బండి సంజయ్. కాబోయే సీఎం సంజయ్ అంటూ నినాదాలతో పరేడ్ గ్రౌండ్ మారుమ్రోగింది. జైలు నుండి విడుదలైన బండి సంజయ్‌ను కలిసేందుకు అడుగడుగునా కార్యకర్తలు ముందుకు వచ్చారు. బేగంపేట ఎయిర్ పోర్టులో ''బండి''ని భుజం తట్టి అభినందించారు మోదీ.. ఎలా ఉన్నావ్ అంటూ ఆత్మీయంగా పలకరించారు. బీజేపీ బలోపేతం కోసం చేస్తున్న పోరాటాలు భేష్ భుజం తట్టి అభినందించడం గమనార్హం. ఒకవైపు నరేంద్రమోదీ, మరోవైపు బండి సంజయ్ నామస్మరణతో ఈరోజు సికింద్రాబాద్ పరేడ్ మైదానమంతా మోగిపోయింది. టెన్త్ క్లాస్ పేపర్ లీకేజీ కేసులో అక్రమంగా అరెస్టై జైలుకు వెళ్లిన బండి సంజయ్ నిన్న బెయిల్ విడుదలైన సంగతి తెలిసిందే.

ఈ నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగ సభకు హాజరయ్యేందుకు వచ్చిన బండి సంజయ్‌కు అపూర్వ స్వాగతం లభించింది. పరేడ్ మైదానంలో బండి సంజయ్ అడుగు పెట్టగానే వేలాదిగా కార్యకర్తలు తరలివచ్చి బండి సంజయ్ నాయకత్వం వర్ధిల్లాలి హిందూ టైగర్ బండి సంజయ్ అంటూ నినాదాలు చేయడం ఆరంభించారు. అదే సమయంలో కార్యకర్తలు బండి సంజయ్‌ను తమ భుజాలపై ఎత్తుకుని పరేడ్ మైదానమంతా తిప్పుతూ ''హిందూ టైగర్ సంజయన్న.. జై బండి సంజయన్న జైజై బండి సంజయన్న. కాబోయే సీఎం బండి సంజయ్ సంజయన్న నాయకత్వం వర్ధిల్లాలి'' అంటూ నినదించారు. ఆ తరువాత కొద్ది సేపటికీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ రావడంతో వాతావరణమంతా ''మోదీ మోదీ'' నామస్మరణతో నిండిపోయింది. ప్రధాని ప్రసంగం ముగించి వెళ్లిపోయిన తరువాత బండి సంజయ్ తిరుగు ముఖం పడుతుండగా మళ్లీ కార్యకర్తలంతా బండి వద్దకు వచ్చి భుజాలపై ఎత్తుకుని సంజయన్న నాయకత్వం వర్ధిల్లాలి కాబోయే సీఎం బండి సంజయ్ అంటూ నినదిస్తూ తిరగడం గమనార్హం.

## 12న ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయించారు. ఈ మేరకు ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లు చేయాలని కేసీఆర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఇఫ్తార్ విందులో సీఎం కేసీఆర్, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొననున్నారు.

## సీట్ల కేటాయింపుపై బీజేపీ తర్జనభర్జన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: కర్ణాటకలో పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న కొద్దీ ఎన్నికల వేడి రాజుకుంటోంది. ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్, జేడీఎస్ ఇప్పటికే తమ అభ్యర్థుల పేర్లను దాదాపు ఖరారు చేసి.. ప్రచారాన్ని ఉద్ధృతం చేశాయి. కానీ, అధికార భాజపా మాత్రం ఇప్పటి వరకు తమ అభ్యర్థుల పేర్లను ప్రకటించలేదు. అభ్యర్థుల విషయంలో కాషాయ పార్టీ ఆచితూచి వ్యవహరిస్తోంది. పార్టీ ఫిరాయింపులు కూడా దీనికి ఒక కారణమే. కాగా, అభ్యర్థులను నిర్ణయించే అంశంపై చర్చించేందుకు ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, మాజీ ముఖ్యమంత్రి యడియూరప్పతో సహా పలువురు ముఖ్యనేతలు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ఆదివారం మరోసారి బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశమై అభ్యర్థుల పేర్లను ఖరారు చేయనుంది. నడ్డాతో భేటీకి ముందు సీఎం బసవరాజ్ బొమ్మై మాట్లాడుతూ.. సీటు వచ్చే అవకాశమున్న వారందరి పేర్లను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ప్రతి జిల్లా, నియోజకర్గాల వారీగా పూర్తి సమాచారం తమ వద్ద ఉందని, ఇటీవల అంతర్గతంగా నిర్వహించిన సర్వే అంశాలను కూడా అందులో పొందుపరిచి పార్టీ జాతీయస్థాయి నాయకులతో చర్చిస్తామని అన్నారు. ''రాష్ట్రంలో బీజేపీ మరోసారి అధికారంలోకి రావడం ఖాయం. మొత్తం 224 స్థానాలకు గానూ కచ్చితంగా 150 చోట్ల విజయం సాధిస్తాం'' అని బసవరాజ్ బొమ్మై ధీమా వ్యక్తం చేశారు. ఒకే విడతలో అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తారా? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. కొన్ని నియోజకవర్గాలకు మినహా దాదాపు అన్ని చోట్లా అభ్యర్థుల పేర్లను ప్రకటించే అవకాశముందని చెప్పారు. పార్టీ పార్లమెంటరీ సంఘం ఆమోదం తెలిపిన అభ్యర్థుల పేర్లను ఆదివారం సాయంత్రం అధికారికంగా ప్రకటించనున్నారు.

## పట్టాలెక్కిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్

హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): తెలుగు రాష్ట్రాల మధ్య మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలెక్కింది. సికింద్రాబాద్ - తిరుపతి మధ్య నడవనున్న ఈ సెమీ హైస్పీడ్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను శనివారం ప్రధాని నరేంద్రమోదీ 10వ నంబర్ ప్లాట్‌ఫాంపై జెండా ఊపి ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు. ఈ రైలులో కొంతమంది విద్యార్థులు నల్గొండ వరకు ప్రయాణిస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న ప్రధాని.. నేరుగా వందేభారత్ రైలు ఎక్కారు. అక్కడ ఉన్న విద్యార్థులతో కాసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. అనంతరం జెండా ఊపి రైలును ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం చేర్యాల పెయింటింగ్‌ను రైల్వే శాఖ మంత్రి ప్రధానికి అందించారు. అంతకుముందు ఉదయం 11.30 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఎంపీ లక్ష్మణ్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీకుమర్ స్వాగతం పలికారు. బేగంపేట నుంచి ఎస్పీజీ దళాల ప్రత్యేక కాన్వాయ్ పర్యవేక్షణలో మోదీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. సికింద్రాబాద్ - తిరుపతి మధ్య నడిచే (20701) రైలు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో ఉదయం 6గంటలకు బయల్దేరి మధ్యాహ్నం 2.30గంటలకు తిరుపతి చేరుకుంటుంది. ఈ రైలు నల్గొండ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు స్టేషన్లలో ఆగుతుంది. అలాగే, తిరుపతి-సికింద్రాబాద్ (20702) రైలు తిరుపతి రైల్వేస్టేషన్ నుంచి మధ్యాహ్నం 3.15 గంటలకు బయల్దేరి రాత్రి 11.45 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. మంగళవారం మినహా మిగిలిన రోజుల్లో ఈ రైలు సేవలందిస్తుంది. ఈ రైలులో టికెట్ల ధరలను పరిశీలిస్తే..

**సికింద్రాబాద్ నుంచి ఒక్కో స్టేషన్‌కు ఛార్జీలు ఇలా..**

ఛైర్ కార్
సికింద్రాబాద్ నుంచి నల్గొండ - రూ.470
సికింద్రాబాద్ నుంచి గుంటూరు - రూ.865
సికింద్రాబాద్ నుంచి ఒంగోలు - రూ.1075
సికింద్రాబాద్ నుంచి నెల్లూరు - రూ.1270
సికింద్రాబాద్ నుంచి తిరుపతి - రూ.1680
ఎగ్జిక్యూటివ్ ఛైర్ కార్ ఛార్జీలు
సికింద్రాబాద్ నుంచి నల్గొండ - రూ.900
సికింద్రాబాద్ నుంచి గుంటూరు - రూ.1620
సికింద్రాబాద్ నుంచి ఒంగోలు - రూ.2045
సికింద్రాబాద్ నుంచి నెల్లూరు - రూ.2455,
సికింద్రాబాద్ నుంచి తిరుపతి - రూ.3080... ఈ ఛార్జీలకు టికెట్ బుకింగ్ కన్వీనియెన్స్ ఛార్జీలు అదనంగా ఉంటాయి.

## రాబోయే ఐదు రోజుల్లో దంచికొట్టనున్న ఎండలు..

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించింది. వాతావరణ మార్పులు, కర్బన ఉద్గారాలు ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రత పెరుగుదలకు కారణం అవుతోంది. ఐఎండీ ప్రకారం, 1901 నుంచి రికార్డులను పరిశీలిస్తే ఈ ఏడాది ఫిబ్రవరిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. వేసవి కాలంలో ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో అకాల వర్షాలు నమోదు అవుతుంటాయి. వీటివల్ల మామిడితో పాటు ఇతర పంటలు దెబ్బతింటాయి.

## ప్రకృతి వైద్యానికి కేరాఫ్‌గా తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

అత్యాధునిక వసతులు, అభివృద్ధి పనులను స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. రూ.10 కోట్లతో ఈ దవాఖానను అభివృద్ధి చేసుకున్నామన్నారు. ఇంకా మరిన్ని నిధులు ఇస్తామన్నారు. కొత్తగా అభివృద్ధి చేసుకున్న ఈ హాస్పిటల్‌ను ప్రారంభించుకోడం సంతోషంగా ఉందని చెప్పారు.

**ఉమ్మడి రాష్ట్రంలో ఆదరణకు నోచుకోని నేచర్ క్యూర్: స్పీకర్**

1949లోనే ఈ దవాఖానను ఏర్పాటు చేశారని, అయితే ఆదరణకు నోచుకోక, నాటి ప్రభుత్వాలు పట్టించుకోక పేషెంట్లు ఇబ్బంది పడేవారని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో మంత్రి హరీశ్ రావు ఈ హాస్పిటల్ను అద్భుతంగా తీర్చదిద్దారని, ప్రైవేటుకు ధీటుగా దీనిని అభివృద్ధి చేయడం గొప్ప విషయమన్నారు. దీంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ దవాఖానలను బాగా అభివృద్ధి చేశారని వెల్లడించారు. ఏదైనా రోగం వస్తే వందలో 80 మంది సర్కారు దవాఖానకే వస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు 62 శాతం పెరిగాయని స్పీకర్ పోచారం అన్నారు.

## పదో తరగతి విద్యార్థి హరీశ్‌కు హైకోర్టులో ఊరట

(మొదటిపేజీ తరువాయి)

పాటు డిబార్ చేశారు. ఇందులో తాను ఏ తప్పూ చేయలేదని, అయిదేళ్ల పాటు డిబార్ చేయడం అన్యాయమని బాధిత విద్యార్థి బోరున విలపించాడు. గురువారం కమలాపూర్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఆంగ్ల పరీక్ష రాయడానికి హరీశ్ వచ్చాడు. అతన్ని హనుమకొండ డీఈవో పిలిచి 'నీ క్వశ్చన్ పేపర్ మూలంగా ముగ్గురు ఉద్యోగులు సస్పెండ్ అయ్యారు' అంటూ మందలించారు. పరీక్ష రాయవద్దంటూ బయటకు పంపారు. హాల్ టికెట్ తీసుకొని ఓ పత్రంపై సంతకం చేయించుకున్నారని విద్యార్థి విలపించాడు. విద్యాశాఖ అధికారుల నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హరీశ్ తండ్రి తెలంగాణ హైకోర్టులో హౌజ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. గోడదూకి పరీక్షా కేంద్రంలోకి వచ్చిన శివ కృష్ణ.. పరీక్ష రాస్తున్న హరీశ్‌ను భయపెట్టి ప్రశ్న పత్రం తీసుకున్నాడని పిటిషన్లో పేర్కొన్నారు. హరీశ్ పేపర్ తీసుకుని మొబైల్‌లో ఫొటో తీసుకున్నాడని, ఆ ప్రశ్న పత్రం వాట్సప్‌లో చక్కర్లు కొట్టిందని వివరించాడు. తన కుమారుడిని బెదిరిస్తే.. భయపడి ప్రశ్నపత్రం ఇచ్చాడని, ఎలాంటి తప్పు చేయలేదని పిటిషన్‌లో వివరించారు. పదో తరగతి పరీక్షలు రాసేందుకు అనుమతించి, తన కుమారుడి భవిష్యత్తును కాపాడాలని కోర్టును అభ్యర్థించారు. పిటిషనర్ వాదనలు విన్న హైకోర్టు.. హరీశ్ సోమవారం నుంచి పరీక్షలకు హాజరయ్యేందుకు అనుమతివ్వాలని విద్యాశాఖను ఆదేశించింది.

## ప్రభుత్వ ఉద్యోగులకు ఒంటిపూట విధులు..

(మొదటిపేజీ తరువాయి)

పంజాబ్ సర్కారు. వచ్చే నెల నుంచి ఒంటిపూట ఆఫీసులను ప్రారంభించనుంది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మాన్ శనివారం ఈ కీలక ప్రకటన చేశారు. పంజాబ్‌లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల పనివేళలు ప్రస్తుతం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతున్నాయి. అయితే మే 2వ తేదీ నుంచి ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జులై 15 వరకు ఈ కొత్త పనివేళలు అమల్లో ఉంటాయని సీఎం భగవంత్ మాన్ ఓ వీడియో సందేశంలో వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు నిపుణులతో చర్చించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతేగాక, ఆఫీసుల పనివేళలను మార్చడంతో విద్యుత్ లోడ్ కూడా తగ్గుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. ''మధ్యాహ్నం 1.30 గంటల తర్వాత విద్యుత్‌పై లోడ్ అధికంగా ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఇప్పుడు ఆఫీసులను 2 గంటలకు మూసివేయడంతో ఆ లోడ్ 300-350 మెగావాట్లు తగ్గుతుంది. నేను కూడా ఉదయం 7.30 గంటలకే ఆఫీసుకు వస్తాను'' అని భగవంత్ మాన్ ఈ సందర్భంగా తెలిపారు.

## వడగండ్ల వాన.. తీరని నష్టం

**- నేల రాలిన మామిడి**



నంగునూర్,ఏప్రిల్ 08, మనం న్యూస్:మండలంలోని సిద్దన్నపేట గ్రామంలో ఈదురుగాలులు, ఉరుములు, పిడుగులతో కూడిన వర్షం శుక్రవారం రాత్రి కురిసింది. మామిడి నేలరాలగా..వరి పంటకు సైతం నష్టం వాటిల్లింది. వడగండ్ల వానతో నష్టపోయిన రైతుల పంట పొలాలను, మామిడి తోటలను మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్, రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సామిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రమేశ్ గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కృష్ణారెడ్డిలు రైతుల పొలాల వద్దకు వచ్చి నష్టపోయిన పొలాలను వారు పరిశీలించారు. అనంతరం నష్టపోయిన రైతుల వివరాలను సేకరించారు. ఈ విషయాన్ని మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్తామని వారు రైతులకు హామీ ఇచ్చారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునే విధంగా చర్యలు చేపడుతామన్నారు. రైతులు ఎలాంటి ఆవేదన చెందొద్దు అని కేసీఆర్ సర్కార్ రైతులకు పెద్దపీట వేస్తుందని రైతులందరిని ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రేమ్‌సాగర్, ఎంపీటీసీ బెదురు తిరుపతి, నాయకులు సంగు పురేందర్, డాకూరి భాస్కర్‌రెడ్డి, బెదురు మల్లేశం, వార్డు మెంబర్ సంతోష్, గ్రామశాఖ అధ్యక్షుడు బండి మల్లేశం, రైతుబంధు సభ్యులు కత్తుల జనార్ధన్‌రెడ్డి, డాకూరి శ్రీనివాస్‌రెడ్డి, చిలకల తిరుపతిరెడ్డి, కత్తుల తిరుపతిరెడ్డి, గ్రామ రైతులు బండమీది కొమురయ్య, బొద్దుల ఐలయ్య, బండి నరసింహులు, బొద్దుల బాలయ్య, బెదురు ఎల్లయ్య, వస్తాల బాబురావు, వస్తాను సంపత్, బెదురు వీరమల్లయ్య, తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

**- రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందించాలి**

**- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**



హుజూర్‌నగర్, ఏప్రిల్ 8, మనం న్యూస్: రైతులు పండించిన ప్రతిగింజను కొనుగోలు చేయాలని మిల్లర్స్ తరుగుదల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శనివారం రైతులు మిల్లర్లతో మార్కెట్ కమిటీ పాలకవర్గం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెలే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... రైతులు ధాన్యం అమ్ముకునేందకు దూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం లేదని ధాన్యం కొనుగోలు విషయంతో, కాంటా విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. పాలకవర్గం రైతులకు అండగా ఉండాలని మిల్లర్లకు ధాన్యం కొనుగోలు విషయంతో ఎమైన సమస్యలుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా అన్నారు. అనంతరం 6అంశాలపై ఏకగ్రీవ తీర్మాణం చేశారు. 1 మార్కెట్ యార్డు పరిధిలో ఉన్న 6దుఖాణ సముధాయాలను అద్దెకు ఇచ్చుట, 2. మఠంపల్లి సబ్ మార్కెట్ నందు పశువుల మార్కెట్ నిర్వహించుటకు సాధ్యసాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకునుటా, 3. గరిడేపల్లి వ్యవసాయ మార్కెట్‌యార్డులో గతంలో మంజూరైన అభివృద్ధి పనులను చేపట్టాలని తీర్మాణం, 4. మేళ్ళచెర్వు, చింతలపాలెం మండలాల్లో సబ్ మార్కెట్‌యార్డల నిర్మాణం కొరకు స్థలాల సేకరణ, 5. చింతలపాలెం మండలం దొండపాడులో వ్యవసాయ మార్కెట్ కోదాడ డివిజన్ పరిధి నుండి హుజూర్‌నగర్ డివిజన్ పరిధికి మార్చుట విషయమై ప్రభుత్వానికి నివేధ, 6. మేళ్ళచెర్వు మండలంలో రామారావు వ్యవసాయ మార్కెట్ కమిటీ కోదాడ నుండి హుజూర్‌నగర్‌కు మార్చుట ఈ అంశాలపై తీర్మాణం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ, వైస్ చైర్మన్ రామ లింగారెడ్డి, ఉన్నత శ్రేణి కార్యదర్శి కే. సంగయ్య, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్‌సభ్యులురైతులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్‌పై బండి సంజయ్ అనుచిత వాఖ్యులు మానుకోవాలి

**తలా తోక లేని సంభాషణతో పిచ్చి వాగుడు మానుకో**



**- మేయర్ సునిల్ రావు ఆగ్రహం**

కరీంనగర్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): జైలు నుండి విడుదలైన ఎంపీ బండి సంజయ్ ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వంపై చేసిన అనుచిత వ్యాక్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మేయర్ సునిల్ రావు తెలిపారు. కరీంనగర్ లో ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్ లో శనివారం రోజు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 10 వ తరగతి పేపర్ లీకేజీలో కుట్ర లేకుంటే మొబైల్ ఫోన్ ఎందుకు దాచుకోవల్సి వచ్చిందని అందులోవున్న మతలాబ్ ఏంటని బండి సంజయ్‌ని ప్రశ్నించారు. కరీంనగర్ ఎంపీగా పొరపాటున గెలిచిన సంజయ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ల పై అనుచిత వాక్యలు మానుకోవాలని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని హెచ్చరించారు. తెలంగాణ ప్రాంత ఎంపీగా గెలిచి తాగుబోతు తెలంగాణ అంటూ వాక్యలు చేయడం చాలా దర్మార్గం అన్నారు.విషయ పరిజ్ఞానం లేకుండా తలా తోక లేని సంభాషణ తో పిచ్చి వాగుడు ఇకనైనామానుకోవాలని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉద్యోగాలు భర్తీ చేయడం చేతకాని బీజేపీ ప్రభుత్వంతెలంగాణ లో ఉద్యోగాలు భర్తి చేయాలని మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో లక్ష ఉద్యోగాలు భర్తి చేసి మరో లక్ష ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారి చేసిన గొప్ప చరిత్ర తెలంగాణ ప్రభుత్వానిదని తేల్చి చెప్పారు. ప్రజలను రెచ్చగొట్టి, అల్లర్లు సృష్టించి రాజకీయ పబ్బం గడపడమే తప్పాఅభివృద్ధి ఆలోచన మచ్చుకైనా లేదని మండి పడ్డారు. విద్యార్థుల భవిష్యత్తు తో ఆడుకోవాలని చూసిన బండి సంజయ్ కి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బద్ధి చెప్పక తప్పదన్నారు. ఈ మీడియా సమావేశంలో టీఆర్ఎస్ కార్పోరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 12న వ్యవసాయ కళాశాల ప్రారంభం

## వ్యవసాయ కళాశాలను ప్రారంభించనున్న కేటీఆర్

సిరిసిల్ల, ఏప్రిల్ 8 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల శివారులో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబం ధంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్మిస్తున్న వ్యవసాయ కళాశాల ప్రారంభానికి సిద్ధమైంది. ముప్పై ఐదు ఎకరాల విస్తీర్ణంలో 69.30 కోట్లతో ప్రభుత్వం ఈ కళాశాలను ఏర్పాటుచేసింది. పదహారు ఎకరాల్లో జీ ప్లస్ 2 పద్ధతిలో కళాశాల భవనం, విద్యార్థిని, విద్యార్థులకు వేర్వేరు హాస్టళ్లు, పందొమ్మిది ఎకరాల్లో వ్యవసాయ పరిశోధనా క్షేత్రం, ఫాంల్యాండ్స్‌ను






నిర్మించారు. అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు, ప్రయోగశాల, సెమినార్ రూములు, అధ్యాపకుల గదులు, అసోసియేట్ డీన్ చాంబర్, ఆధునిక లైబ్రరీని ఏర్పాటుచేశారు.ఈ నెల 12 వ తేదీన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తో కలిసి మంత్రి కే తారక రామారావు కళాశాల భవనం , హాస్టల్స్ ను ప్రారంభించనున్నారు .ఈ నేపథ్యంలో శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి,ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఇంచార్జీ వైస్ ఛాన్సలర్ రఘునందన్ రావు , రిజిస్ట్రార్ డాక్టర్ సుదీర్ బాబు, వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ సీమ,జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, క్షేత్ర స్థాయిలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను, సభాస్థలినీ పరిశీలించారు.వ్యవసాయ కళాశాల భవనం ప్రారంభోత్సవం అనంతరం మంత్రులు రైతులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడటానికి కళాశాల ప్రక్కన సభా వేదికను సిద్ధం చేయాలన్నారు.వేదిక ప్రక్కన విఐపి లకు, మీడియా ప్రతినిధుల కు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు, రైతులకు త్రాగునీటి, భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రారంభోత్సవం కు వచ్చే ముఖ్య అతిథులు, విఐపి ల భవనంకు సంబంధించి సివిల్ స్ట్రక్చర్ తో పాటు అన్నివిభాగాల ఫంక్షనింగ్ ( పనితీరు ) తెలిసేలా ఏర్పాట్లు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ కు వైస్ ఛాన్సలర్ సూచించారు. వెంటనే పనులు ప్రారంభించి మంగళవారం మధ్యాహ్నం వరకు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఏర్పాట్ల పరిశీలనలో ఆర్డీఓ టి శ్రీనివాస్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి1 రణధీర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి వేదికగా ''మహా ధర్నా'' కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్, ఏప్రిల్ 8, మనం ప్రతినిధి : తెలంగాణ ప్రాంతంలోని అధిక ఉత్పత్తి గల నాలుగు ప్రధానమైన ''కోల్ బ్లాక్'' లను కేంద్ర సర్కార్ వేలానికి పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యర్యంలో భూపాలపల్లి వేదికగా ''మహా ధర్నా'' కార్యక్రమానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరైనారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ నుండి వెలికి తీసిన బొగ్గును దేశ వ్యాప్తంగా పెద్ద పెద్ద పరిశ్రమలకు వినియోగిస్తున్నాయని దేశంలోని దాదాపు 80 శాతం థర్మల్ విద్యుత్తు కేంద్రాలకు సరఫరా చేయబడి ''సింగరేణి బొగ్గు'' అనేక రాష్ట్రాల్లో వెలుగులు నింపుతుందన్నారు సింగరే ణిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి 51 శాతం, కేంద్రానికి 49 శాతం వాటాలున్నాయని మన సింగరేణిని మోడీ స్నేహితులు ఆదాని అంబానీలు అప్పజెప్పి పెత్తనం చలాయించాలని కేంద్రం చూస్తుందని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు కేసీఆర్ నాయకత్వంలో దేశంలోని తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందని అక్కసు తో ఒక్కొక్క వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ బిజెపి



సర్కారు నిరంకుశంగా వ్యవరిస్తుందని నాడు రైతులను ఆగం చేయడానికి మిటర్లకు మోటర్లు పెట్టాలని చూసిందని రైతులను జీపులతో తొక్కించిందని లాభాల్లో ఉన్న అన్ని రంగాలకు ఒక్కొక్కటి అమ్ముతూ మోడీ ఆదాని అంబానీలకు గులాం గిరి చేస్తున్నారన్నారు తెలంగాణ ప్రభుత్వాన్ని ఆర్థికంగా దెబ్బతీయాలనే కుట్రలో భాగంగా అధిక ఉత్పత్తిస్తున్న నాలుగు ప్రధాన కోల్ బ్లాక్ లను ప్రైవేటుపరం చేసేందుకు కుట్రలు పనుతున్న కేంద్రాన్ని నిలువరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సింగరేణి కోల్ బ్లాక్ ల వేలాన్ని నిలిపివేసి, ఇట్టి నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్యే నరేందర్ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భూపాల్ పల్లి వేదికగా శుక్రవారం జరిగిన



మహాధర్నా కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఉమ్మడి జిల్లాల పార్టీ అధ్యక్ష్యులు, మహబూబాబాద్, పెద్దపల్లి వరంగల్ జిల్లాల పార్లమెంట్ సభ్యులు, జడ్పీ చైర్మన్లు, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, కార్మిక సంఘాల ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారతీయ సార్వత్రిక విద్యాలయంలో వీడ్కోలు వేడుకలు

**- పాల్గొన్న ఎమ్మెల్యే భగత్‌కుమార్**



హాలియా, ఏప్రిల్ 8 (మనం న్యూస్) : హాలియా పట్టణం, భారతీయ సార్వత్రిక విద్యాలయం లో ఏర్పాటు చేసిన వీడుకోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ₹నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ గారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ వెంపటి పార్వాతమ్మ శంకరయ్య, స్కూల్ డైరెక్టర్ అనుముల శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, కాన్సిలర్ ప్రసాద్ నాయక్,మార్కెట్ డైరెక్టర్ సురబి రాంబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి దోరెపల్లి వెంకన్న,పేరూరు దేవస్థానం చైర్మన్ రామలింగయ్య, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బుర్రి మొగిలయ్య, కో ఆప్షన్ మెంబర్ సలీమ్,తదితరులు పాల్గొన్నారు..

# పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన సీపీ





వరంగల్, ఏప్రిల్ 8, మనం న్యూస్ : పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న ఐనవోలు మండలంలోని పున్నేలు ప్రభుత్వ పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం సందర్శించారు. పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకుగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాల్లో స్థానిక పోలీసులతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇందులో భాగంగా పోలీసులు బందోబస్తుతో పాటు, పరీక్షలు జరుగుతున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకుగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా ఐనవోలు మండలం పున్నేలు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఇక్కడ నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించడంతో పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలన పోలీస్ కమిషనర్ వెంట ట్రైనీ ఐపిఎస్ అంకిత్ కుమార్, ఐనవోలు ఎస్ఐ గూగులోత్ వెంకన్న, ఎంపిటి డిఓ వెంకటరమణ, పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్ పాల్గొన్నారు.





# బీజేపీ హఠావో..! సింగరేణి బచావో..!

**బీఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్**

వరంగల్, ఏప్రిల్ 8, మనం న్యూస్ : కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ లోని సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఈరోజు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అధ్వర్యంలో సింగరేణి కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అద్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ సహచర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



## నిమ్మపల్లిలో చల్మెడ ఉచిత వైద్య శిబిరం

**-ఇంటింటికి చల్మెడ డాక్టర్ల బృందంచే ప్రత్యేక ఆరోగ్య సర్వే.**

**-ఊరుతో తనకున్న బంధాన్ని గుర్తుచేసిన చల్మెడ లక్ష్మీ నరసింహారావు**




కోనరావుపేట ఏప్రిల్ 8 మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మ పల్లి గ్రామంలో చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ కరీంనగర్ నగునూరి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి ఆ సంస్థ అధినేత చల్మెడ లక్ష్మీనరసింహారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ డాక్టర్ల బృందంచే ఇంటింటి ఆరోగ్య సర్వే చేసి పరీక్షలు చేయగా వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఉచితంగానే మందులు అందించడం జరుగుతుందని అన్నారు.చల్మెడ ఆస్పత్రిలో క్యాన్సర్ నిర్ధారణ మరియు ఆ వ్యాధి గల వారికి ప్రత్యేక చికిత్సను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు కూడా సంవత్సరానికి ఒకసారి రక్త మూత్ర పరీక్షలు చేయించుకుని అవయవాల పని తీరు ఎలా ఉందో తెలుసుకోవాలన్నారు. తమ ఆసుపత్రిలో అన్ని రకాల జబ్బులకు ఉచితంగానే వైద్యం చేస్తామన్నారు. మండలంలోని ఆయా గ్రామాల నుండి తమ హాస్పిటల్ కు రావాలంటే ప్రతి సోమవారం బస్సు సౌకర్యం కలదని తెలిపారు.అనంతరం నిమ్మపల్లి గ్రామంతో తనకున్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కదిరే శ్రీనివాస్ ఉపసర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్,ఫ్యాక్స్ డైరెక్టర్ పారేళ్ల రాజు, చేపూరీ గంగాధర్, మానుక సత్యం, ముష్ఠం జీవన్ గౌడ్, మాందాల శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి ఆలయం నిర్మాణానికి విరాళం ఇచ్చిన కాంగ్రెస్ మండల నాయకుడు



కురవి, ఏప్రిల్ 8 (మనం న్యూస్): కురవి గంగమ్మ తల్లి ఆలయనిర్మణానికి 51,000 రూపాయలు సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వద్దుల మహేందర్ రెడ్డి వద్దుల మహేందర్ రెడ్డి మాట్లాడుతు కురవి మండల కేంద్రంలో చెరువుకట్ట మీద నిర్మిస్తున్న గంగమ్మ తల్లి ఆలయనిర్మాణానికి నా వంతుగా 51,000 రూపాయలు సహాయం చేసాను గంగమ్మ తల్లి ఆశీర్వాదం గ్రామస్తులకు మండల ప్రజలకు ఉండాలి అని వారు అన్నారు...అదేవిధంగా సమాజమే దేవాలాయం ప్రజలే మన దేవుళ్ళు ప్రజా దీవెనలతో ఈ సారి డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించి ఇలాంటి మరెన్నో సేవ కార్యక్రమాలకు తోడుగా ఉంటు ప్రజలందరికీ మేలు చేసే విధంగా పని చేస్తాం అని వారు అన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ మాకు సహాయ సహకారాలు అందించిన వద్దుల మహేందర్ రెడ్డికి రుణపడి ఉంటామని వారికి ప్రత్యేక ధన్యవాదలు చేశారు. పుణ్యమూర్తి రాము, నదునూరి మహేష్, బాదే కోటేష్, అనబత్తుల వీరభద్రం పుణ్యమూర్తి వీరన్న కాట్యాల రమేష్ తుడుసు ఉమశే తదితరులు పాల్గొన్నారు

## ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

- ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం మానుకోట జిల్లా కోఆర్డినేటర్ సురేష్ బాబు




మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): హైదరాబాద్ కు మోడీ పర్యటన సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ ఆదేశానుసారం మోడీ నిరంకుశ,అప్రజాస్వామిక పాలనను,మోడీ పర్యటనను నిరసిస్తూ మోడీ హటావో దేశ్ బచావో అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు తెలియజేయాలని పిలుపునిచ్చిన సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు సికింద్రాబాద్ లోని పారడైజ్ వద్ద మోడీ హటావో దేశ్ బచావో అని నిరసన తెలియజేస్తుంటే టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలిస్తుంటే వందమంది బిజెపి గుండాలు పోలీస్ వాహనం డ్రైవర్ పై , ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులపై దాడికి పాల్పడడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యాలయం నర్సంపేట బైపాస్ రోడ్డులోని మీడియా సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుల మీద జరిగిన దాడిని ఖండిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం మానుకోట జిల్లా కోఆర్డినేటర్ మాలోతు సురేష్ బాబు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రానికి వచ్చి ఎన్నికల ప్రచారం చేస్తున్నారు తప్ప రాష్ట్ర ప్రజలకు మేలు చేసింది ఏమీ లేదని వారు అభిప్రాయపడ్డారు. విభజన చట్టంలోని బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగు లోని గిరిజన యూనివర్సిటీ, నూతన నవోదయలు ఐఐటీలు జాతీయ విద్యా సంస్థలను తక్షణమే ఏర్పాటు చేయాలని వారు మాట్లాడారు. అరెస్టు అయిన వారిలో ₹ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు రాష్ట్ర కోశాధికారి భూక్య శోభన్ బాబు₹ అక్రమ అరెస్టు నీ వారు తీవ్రంగా ఖండించడం జరిగింది, మరియు రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్ విద్యార్థి యువజన విభాగం నాయకులు సూరారపు పరీక్షన్ రాజు, సర్దార్ రణధీర్ సింగ్ రాణా, తేజ వీరి అక్రమ అరెస్టులపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు లావుడియా దేవ్ సింగ్, గుగులోతు శరత్, నల్లగుంట రాజేందర్ ,చరన్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీఎస్‌ఓ సెకండ్ లెవల్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ఘన విజయం



మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): మహబూబాబాద్ లోని స్థానిక కృష్ణ కాలనీలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ సెకండ్ లెవెల్ లో 188 మంది ఉత్తీర్ణత సాధించగా అందులో మొదటి, మూడవ, ఐదవ బహుమతులు ఆల్ ఇండియా లెవెల్లో విజయదుందుభి మోగించారు అందులో మొదటి బహుమతి గ్రహీత పిల్లి శ్రీ హాస్య కు లాప్టాప్ మూడవ బహుమతిగా ఫింగర్స్ ఎం ఓ టి నాలుగో బహుమతిగా స్కై బ్యాగ్ ఐదో బహుమతిగా ఫింగర్స్ ఎస్ టెన్ హెడ్సెట్ పొందారు అంతేకాకుండా 44 గోల్ మెయిల్స్ 13 జామెంట్రీ బాక్స్ 13 హెడ్సెట్స్ 3 వాక్యూమ్ ఫ్లాస్క్ తో పాటు 188 మంది మెరిట్ సర్టిఫికెట్ పొందారు పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో ప్రిన్సిపల్ దాసరి మధు మాట్లాడుతూ కేవలం తరగతి బోధనే కాకుండా బాహ్య ప్రపంచం లోని అన్ని రకాల పోటీ పరీక్షలకు విద్యార్థులకు శిక్షణ ఇస్తూ ప్రోత్సహించడం లో శ్రీ చైతన్య ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు విద్యార్థులకు బహుమతులతో పాటు గోల్ మెడల్స్ ప్రశంస పత్రాలను అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య ,డిజిఎం చేతన్, ఆర్ఐ జయప్రకాష్ ,జెసి నాగేంద్ర, వైస్ ప్రిన్సిపల్ భార్గవి ,డీన్ లక్ష్మీనారాయణ, ఇంచార్జ్ మధుసూదన్ ఒలంపియాడి ఇంచార్జ్ విజయశ్రీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## మాణిక్ రావు ఠాక్రే, రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కూరాకుల భారతి

హనుమకొండ, ఏప్రిల్ 8, మనం న్యూస్ : గాంధీభవన్‌లో తెలంగాణ ఇంచార్జి అయినటువంటి మాణిక్ రావు ఠాక్రే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఎస్సీ సెల్ స్టేట్ చైర్మన్ అయినటువంటి ప్రియతమ ని ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ కూరాకుల భారతి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

### విభజన హామీలు అమలు చేయకుండా

# తెలంగాణలో అడుగుపెట్టే అర్హత మోదీకి లేదు

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్




గార్ల, ఏప్రిల్ 8 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర పునర్విభజన హామీలు అమలు చేయకుండా తెలంగాణలో అడుగుపెట్టే అర్హత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి లేదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్ కు వస్తున్న సందర్భంగా మోడీ రాకను వ్యతిరేకిస్తూ సిపిఐ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో శనివారంనాడు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బార్జీలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ పునర్వి జన చట్టం ప్రకారం కావాల్సిన విభజన హామీలైనటువంటి బయ్యారం ఉక్కు పరిశ్రమ,ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని కాజీపేటలో రైల్వే పరిశ్రమ చేయాలని విభజన చట్టంలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్నా హామీలు అమలు కాలేదని అన్నారు.విభజన హామీలు అమలు చేయకుండా తెలంగాణలో అడుగు పెట్టే అర్హత నరేంద్ర మోడీకి లేదని అన్నారు. తెలంగాణకు రావలసిన పరిశ్రమలను ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా జిల్లాకి ఒక నవోదయ ఇవ్వాలని,బొగ్గు గనుల ప్రైవేటీకరణ ఆపాలని అన్నారు.మోడి దేశాన్ని కుంభకోణంలో నెట్టాడని అన్నారు.బీజేపి ఎంపీలు పార్లమెంటులో విభజన హామీలు ఎందుకు లేవనెత్తట్లేదని ప్రశ్నించారు.విభజన హామీలు అమలు చేయకుంటే మరో తెలంగాణ ఉద్యమం మొదలవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సహాయ కార్యదర్శి కృష్ణ మూర్తి, రమేష్, శివ, మైసయ్య, సైదులు, భరత్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## 10న ఉచిత హోమియో వైద్య శిబిరం




బాలసముద్రం, ఏప్రిల్ 8, మనం న్యూస్ : మియో వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమన్ జయంతి పురస్కరించుకొని ''ఓరుగల్లు హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్'' అధ్వర్యంలో ఈనెల 10వ తేదీన ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు బీమగాని లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం హన్మకొండ ప్రెస్‌క్లబ్ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హన్మకొండలో హంటన్‌రోడ్ దీప్యభవన్‌లో సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరంలో జీర్ణకోశ వ్యాధులు, చర్మ వ్యాధులు, కీళ్ళనొప్పులు, మహిళల వ్యాధులు, సైనసైటీస్, మెడనొప్పి, వెన్నునొప్పి తదితర వ్యాధులకు మియో మందులు అందజేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓరుగల్లు మియోపతిక్ మెడికల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కే సుధాకర్‌రావు, ప్రధాని కార్యదర్శి డాక్టర్ నామసాని రాంబాబు, ఉపాధ్యక్షులు డాక్టర్ కె రేవతి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ వీవీ రెడ్డి, కోశాధికారి భాసాని శ్రీకాంత్, ఈసీ మెంబర్స్ డాక్టర్ బి పవన్ కుమార్, డాక్టర్ బి మంజుల, డాక్టర్ టి గీతాలక్ష్మి, డాక్టర్ ఆర్ కీర్తి, డాక్టర్ ఎస్ సాయికష్ణ పాల్గొన్నారు.

## తెలంగాణకు నయా పైసా ఇవ్వకుండా ఏ మొఖం పెట్టుకొని వస్తావు

- సీపీఐ జిల్లా కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి



కురవి, ఏప్రిల్ 8 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుండి నయా పైస సహాయం చేయకుండా తెలంగాణ గడ్డపైకి ఏ ముఖం పెట్టుకొని వస్తావో ఇక్కడి ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఐ సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి కురవి గుడి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రధాని నరేంద్ర మోడీ రాకను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగినది ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారం చేపట్టి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్నా ప్రధాని మోదీ రాష్ట్ర విభజన హామీలైన బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ లాంటి హామీలను అమలు పరచకపోవడం ,ఏ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకుండా నిరాకరించడం, సింగరేణి అమ్మకానికి తాకట్టు పెట్టడం, ఏ అభివృద్ధి కార్యక్రమానికి నయా పైసా ఇవ్వకుండా తెలంగాణ గడ్డపై తగుదునమ్మా అని తెలంగాణ పర్యటనకు రావడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు విద్వేష విభజన రాజకీయాలతో ప్రజలను రెచ్చ కొట్టి తెలంగాణలో అధికారంలోకి రావడానికి కుయుక్తులు పన్నడాన్ని ఇక్కడి ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్ మండల కార్యదర్శి కర్ణం రాజన్న బుర్ర సమ్మయ్య కన్య వెంకన్న తురక రమేష్ బొల్లం ఉప్పలయ్య నాగేశ్వరరావు మల్లెపాక యాకన్న కందాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలి



- ఎంపిపి జాటోత్ రమేష్ నాయక్

నెక్కొండ, ఏప్రిల్ 8, మనం న్యూస్: కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్ అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని పెద్దకొర్పోల్ గ్రామస్తులతో కలిసి కేంద్ర గ్రామీణ అభివద్ధి శాఖ మంత్రికి పోస్టల్ కార్డుల ద్వారా ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని లేఖలను రాశారు. గ్రామంలో సబ్ పోస్ట్ కార్యాలయం వద్దకు వెళ్లి ఉత్తరాలను పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ నేటి వరకు స్పందన లేకపోవడం దుర్మార్గమన్నారు. కేంద్రం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించడంతోపాటు పని దినాలు తగ్గాయని ప్రతి కూలికి రోజుకు కనీసం 257 రూపాయలను ఇవ్వాలని చట్టం ఉన్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. పని చేస్తున్న కూలీలకు రోజుకు కేవలం 100 రూపాయలకు మించి ఇవ్వడం లేదని పని ప్రదేశంలో కనీస సదుపాయాలు కల్పించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి గ్రామస్థాయిలో ఉన్నటువంటి కూలీలకు 100 శాతం పని కల్పించాలని డిమాండ్ చేశారు. కుటుంబానికి 100 రోజులు మాత్రమే కాకుండా కూలీల పని దినాలను పెంచాలన్నారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, అధికారులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహబూబ్ పాషా, ఎంపీటీసీ కర్ర సుకన్యచెన్నారెడ్డి, ఉపసర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, జడ్పిటిసి సరోజనహరికిషన్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య, పిఎసిఎస్ నెక్కొండ వైస్ చైర్మన్ మెండే వెంకన్న, డైరెక్టర్ రామచందర్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు శోభన్, వార్డు సభ్యులు కుమారస్వామి, అనిత, సజ్జన్, ఓదెమ్మ, కొమురయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ స్వరూప, వీరస్వామి, లక్ష్మణ్, రాజు, బిక్షపతి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారీ కాన్వాయ్‌తో ప్రధాని నరేంద్ర మోదీ సభకు బయలుదేరిన బీజేపీ నాయకులు





హనుమకొండ, ఏప్రిల్ 8, మనం న్యూస్ : భారీ కాన్వాయ్ తో ప్రధాని నరేంద్ర మోడీ సభకు బయలుదేరిన బిజెపి జిల్లా నాయకుల వాహన శ్రేణినీ హనుమకొండ హంటర్ రోడ్ లోని జిల్లా కార్యాలయం వద్ద బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాదు పరేడ్ గ్రౌండ్స్ లో జరుగుతున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభలో పాల్గొనడానకి బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అధ్వర్యంలో హనుమకొండ జిల్లా నుండి భారీ కార్ల కాన్వాయ్ తో జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు కలిసి బయలుదేరి వెళ్ళారు. హైదరాబాద్ బయలుదేరి వెళ్లిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గుజ్జుల మహేందర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పుల్యాల రవీందర్ రెడ్డి, ఎస్సి మోర్చ అధ్యక్షులు జన్ను మధు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారయణ, కార్యాలయ కార్యదర్శి చల్లా జైపాల్ రెడ్డి, గుంటి కుమారస్వామి, గాంకిడి శ్రీనివాస్ రెడ్డి, భగవాన్ ఉపాధ్యాయ, ఆకుల శ్రీకాంత్, మధుచంద్ర యాదవ్, గందసిరి శ్రీకాంత్, రఘుపతి, కరుణాకర్, హరిబాబు, గాజుల సంపత్, పెద్ది మహేందర్ రెడ్డి అరణ్య రెడ్డి, మధు, జెండా రమేష్, వెంకట్ రమణ, అశోక్, రాజేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా డాక్టర్ విజయ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం

హనుమకొండ సుబేదారి, ఏప్రిల్ 8, మనం న్యూస్ : హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. లాదెల్ల గ్రామం ముద్దుబిడ్డ, పేదల పెన్నది, బడుగు బలహీన వర్గాల ఆశా కిరణం ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు, హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే: డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం రోజున దామెర మండలం లాదెల్ల గ్రామంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి హాజరై రక్తదాన శిభిరాన్ని ప్రారంభించి రక్త దాతలకు సర్టిఫికెట్లు అందచేసినారు. ఈ సందర్భంగా డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ తలసీమియా బాధితులను కాపాడేందుకు రక్తదాన శిబిరం ఏర్పాటుచేసిన గ్రామప్రజలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులను అభినందిస్తూ పేదలకు సేవ చేసే కార్యక్రమాలలో ముందుంటానని అన్నారు. ఈ రక్తదానశిబిరంలో శ్రీకాంత్, సుమంత్, సింగవేనా భరత్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని రక్తదాన శిబిరంలో రక్తదానం చేసినారు.



# ఉమ్మడి వరంగల్ జిల్లా

## ఇసుక, బొగ్గు లారీలతో అటవీ జంతువులకు పొంచి ఉన్న ప్రమాదం

- రక్షణ చర్యలు తీసుకోవాలంటున్న గ్రామీణులు



మల్హార్, ఏప్రిల్ 8, మనం న్యూస్: మల్లారం, తాడిచెర్ల నుండి ప్రతినిత్యం రాత్రి పగలు యదేచ్చగా నడుస్తున్న ఇసుక, బొగ్గు లారీలతో మూగజీవాలు తరచుగా ప్రమాదాలకు గురికావడం జంతు ప్రేమికులకు ఆందోళన కలిగిస్తుంది. మల్లారం, కొయ్యూరు గ్రామాల మధ్యలో ఉన్న అటవీ ప్రాంతంలో లారీ ఢీకొని అడవి పంది దాని ఆరు కూనలు మృత్యువాత పడ్డ సంఘటన చోటుచేసుకుంది. మల్లారం వద్ద నడుస్తున్న రెండు ఇసుక క్వారీలు, తాడిచెర్ల నుండి చెల్పూర్ కేటీపీకి బొగ్గు రవాణా చేసే లారీలు నిత్యం ఓవర్ లోడు, హై స్పీడ్ తో వెళుతున్నందున ఇప్పటికే అనేక మూగజీవాలు బలి అయ్యాయని సమీప గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుర్తుతెలియని లారీ కింద పడి, తల్లి పంది 6 కూనలు మృతి చెందిన విషయం ప్రయాణికుల ద్వారా తెలుసుకున్న కొయ్యూరు రేంజర్ కిరణ్ కుమార్, ఎఫ్ఎస్ఓ శ్రీనివాస రెడ్డి ఆదేశాలతో అటవీ శాఖ సిబ్బంది ఇసుక, బొగ్గు లారీలను కొన్ని గంటలపాటు నిలిపివేసి నిరసన తెలిపారు. లారీ డ్రైవర్లకు ఓవర్ లోడ్, హై స్పీడ్ గా వెళ్లవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ, ఎఫ్ఎస్ఓ మాట్లాడుతూ ప్రమాద తీవ్రత దృష్ట్యా మల్లారం వద్ద నడుస్తున్న రెండు ఇసుక క్వారీల యజమాన్యాలకు, కోల్ మైనింగ్ కంపెనీ అధికారులకు షోకాజ్ నోటీస్ ఇచ్చినట్లు తెలిపారు. ప్రమాదకర మూల మలుపులు ఉన్న ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని, హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేయాలని తెలిపారు. తిరిగి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే అటవీ జంతువుల సంరక్షణ చట్టం -1972 ప్రకారం కేసు నమోదు చేయటం జరుగుతుందని చెప్పారు.

## రాబోయే ఎన్నికల్లో డోర్నకల్ గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తాం

- బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు భూక్య ప్రవీణ్ నాయక్



మరిపెడ, ఏప్రిల్ 8 (మనం న్యూస్): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని బి ఆర్ ఎస్ వి నాయకులు ప్రవీణ్ నాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో శాసనసభ్యులు డిఎస్ రెడ్యానాయక్ చేసిన అభివృద్ధి పనులు చూసి ప్రజలే ఓటేస్తారని ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉండే మహనీయుడు రెడ్యా నాయక్. డోర్నకల్ నియోజకవర్గంలో నిత్యం ప్రజలకి అందుబాటులో ఉంటూ తన ఏ సమస్య వచ్చిన తన సమస్యగా భావించి ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటూ ప్రజల సమస్యలు తీరుస్తున్న ఏకైక నాయకుడు. ఏ మండలంలో అయినా ఏ గ్రామాల్లో అయినా ప్రతి ఒక్క వ్యక్తిని గుర్తుంచు కొని పేరు పెట్టి పిలిచే నాయకుడు రెడ్యా నాయక్ అని కొనియాడారు. ఈ సారి కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించి.అసెంబ్లీకి పంపడం తథ్యం అనే ప్రవీణ్ నాయక్ అన్నారు

## అంజలి ఘటించిన డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్



కురవి, ఏప్రిల్ 8, (మనం న్యూస్): అంజలి ఘటించిన డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత. శాసనసభ్యులు డి ఎస్ రెడ్యానాయక్ నేడు సీరోల్ మండలం తాళ్ళ సంకీస :వస్రాం తండా వాసి మాజీ పార్టీ అధ్యక్షులు కర్ణావత్ దస్రు మాతృమూర్తి 'ధాని' పరమపదించగా వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కొండపల్లి శ్రీదేవి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ సరియా, పార్టీ అధ్యక్షులు అజ్మీర వీరన్న, మాజీ ఎంపిటిసి లు,లక్పతి బానోత్ వీరన్న,స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ తండా బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బోడభద్రు నాయక్‌ని పరామర్శ

- పరామర్శించిన మండల పార్టీ నాయకులు



చెన్నారావపేట, ఏప్రిల్ 8, మనం న్యూస్ : చెన్నారావు పేట మండలం ధర్మ తండా గ్రామపంచాయతీ పరిధిలోని బిఆర్‌స్ గ్రామ పార్టీ అధ్యక్షులు బోడ భద్రు నాయక్ తండ్రి బోడ నంద నాయక్ గత నెల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులు బోడ మరోని భద్రు నాయక్ వెంకన్న, శ్రీనివాస్ లను మండల పార్టీ నాయకులు కంది కష్ణారెడ్డి, జడ్పిటిసి పత్తి నాయక్ పరామర్శించారు వీరితో పాటు మాజీ ఎంపిపి జక్క అశోక్, మండల యువ నాయకుడు కంది కష్ణ చైతన్య రెడ్డి , జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మొహమ్మద్ రఫీ, పాపయ్యపేట టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్ గౌడ్, భూక్య రవీందర్, భీమ్ సింగ్, బండి రమేష్, బోడ వెంకన్న, లాల్య మంగమ్మ, వార్డు సభ్యులు భూక్య జీవన్, బోడ పంతులు నాయక్, లావుడియా బాలు, బోడ శీను, నునావత్ వీరన్న, కంచ యాదగిరి, మోర్రీ కట్టయ్య, ముత్యాల సారెంగం పాల్గొన్నారు

## మోడీ గో బ్యాక్ అంటూ సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 8, (మనం న్యూస్): మహబూబాబాద్ టౌన్‌లోని మదర్ థెరిసా సెంటర్ లో విభజన హామీలను అమలు చేయని ప్రధాని నరేంద్ర మోడీ గోబ్యాక్ అంటూ... మహబూబాబాద్ పట్టణం లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలైనా ఇప్పటివరకు ఇచ్చిన హామీలు ఏమీ నిలబెటుకోలేదని గ్యాస్ పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందని సీపీఎం నేత సాధుల శ్రీనివాస్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రాజమౌళి, తోట శ్రీనివాస్ సీపీఎం జిల్లా స్థాయి నేతలు పాల్గొన్నారు.

## ముత్తారంలో ఆత్మీయ సమ్మేళనం కాదు..

# అహంకార సమ్మేళనం

ముత్తారం, ఏప్రిల్ 8, మనం న్యూస్: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ముత్తారం ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కాదని ఇది పుట్ట మధు అహంకార సమ్మేళనంలా ఉందని కాంగ్రెస్ పార్టీ ఎస్సిసిఎల్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య అన్నారు. శనివారం ఆయన ముత్తారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లాగా కార్యక్రమం జరగలేదని కేవలం పుట్ట మధుకర్ ఆత్మీయ సమ్మేళనంలా మీటింగు జరిగిందాని అందులో మాట్లాడిన మాటలు ఒక్కసారి ఎమ్మెల్యేగా చేసిన మధు వాడు వీడు అని మరియు కార్యకర్తల పైన కూడా నేను ఓడిపోతే నాకేం కాదు అంతా మీరే అనుభవించవలసిన వస్తదని ఆవేశంతో సంస్కారం లేకుండా మాట్లాడడం సభాబే నా అని ప్రశ్నించారు. పుట్ట మధు కు రాజకీయ భవిష్యత్తు కల్పించింది. ఎవరో మంత్రి నియోజక వర్గ ప్రజలకు తెలుసునని మంథని ఎరుకలి గుడానికి అతని భార్య శైలజను ఎంపీటీసీగా మధును మంథని మండల ఎంపిపిగా జెడ్పిటిసిగా వివిధ రకాలుగా రాజకీయ పదవులు కట్టబెట్టిన స్వర్గీయ శ్రీపాదరావు మరియు శ్రీధర్‌బాబు లని అధికారంలో ఉన్నప్పుడు ఈ పుట్ట రాజకీయ పలుకుబడి ఉపయోగించి మంథని నియోజకవర్గం నలుమూలల నుండి శ్రీపాదరావు,శ్రీధర్‌బాబు తమ గ్రామాల అభివృద్ధి చెప్పుకుందామని వారి వద్దకు కార్యకర్తలు వెళ్తే వారిని ఆ నాయకులకు కలవనీయకుండా ఈ పుట్ట మధు అడ్డుకొని ఏదో ఒక సమాధానం చెప్పేవాడని,ఒకవేళ ఆ గ్రామాల అభివృద్ధికి శ్రీపాదరావు,శ్రీధర్‌బాబు నిధులు కేటాయించినట్లయితే గ్రామదేవత అయిన పోచమ్మ తల్లి దర్శనం చేసుకోవాలంటే గుడి బయట ఉన్న పోతలింగన్న దగ్గర (యాటను కొయ్యాలి) అన్నట్టుగా ఈ పుట్టకు ముడుపులు అందజేస్తేనే ఆ గ్రామ అభివృద్ధి ఆగ్రిమెంటు కాగితాలు ఇచ్చేవాడని,మళ్లీ ముడుపుల గురించి శ్రీపాదరావు,శ్రీధర్‌బాబు లకు చెప్పకూడదని హెచ్చరించే వాడని,ఇది పుట్ట కండిషన్ అని,పిల్లి ఎన్ని రోజులు కండ్లు మూసుకుని దొంగతనంగా పాలు తాగుతదని,ఒకానొకరోజున ఈ పుట్ట అక్రమ వసూళ్లు కొంతమంది సీనియర్ నాయకుల ద్వారా ఇతని బండారమంత తెలుసుకున్న శ్రీధర్‌బాబు పార్టీ నుండి బయటికి గెంటేశాడన్నారు. అప్పటినుండి ఆ దుద్దిళ్ల కుటుంబంపై కక్ష కట్టాడని, ఇదంతా నిజమా అబద్ధమా అనేది మన మంథని నియోజకవర్గంలోని కొంతమంది ప్రజలకి కాంగ్రెస్ పార్టీలో ఉన్న వివిధ పార్టీలలో ఉన్న సీనియర్ నాయకులకు తెలుసునని, మన పుట్టకు అక్రమ వసూళ్ల లీలలు ఇప్పుడు కొత్తగా వచ్చినవి కావు అన్నకు ఉగ్గుపాలతోనే అలవాటని,ఇప్పుడు మరొక కొత్త నాటకం ఆడుతున్నాడని,ఎక్కువ జనాభా ఉన్న బీసీలం మనం మళ్లీ నాకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా అంటున్నాడని అయ్యా మధు మంథని నియోజకవర్గంలో ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీలు సబ్బండ జాతుల వారు 2014 ఎన్నికల్లో నీకు ఓట్లు వేసి ఎమ్మెల్యే గా గెలిపిస్తే నువ్వు గెలిచి విజయోత్సవ ర్యాలీ జరుగుతున్న క్రమంలోని ఇదే మున్నూరు కాపు,మైనార్టీ,ముదిరాజు మాల,మాదిగ బిడ్డలపై దాడులు జరిపి వాళ్ల కాళ్లు,చేతులను ఇరగకొట్టి తలలను పగలగొట్టింది నిజం కాదా అని సమాధానం చెప్పాలని అన్నారు. అది చాలదన్నట్లు ఇదే (మున్నూరుకాపు)బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ బిడ్డలు జెఎన్‌టియూ లో ఉద్యోగాలు చేసుకుంటూ వారి భార్య పిల్లలను సాదుకొని జీవించే వారిని ఉద్యోగుల నుండి నువ్వు ఎమ్మెల్యేగా గెలిచి తొలగిస్తే వారు ఇప్పుడు రోడ్ల మీద పడి భార్య పిల్లలతో అన్నమో రామచంద్ర అంటూ అతి గతిలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. వారిని తొలగించిన స్థానంలో అదే జెఎన్‌టియూలో ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున తీసుకుని తిరిగి ఉద్యోగాలను అమ్ముకున్నది నిజం కాదా అర్థరాత్రుళ్ళు దళిత గూడాల మీద దాడులు చేపించింది మర్చిపోయారా నిన్ను ఒకసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నువ్వు గెలిచిన మరుక్షణమే మంథని నియోజకవర్గంలో ఉన్నటువంటి,గోదావరి,మానేరు నదులలో ఉన్న ఇసుక అక్రమ రవాణాకు గురువుతున్నది నిజం కాదా..? ప్రభుత్వానికి పావులా ఆదాయం పోతే,నీజేబులోకి మూడుపావులాలు వస్తుంది నిజం కాదా,మా మానేరులో ఉన్నటువంటి ఇసుకను తరలించడం ద్వారా భూగర్భ జలాలు అంతరించి త్రాగునీరు సాగునీటికి ఇబ్బంది ఆవుతున్నదని పలుమార్లు మొత్తుకున్నా ఒకరోజు కూడా స్పందించకపోతివి. నీకున్న వందలాది లారీలల్లో ఇసుక బిజినెస్ అవుతుందని సంబరపడితివి పైగా ఐ డ్రీమ్ నాగరాజకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అక్కడక్కడ ఇసుక లారీల యాక్సిడెంట్లకు చనిపోయినంత మాత్రాన పెద్ద లెక్క కట్టకూడదు అని మా చావులను చులకన చేసి మాట్లాడింది నువ్వుకాదా.? పోతే గోదావరిపై నిర్మించినటువంటి ప్రాజెక్టుల వల్ల ,అతివృష్టి వరదల వల్ల గోదావరి బ్యాక్ వాటర్‌తో గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న పొలాలు మానేరు పరివాహక ప్రాంతంలో ఉన్న పొలాలు మునిగి పంట నీటి పాలైతే ఏ ఒక్క రోజన్నా మా పొలాలను చూసి మాకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసావా ఆరుగాలం కష్టపడ్డ పంట చేతికి వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలలో వడ్లను అమ్ముకుంటే దళారులు ఇష్టం వచ్చినట్లు మా కష్టార్జితాన్ని సంచికి 5 నుంచి 7 కిలోల చొప్పున వడ్లు కట్‌చేసిన ఇదెక్కడి న్యాయమని రైతుల పక్షాన ఏ నాడు అడగక పోతివి.నువ్వు మాత్రం వారికి గురుదక్షిణ గా మంథని,కాటారానికి కదిరి కృష్ణను తీసుకువచ్చి అగ్రకులాలను నోటికి వచ్చినట్లు తిట్టించావు ఇన్ని రోజుల ఫ్లెక్సీలలో ఎక్కడ కూడా ప్రభుత్వ పరంగా చేపట్టిన సంక్షేమ పథకాలను ఏ ఒక్కరోజు కూడా ప్రజల్లోకి తీసుకుపోలేదు ఇప్పుడు నీకు పోటీగా మరొక నాయకుడు వచ్చేసరికి నీకు జ్ఞానోదయమై ఈ రోజున ఇప్పుడు సొంత పార్టీలో ఉన్న రాజకీయ సవితి పోరు వచ్చేసరికి ఆత్మీయ సమ్మేళన సభలు గుర్తుకొచ్చినయ్ కార్యకర్తల మీద ఇన్ని రోజులు నీ ప్రేమలు ఎటు పోయినాయి ఇప్పుడు గుర్తుకొచ్చినాయా పేదల కష్టాలు తెలుసుకుంటావని 2014 ఎన్నికల్లో నీ వెంబడి నడిచిన ఆ పేద బిడ్డలు ఇప్పుడు నీకు గుర్తున్నారా..? ఇప్పుడు నీ వద్ద ఉన్న



నాయకులు 2014 ఎన్నికల్లో నిన్ను ఓడించాలని తిరిగిన వారు కాదా వారికి ఇప్పుడు నువ్వు ఎంత గొప్ప బాధ్యతలను అప్పజెప్పావో మాకు తెలియదా నీకు రాబోవు ఎన్నికల్లో మంథని నియోజకవర్గ బహుజనులు ఏవిధంగా బుద్దిచెప్పలో ఈ ప్రాంత ప్రజలకి బాగా తెలుసు అన్నారు.ఎల్ఐసీ పాలసీలు కడితేనే లోన్ ఇస్తామంటున్నా సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి నువ్వా మా శ్రీధర్ బాబును విమర్శించేది మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు దగ్గర పెరిగిన సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి నువ్వు తిన్నింటి వాసాలు లెక్క పెడతావా.. ఏనాడు కూడా పేద ప్రజల గురించి ఆలోచించని రాజిరెడ్డికి భవిష్యత్తు ఎక్కడి నుంచి మొదలైంది. ఒకసారి ఆలోచించుకోవాలని నువ్వు శ్రీధర్‌బాబు మంత్రిగా ఉన్నప్పుడు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుకు సంబంధించినటువంటి కాలవులు తవ్వకుండానే ఆ రోజుల్లో బిల్లులు తీసుకొని శ్రీధర్‌బాబు దయ దక్షిణాల మీద ఆధారపడి అంచలుగా ఎదిగి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అతి రహస్యంగా పుట్ట మధుకర్ కు సహకరించి విశ్వాస ఘాతకునిగా పేర్కొన్న నువ్వు ఈ రోజున దయ్యాలు వేదాలు వల్లినట్లు శ్రీధర్‌బాబును విమర్శించే స్థాయి నీద,పోతే పేద ప్రజల గొడవలే ఆధారంగా చేసుకుని సెటిల్మెంట్ పేరు మీద అక్రమంగా సంపాదించుకున్న నువ్వు శ్రీధర్ బాబు గురించి మాట్లాడడం హాస్యంగా ఉంది. సర్వారంలో పేద ప్రజల భూములను ఒక దొంగ చాటుగా పట్టాలు ఎవరి పేరు మీద అయినయో మండలంలోని ప్రజలకు తెలియదా దొంగసాటుగా పట్టాలు చేయించుకొని లక్షల రూపాయలు బ్యాంకులలో తీసుకొని పేద ప్రజల కడుపు కొట్టింది గుజ్జుల రాజిరెడ్డి కాదా అన్నారు. కోపరేటివ్ బ్యాంక్ పేరుతో వడ్లు కొనుగోలు చేసి ఒక క్వింటాలుకు 10 కిలోల వడ్లను తరుగు పేరుతో తీసేసి రైతుల పొట్ట కొట్టి కోట్లాది రూపాయలు సంపాదించుకొని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పేరుతో బ్యాంకు లోన్ కావాలని వచ్చిన వారి దగ్గర పాలసీకట్టు లోను కొట్టు అనే విధంగా వ్యవహరించి అమాయకమైన ప్రజల దగ్గర శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పేరుతో కోట్ల రూపాయలు దండుకున్నది నువ్వు కాదా నువ్వు శ్రీధర్‌బాబును విమర్శించే స్థాయికి ఎదిగావా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల యూత్ ఉపాధ్యక్షుడు గాదం శ్రీనివాస్‌గౌడ్,సంఘం జిల్లా నాయకుడు దాసరి చంద్రమౌళి,అలుగం సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

# మోడీ గో బ్యాక్

- మోడీ పర్యటనను నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో కార్మికుల నిరసన
- పదకొండవ వేజ్ బోర్డును సత్వరమే పరిష్కరించాలి
- ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య



ఇల్లందు, ఏప్రిల్ 8 (మనం న్యూస్): సింగరేణి సంస్థలో 'సిపిఐ' అనుబంధ సంస్థ .ఏఐటియుసి. నాయకుల ఆధ్వర్యంలో శనివారం జెకెఓసి, వర్కషాప్, కేఓసి, హాస్పిటల్, సేక్యూరిటి డిపార్ట్మెంట్, జీఎం కార్యాలయంల లొప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను నిరసిస్తూ సింగరేణి వ్యాప్తంగా .ఏఐటీయూసీ. పిలుపుమేరకు వివిధ మైన్స్, డిపార్ట్మెంట్ లవద్ద కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వం కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జెకెఓసి కార్యక్రమాన్ని ఉద్దేశించి వర్కర్స్ యునియన్ డిప్యూటీ ప్రధానకార్యదర్శి కె. సారయ్య. మాట్లాడుతూ తెలంగాణలో ప్రధానమంత్రి పర్యటనను వ్యతిరేకిస్తూన్నామనిబొగ్గు గనుల ప్రవేటికరునను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలనిపోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి కార్మికుల పైన నల్ల చట్టాలను ప్రయోగిస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వెంటనే ఆ నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పదవ వేజు బోర్డు కాల పరిమితి ముగిసి 21 నెల కావల్సుతుంది ఇప్పటివరకు వేజు బోర్డు సమస్యను పరిష్కరించడంలో జాపియాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం వెంటనే 11 వ వేజ్ బోర్డును అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.విదేశాలలో ఆదానికి చెందిన బొగ్గనులకు సంబంధించిన బొగ్గను 10 శాతం దిగుమతి చేసుకోవాలని .కేంద్ర ప్రభుత్వ ఆంక్షలను తీవ్రంగా ఖండిస్తున్నామని కోట్ల రూపాయల లాభం చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఏఐటీయూసీగా తీవ్రంగా ఖండిస్తున్నదని వెంటనే కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో బ్రాంచి సహయ కార్యదర్శి దాసరి రాజారామ్, బ్రాంచి ఉపాధ్యక్షులు ఎస్వీ రమణ, ఫిట్ కార్యదర్శులు సంజీవ చారి, మంచాల వేంకటేశ్వర్లు, కొడెం సుందర్, లచ్చిరామ్, జక్కుల శ్రీనివాస్, బొల్లెద్దుల శ్రీనివాస్, తిరుమల రావు, ముస్తఫా, అఫ్జల్,పైడిరాజు, జయరాజ్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## కురుమ యువ చైతన్య సమితి ముత్తారం గ్రామకమిటీ ఎన్నిక

ముత్తారం, ఏప్రిల్ 8, మనం న్యూస్: ముత్తారం మండల కేంద్రంలో శనివారం కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి దయ్యాల శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు గోవిందల స్వామి ఆధ్వర్యంలో ముత్తారం గ్రామకమిటీని నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా కాట్ల సమయ్య,అమ్ము తిరుపతి,గ్రామ అధ్యక్షుడిగా అమ్ము శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా అమ్ము కుమార్,ఉపాధ్యాక్షులుగా దయ్యాల చంద్రశేఖర్,కోశాధికారి కాట్ల సమ్మయ్య,ప్రచార కార్యదర్శిగా అమ్ము శ్రీనివాస్,ఉమ్మల్ల దేవేందర్,అమ్ము కుమార్,కాట్ల పెద్ద ఐలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారికి సహకరించిన కురుమ సంఘం నాయకులను శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.అమ్ము రవి,అమ్ము వెంకటస్వా మి,అమ్ము ప్రభాకర్, అమ్ము శ్రీనివాస్,కాట్ల ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అపన్నహస్తం సీఎంఆర్ఎఫ్

సుల్తానాబాద్, ఏప్రిల్ 8, మనం న్యూస్: పేదల పాలిట అపన్నహస్తం సీఎం సహాయనిధి అని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కసిరెడ్డి అనిల్‌రెడ్డి పేర్కొన్నాడు. సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన డి.ప్రశాంత్ కి 50 వేలు,అలాగే సుల్తానాబాద్ కి చెందిన జి.రాజు కి 24వేల ఐదు వందలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం రోజు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కసిరెడ్డి అనిల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్,రాజులు వారి కుటుంబ సభ్యులు అనిల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి ప్రతిరూపం ఆ దంపతులు

సుల్తానాబాద్, ఏప్రిల్ 8, మనం న్యూస్: మానవత్వానికి ప్రతిరూపం ఆ దంపతులు నిత్యం అభాగ్యులకు నిరుపేదలకు అండగా నిలుస్తూ తాము సంపాదించిన దాంట్లో నిరుపేదలకు వివిధ సందర్భాలలో అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆ దంపతులు వివరాల్లోకి వెళ్తే సుల్తానాబాద్ మండల కేంద్రంలో గాంధీనగర్‌కు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు అల్లం భాగ్యలక్ష్మీ సత్యనారాయణ సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన కల్లేపల్లి రాజయ్య గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని శనివారం వారి గ్రామానికి చేరుకొని అంబేద్కర్ కాలనీకి చెందిన కల్లేపల్లి రాజయ్య నడవలేని పరిస్థితిలో ఉండడాన్ని చూసి చలించిన అల్లం భాగ్యలక్ష్మీ సత్యనారాయణ వీల్ చైర్‌ను అందించారు. ఈ సందర్భంగా అల్లం సత్యనారాయణ మాట్లాడుతూ క్యాన్సర్ బాధపడుతున్న కల్లేపల్లి రాజయ్యకు ధైర్యం కల్పిస్తూ అండగా ఉంటానని వీల్ చైర్‌తోపాటు వైద్య ఖర్చులకు 1000 రూపాయలు ప్రతినెలా ఇస్తానని అన్నారు.అల్లం సత్యనారాయణ భాగ్యలక్ష్మీ కుటుంబానికి రాజయ్య కుటుంబ సభ్యులు దేవేందర్,గాలిపెల్లి రాజమల్లు,దేశెట్టి రమేష్,కల్లేపల్లి శంకర్,చంద్రయ్య ,నంబయ్య,సాయి,వీరయ్య,లవ కుమార్,అంజయ్య,కుక్క చంద్రమొగిలి,తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌డీ పట్టా పొందిన నాగరాజు

పెద్దవంగర, ఏప్రిల్ 8 (మనం న్యూస్): జన్యు శాస్త్ర విభాగంలో 'నీటి ఎద్దడిని ఎదుర్కొనే సంకరజాతి మాతృక రకాలను అభివృద్ధి పరచడం' అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను పగిడిపాల నాగరాజుకు ఉస్మానియా యూనివర్సిటీ నుండి పిహెచ్ డి పట్టా లభించింది, మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన పగిడిపాల రాజాలు కుమారుడు పగిడిపాల నాగరాజు హైదరాబాదులోని భారతీయ వరి పరిశోధన సంస్థలో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి.సెంగుట్టువేల్ వద్ద పరిశోధనలు జరుపగా ఈ పరిశోధనల వలన దేశ నలుమూలలో గల రైతులకు నీటి ఎద్దడిని తట్టుకునే వరి రకాలను అందుబాటులోకి తేవడం ఎంతో ఉపయోగకరమని నాగరాజు చేసిన పరిశోధనలకు మరియు పిహెచ్డి పట్టా సాధించినందుకు గాను తల్లిదండ్రులతోపాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు,

## కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

పెద్దవంగర, ఏప్రిల్ 8 (మనం న్యూస్): ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలు చేస్తున్న పనులను మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ సర్పంచ్ ఎన్. ప్రవీణ్ రావు పరిశీలించారు, శనివారం రోజున మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలు ఫీడర్ ఛానల్ కాలువలో చేస్తున్న పనులను పరిశీలించారు, ఈ సందర్భంగా కూలీలకు పలు సూచనలు చేశారు, ఎండాకాలం ఎండల వేడి తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు, ఉదయాన్నే చల్లపూట పనికి వచ్చి ఎండ తీవ్రత ఎక్కువ అయ్యే లోపు పని చేసుకుని వెళ్లాలని, ప్రతి ఒక్కరూ తమ వెంట మంచి నీటిని తెచ్చుకోనీ తాగాలని, ఎండ తీవ్రత తగలకుండా తలపై రుమాలు చుట్టుకోవాలని సూచించారు కూలీలకు తగిన సమయంలో వేతనాలు చెల్లించే విధంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కూలి డబ్బులు ఖాతాలో జమయ్యే విధంగా చేయాలని ఫీల్ అసిస్టెంట్ హరీష్ కు సూచించారు, ఈ కార్యక్రమంలో కూలీలు బారాజు రాజు, సింగిటపు అహల్య, పాక లింగమ్మ, వెంకటమ్మ, స్వరూప, అనూష, శ్రీలత, రాకేష్, వీరయ్య, రమేష్, సంతోష్, లింగన్న, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## పట్టణ అభివృద్ధిలో సీసీలు ప్రధానం

మరిపెడ, ఏప్రిల్ 8 (మనం న్యూస్): అంతర్గత రోడ్ల నిర్మాణంతో పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు రవాణా సౌకర్యలం మెరుగు అవుతుందని, డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ చొరవతో నేడు మరిపెడ అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. శనివారం ఆయన మరిపెడ 8వ వార్డు పరిధిలోని పీఏసీఎస్ గోదాం నుంచి జాతీయ రహదారి వరకు నిర్మిస్తున్ సీసీ పనులను పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పట్టణాలను వేగంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిదులు కేటాయిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. తెలంగాణ ఏర్పాటైయ్యాక తొమ్మిదేళ్ల కాలంలో మరిపెడ విశేషంగా అభివృద్ధి చెందిందన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే డీ ఎస్ రెడ్యా నాయక్ తోడ్పాటు తో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, డైరెక్టర్ బాలకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ భానోత్ కిషన్ నాయక్, నందారపు నగేష్, బొలగాని శ్రీనివాస్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు దిగజర్ల శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, దుస్సా నరసయ్య, బీలు నాయక్, పిఏసిఎస్ సీఈవో నరేష్, టీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ గోల్కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కొట్టి చంపిన వ్యక్తిపై కేసు నమోదు

పెద్దవంగర, ఏప్రిల్ 8 (మనం న్యూస్): కూలీ డబ్బులు అడిగిన వ్యక్తిని విచక్షణారహితంగా కొట్టి చంపిన సంఘటన గంట్లకుంట గ్రామంలో చోటుచేసుకుంది, మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన దురుసోజు ఆలియమ్మ తన కొడుకు మురళి (55 సం,,లు)ని ముత్తినేని రాములు కర్రతో కొట్టి చంపాడు అని రాములు పై కేసు పెట్టడం జరిగిందని పోలీసులు తెలిపారు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దురుసోజు మురళి వృత్తిరీత్యా కార్పెంటర్ ఇతను గంట్లకుంట గ్రామానికి చెందిన ముత్తినేని రాములుకు కూలి పని చేయగా ఆ కూలీ డబ్బులు ఇవ్వమని గురువారం రాత్రి 9:30 గంటలకు అడగగా రాములు ఇవ్వలేదు, కాబట్టి తాగిన మైకంలో ఉన్నటువంటి మురళి ఆవేశంతో పక్కనే ఉన్న రాములు యొక్క ప్రైవేటు బస్సు అద్దాలను పగలగొట్టాడు అది చూసిన రాములు కోపంతో కర్ర తీసుకొని మురళిని విచక్షణా రహితంగా కాళ్లపై చేతులపై ఎక్కడపడితే అక్కడ బలంగా కొట్టగా మురళికి బలమైన గాయాలు తగిలాయి, ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే హాస్పిటల్ కు తీసుకుపోగా శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో చనిపోయాడనీ తల్లి ఆలియమ్మ స్థానిక పోలీస్ స్టేషన్ లో నా కొడుకు మురళిని చంపిన ముత్తినేని రాములుపై ఫిర్యాదు చేయగా, స్థానిక పోలీసులు సిఆర్.నెం.32/2023 యూ/ఎస్ 302 ఐపీసీ సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టామని స్థానిక ఎస్ఐ పిల్లల రాజు తెలిపారు.

## నేడు హాకా చైర్మన్ మచ్చ శ్రీనివాస్‌కు సత్కారం

మరిపెడ, ఏప్రిల్ 8 (మనం న్యూస్): మారు మూల ప్రాంతం, చిన్న కుటుంబ నుంచి వచ్చి.. అనతి కాలంలో అనేక కీర్తి ప్రతీకలు సాధించి రాష్ట్ర హాకా చైర్మెన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బురహాన్పురం గ్రామ సర్పంచ్ మచ్చ శ్రీనివాస్ కు సత్కారం చేయనున్నట్లు మరిపెడ మండల ఆర్యవైశ్య అధ్యక్షుడు తల్లాడ వెంకటరామ రావు అన్నారు. శనివారం ఆయన సత్కర కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ను విలేకరుల సమావేశంలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించటంలో ముందుటుందని, అందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్పురం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త, ఆర్యవైశ్య కులానికి చెందిన మచ్చ శ్రీనివాస్ ను హాకా చైర్మెన్‌కావటం సంతోషంగా ఉందని, తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఉన్నత మైన పదవి లభించడం గర్వంగా



ఉందన్నారు. ఇంతటి ఘన కీర్తిని పొందిన శ్రీనివాస్ ను తమ సంఘం తరపున నేడు మరిపెడలోని ఒంటికొమ్ము లక్ష్మా రెడ్డి గార్డెన్స్ లో సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యేలు డీఎస్‌రెడ్యానాయక్, శంకర్ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్‌రావు, జడ్పీ చైర్మెన్ బిందు, జిల్లా కు చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. తొలుత ఆదివారం ఉదయం 8.00 గంటలకు హైదరాబాద్ నుండి తానంచర్ల చేరుకుంటారు. అక్కడినుండి గుస్సాడి దింస్సా ప్రత్యేక డాన్స్ (భారత్ రత్న అవార్డు కళానృత్యం), ఆదివాసుల కొమ్ము డాన్స్, కేరళ డాన్స్, డప్పులు, మహిళల కోలాటాలు, సమ్మక్క బోనాలతో, డీజే పాటలతో, బతుకమ్మ ఆటలతో 2000ల భారీ బైక్ ర్యాలీతో మరిపెడకు చేరుకోనున్నట్లు తెలిపారు. ఉదయం 11.00 నుండి 12.00 గంటల వరకు సన్మాన కార్యక్రమం అతిథుల ఉపన్యాసం ఉంటుంది అని తెలిపారు. ఈ సత్కార కార్యక్రమానికి కులాలు, మతాలకు అతీతంగా అందరూ హాజరు కావల్సిందిగా కోరారు. ఈకార్యక్రమంలో మరిపెడ మండల ఆర్యవైశ్య వర్తక వ్యాపార ప్రముఖులు నిర్వాహకులు పాల్గొన్నారు.

## సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 8 (మనం ప్రతినిధి): సింగరేణి ప్రవేటీకరణకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో హైవే రోడ్డు దిర్బందంతో ప్రజలు అనేక ఇబ్బందులు, పడ్డారని, తక్షణం బి అర్ ఎస్ నాయకులందరి పై కేసు నమోదు చేయాలని టిపిసిసి జనరల్ సెక్రెటరీఎడవల్లి కృష్ణ డిమాండ్ చేశారు. కొత్తగూడెం రైటర్ బస్తీలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ, సింగరేణి ప్రవెటికరణను కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ ప్రవేటికరణ, గనులను అమ్ముకోవడం వెనుక కీలక పాత్ర బి జె పి, బి అర్ యస్ కలిసి ఆడుతున్న డ్రామా అని ఎడవల్లి అభివర్ణించారు. సింగరేణి సంస్థ అభివృద్ధి బాటలో నడిచిందని, మరల పూర్వ వైభవం సింగరేణికి రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఎడవల్లి తెలిపారు.అధికారంలో ఉంటే సామాన్య ప్రజలను ఇబ్బంది పెడతారా ? ఈ రోజు సింగరేణి ప్రవేటీకరణ అనే కీలక ప్రేమతో నియోజకవర్గ ఎంఎల్ మంత్రి, యం.ఎల్.సిలు అధికారం ఉంది కదా అని అధికార మదంతో జాతీయ రహదారిపై రోడ్డు దిర్బందించి చేస్తున్న ధర్నా ఎంత వరకు సబబని ఏడవల్లి ప్రశ్నించారు. ప్రతి పక్ష నేతలు మీకు లాగా రోడ్డు దిర్బందం చేసి ధర్నాలు చేస్తే మీరు మీ కనుసనుల్లో నడిచే మి పోలీసు యంత్రాంగంతో దౌర్జన్యంగా కేసులు పెట్టీ లాకప్ లో వేస్తారు మరి ఇప్పుడు జాతీయ రహదారి పై మీరు చేస్తున్న ధర్నాకు పోలీస్ యంత్రాంగం పర్మిషన్ ఎలా ఇచ్చిందని, అధికారపార్టీ పై కేసులు ఉండవా? ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో మీకు తెలుసా? మీరు బి.జే.పి కలిసి ఆడుతున్న నాటకంలో సామాన్య ప్రజల జీవితాలతో ఎందుకు చెలగాటం ఆడుతారని ఎడవల్లి ఘాటుగా వ్యాఖ్యానించారు. కనీసం ప్రతి పక్ష నాయకులు పెట్టిన ఫ్లెక్సీలు కూడా సెకండ్స్ లో తొలగిస్తారు కదా మీ ఫ్లెక్సీ లు రోడ్డు పొడవునా ఉంటే ఏమీ కాదు వృద్ధులు హాస్పిటల్ వెళ్ళే వారు, అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్ళేవారు,రోడ్డు నిర్బంధం వలన అనేక ఇబ్బందులు పడ్డారని, జాతీయ రహదారిపై ధర్నా చేయడం చట్ట రీత్యా నేరం కనుక, కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పోలీస్ యంత్రాంగాన్ని కోరుతున్నది ఒకటే అని, తక్షణం రోడ్డు దర్బందించి ధర్నా చేసిన ప్రతి ఒక్కరిపై కేసు పెట్టాలని, ఈ విషయంలో పోలీసులు పట్టించుకోక పోతే తాము కోర్టు ను ఆశ్రయిస్తామని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య,కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, లక్ష్మిదేవిపల్లి మండల అధ్యక్షులు నకినాల వెంకటేశ్వరావు, నాయకులు జలీల్,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## నల్గొండ సూర్యాపేట-యాదాద్రి

# తెలంగాణ విభజన హామీలు అమలు ఏది?





హుజూర్‌నగర్, ఏప్రిల్ 8, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో ఇచ్చిన విభజన హామీలు నేటికి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం సీపీఐ ఆధ్వర్యంలో బీజేపీ హటావో- దేశ్‌కి బచావో కార్యక్రమం చేపట్టి అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాచిలు ధరించి నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, జక్కుల రమేష్, బాదే నర్సయ్య, శ్రీను, బక్కయ్య, మల్లయ్య, రమణలు పాల్గొన్నారు.

సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో.... రాష్ట్ర విభజన చట్టాలను అమలు పరచకుండా మోసం చేస్తున్న బీజేపీ పార్టీకి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు నాగారపు పాండు అన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రధాని మోడీ తెలంగాణ పర్యటన సందర్భంగా గోబ్యాక్ మోడీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, పల్లె వెంకట్‌రెడ్డి, వట్టేపు సైదులు, మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్, శీలం శ్రీను, యోన, జక్కుల వెంకటేశ్వర్లు, రేపాకుల మురళి, పాశం వెంకటనారాయణ, శీలం సాంభయ్య, వీరస్వామి, వీరబాబు,వెంకట్‌లు పాల్గొన్నారు.

## హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన

- పాడి రైతుల కొరకు డిజిటల్ సేవలు ప్రారంభం



భువనగిరి, ఏప్రిల్ 8 (మనం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామంలో హెరిటేజ్ డైరీ డిజిటల్ సేవలు ప్రారంభించి హెరిటేజ్ డైరీ కి పాలు పోసే రైతులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డైరీ ప్రొక్యూర్మెంట్ హెడ్ రాంమోహన్ రావు మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ కి పాలు పోసే ప్రతి రైతుకు 2 లక్షల ఉచిత ప్రమాద బీమా కల్పిస్తున్నామని, అలాగే పాలు పోసే రైతులకు తమ పాల బిల్లులను నేరుగా రైతుల అకౌంట్లో 10 రోజులకు ఒకసారి జమ చేయడం జరుగుతుందని, హెరిటేజ్ డైరీ నుండి వచ్చే సబ్సిడీ పై దాన, కాలుష్యం మిరనల్ మిక్చర్, నట్టాల నివారణ మందులు అందజేస్తున్నామని, హెరిటేజ్ ఫిన్ లీజ్ సంస్థ నుండి పాడి పశువులకు లోన్ ఇవ్వడం జరుతుంది అన్నారు. అలాగే డిజిటల్స్ సేవలను ప్రారంభించి ప్రతి రైతుకు నేరుగా డిజిటల్ సేవలను ఉపయోగించుకునేందుకు డిజిటల్ సేవలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. హెరిటేజ్ డైరీ జోనల్ హెడ్ సత్యనారాయణ మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ రైతుల ఆదాయం రెట్టింపు చేయడం కొరకు ఆర్థిక మరియు సామాజిక భద్రత హెరిటేజ్ డైరీ ద్వారా కలిపిస్తునామని అన్నారు. సబ్సిడీ పై ఇఫ్కో- టోకియ ద్వారా పశువులకు భీమా కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథి సి.ఐ.ఓ .బాలాజీ అధివిష్ణు మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ ఇక ముందు అన్ని కార్యక్రమాలు డిజిటల్ ప్లాట్ ఫామ్ ద్వారా నే నిర్వహిస్తుందని, ప్రతి రైతులు ఉపయోగించుకోవాలని అన్నారు. అందులో భాగంగా శనివారం చందుపట్ల గ్రామంలో ఈ డిజిటల్ సేవలు ప్రారంభించడం జరిగిందని అన్నారు .ఈ కార్యక్రమంలో ట్రస్ట్ హెడ్ శ్రీనివాస్, రీజినల్ హెడ్ నర్సింగరావు, భువనగిరి డైరి మేనేజర్ ఎలిమినేటి కిరణ్, డిజిటల్ టీం సభ్యులు, హెరిటేజ్ డైరీ సిబ్బంది, చందుపట్ల గ్రామ పాడి రైతులు నోముల సిదయ్య, మాయ పెంటయ్య, జమ్ముల శ్రీనివాస్, మహిళ రైతు జమ్ముల పద్మతో పాటు 30 మంది రైతులు పాల్గొన్నారు.

## నందికొండలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం



నాగార్జునసాగర్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): నాగార్జునసాగర్ హిల్ కాలనీ రెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడిన నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్. నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ హిల్ కాలనీ లలో ఉన్నటువంటి సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ ఈ మధ్యనే నాగార్జునసాగర్ లో ఉన్నటువంటి ఇళ్ల స్థలాల క్రయ విక్రయాలు లాంటి వాటిని దృష్టిలో ఉంచుకొని రాబోయే రోజులలో ఎన్నికలకు నాకే ఓట్లు వేయండి అని అడిగేవారికి తగిన గుణపాఠం చెప్పే విధంగా ప్రతి వ్యక్తి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆనాటి నాగార్జునసాగర్ కేవలం ఎమ్మెల్యే ఎంపీ ఓట్లకు మాత్రమే ఓట్లు వేసే వారిని అటువంటి నాగార్జునసాగర్కు నేడు నందికొండ మున్సిపాలిటీ ఏర్పడి మున్సిపాలిటీ కౌన్సిలర్లు వారి వారి వార్డులను స్వయంగా పరిపాలించుకొని పరిశీలించుకునె అధికారం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కు దక్కుతుంది అని తెలిపారు. నందికొండ మున్సిపాలిటీ అని నామకరణం చేసిన తర్వాత స్వయంగా వారి వారి హోదాలను ప్రకటించుకునె అధికారం కల్పించిన ముఖ్యమంత్రి కి సాధ్యం, అటువంటి వ్యక్తి దేశ ప్రధాని అయితే తెలంగాణలో జరుగుతున్నటువంటి ప్రతి ఒక్క అభివృద్ధి దేశంలో కూడా జరుగుతుంది అనే విషయం మరవకండి అని తెలిపారు ఈ కార్యక్రమంలో రాంచందర్ నాయక్ ట్రై కార్ చైర్మన్, అబ్బిడి కృష్ణా రెడ్డి జెడ్ పి టి సి పెద్దవూర,యడవల్లి విజయేందర్ రెడ్డిమాజీ అబ్కారీ చైర్మన్ హలియ మార్కెట్ చైర్మన్.హాలియా మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, నిడమానూరు మార్కెట్ చైర్మన్.అబ్బాస్, బి ఆర్ ఎస్ నియోజిక మైనారిటీ అధ్యక్షులు మలిగిరెడ్డి లింగా రెడ్డి, రాష్ట్ర కార్మిక సంఘం నాయకుడు బషీర్, సంపత్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్యనారాయణ రెడ్డి జిల్ల నాయకులు, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, రవి నాయక్ పెద్దవూర బిఆర్ఎస్ అధ్యక్షులు, జిల్ల పర్షడ్ చైర్ మన్ ఇరిగి పెద్దలు, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ చైర్మన్ అనూష శరత్ రెడ్డి వైస్ చైర్మన్ బిన్ని తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



గుండాల, ఏప్రిల్ 8 (మనం న్యూస్): మండలంలోని తురకల షాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ సర్పంచ్ పురుగుల మల్లేష్ మాజీ ఎంపీటీసీ జక్కుల రాములు పిఎసిఎస్ వైస్ చైర్మన్ పురుగుల యాదలక్ష్మి తో పాటు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మార్కెట్ డైరెక్టర్లు సుమారు 300 మంది శనివారం రోజున ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరినారు వారికి ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి సర్పంచ్ లు దారా సైదులు పాల అబ్బులు గడ్డమీద పండరి మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ సంఘ వేణుగోపాల్ చిందం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసిన మోదీ, కేసీఆర్‌లు

- నూనె వెంకట్ స్వామి



చిట్యాల, ఏప్రిల్ 8 (మనం న్యూస్): రాజకీయ ప్రయోజనం దగ్గరకు వచ్చే సరికి బీజేపీ మోదీ, బీఆర్ఎస్ కేసీఆర్ ఇద్దరూ కలహించు కుంటుంటారు. పేదవాడి పళ్ళెంలోని కూడును లాగేసుకోవడంలో ఇద్దరూ ఒక్కటేనని, బీజేపీ నరేంద్ర మోదీ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకానికి ఢిల్లీ కేంద్రం నిధులన్నింటినీ తగ్గించేస్తే, కేసీఆర్ ఉన్న ఆ కొద్దిపాటి నిధులను మట్టిపనుల స్థానంలో కూలీలతో నిమిత్తం లేకుండా ఇనుము సిమెంట్ కాంట్రాక్టర్ల పనిగా మార్చి నిర్వీర్యం చేశాడు. కేసీఆర్ కూలీల డబ్బులు ప్రభుత్వ కార్యకలాపాలకు ఉపయోగించడం దారుణమైన విషయమని, ఈ స్థితిలో కూలీలందరినీ పోరాటం మార్గం వైపు మళ్ళించి, పథకం ఉద్దేశ్యాన్ని కాపాడుతామని' ప్రజా పోరాట సమితి (పీఆర్పీఎస్ ) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి అన్నారు. శనివారం చిట్యాల మండలం లోని నేరడ గ్రామంలోని వ్యవసాయ భూముల రోడ్లకు ఇరువైపుల మట్టి త్రవ్వి బాటలు వేసే పనిచోట కూలీలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ళ యాదయ్య, జట్ట శ్రీకాంత్, కందికంటి సురేష్, వడ్డగాని యాదయ్య, చిర్రబోయిన మాధవి, పెరిక యాదయ్య, బెల్లపు అశోక్, ఉయ్యాల నరేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



భువనగిరి, ఏప్రిల్ 8 (మనం న్యూస్): తెలంగాణ పర్యటనలో భాగంగా హైదరాబాద్ విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో ప్యాకేజీల వ్యవస్థ, పేపర్ లీకేజీలపై పీఎం మాట్లాడాలని లేని పక్షంలో పర్యటనను అడ్డుకుంటాం అని యూత్ కాంగ్రెస్ శివసేనారెడ్డి పిలుపు మేరకు శనివారం ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు భయపడేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, వనగంటి వెంకటేశ్ యాదవ్, బండారి సాయి, వట్టి పెల్లి అజయ్, బండారి నవీన్, బండారి భార్గవ్, బండారి మనోజ్, రాగిరు అఖిల్, అరెస్టు చేయడం జరిగింది.

## అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం



భువనగిరి, ఏప్రిల్ 8 (మనం న్యూస్): భువనగిరి పట్టణంలోని 17వ వార్డులో నవత ట్రాన్స్పోర్ట్ ప్రక్కన వీధిలో కొల్లోజు వజ్రమ్మ అనారోగ్య కారణాలచే పరమపదించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ వజ్రమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, మనోధైర్యం తెలియజేయడం జరిగింది. మృతురాలి అంత్యక్రియల నిమిత్తం తన ఆర్థిక సహాయం 5,000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17వ వార్డు బి ఆర్ ఎస్ నాయకులు చెన్న మహేష్, వార్డ్ అధ్యక్షులు గాదె శ్రీనివాస్, గోపాల్, దాసోజు విశ్వరూప తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సభ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి



చిలుకూరు, ఏప్రిల్ 8 (మనం న్యూస్): సూర్యాపేట జిల్లా, చిలుకూరు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహా విష్కరణకు మండలం నుండి జన సమీకరణ చేయడానికి సన్నాహక సమావేశం శనివారం జరిగింది. చిలుకూరు మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మోలుగురి నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండలంలోని వివిధ హోదాలో ఉన్న నాయకులు మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో జరగని కనివిని ఎరగని రీతిలో అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహం హైదరాబాదులో ఏర్పాటు చేసి ఏప్రిల్ 14న ఆవిష్కరణకు రాష్ట్ర నలుమూలాల నుంచి భారీ ఎత్తున, మన మండలం నుంచి సుమారుగా 50 నుంచి 100 మందిని తరలించాలని, ఆ మధురమైన ఘట్టాన్ని ప్రతి ఒక్కరు వీక్షించాలని, కెసిఆర్ గారు పరిపాలనలో దళితులకు అత్యున్నతమైన స్థానాన్ని ఇచ్చి గౌరవించిన సీఎం గారికి కృతజ్ఞతలు తెలియజేయవలసిన అవసరం ఉందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అదేవిధంగా అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొండ సైదయ్య, మాజీ జడ్పిటిసి బట్టు శివాజీ రాథోడ్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి నర్సయ్య, మండల రైతు సమన్వయ అధ్యక్షులు దొడ్డ సురేష్, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి వీరబాబు,మాతంగి మురళి, నెమ్మది కుటుంబరావు, నెమ్మది రవి, మంద రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న డా. శివప్రసాద్

- గుండె సంబంధ పేషెంట్‌కు రూ. 10వేల ఆర్థికసాయం



హుజూర్‌నగర్, ఏప్రిల్ 8, మనం న్యూస్: పట్టణానికి చెందిన చక్రాల బొబ్బేష్ ప్రియాంక దంపతుల కుమార్తె మహంతి జన్మించిన 3నెలలకే గుండెకు రక్తప్రసర్న లోపంతో అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న శ్రీ వెంకటేశ్వర హస్పటల్ మేనేజ్‌మెంట్ డా. రావూరు శివప్రసాద్ తక్షణమే స్పందించి వైద్యఖర్చులకు అవసరమగు రూ. 10వేల రూపాయలను కుటుంబసభ్యులకు అందజేశారు. నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం చేయడం పట్ల మహంతి తల్లిదండ్రులు నర్సింహరావు, అంజి, చారిలు హర్షం వ్యక్తం చేశారు.

## సొంతగూటికి చేరిన శీలం వెంకటేశ్వర్లు



త్రిపురారం, ఏప్రిల్ 8 (మనం న్యూస్): త్రిపురారం మండలం, చెన్నాయి పాలెం గ్రామానికి చెందిన శీలం వెంకటేశ్వర్లు గారు బీఆర్ఎస్ పార్టీలో చురుకుగా పనిచేస్తూ ఉండడం చూసి ఓర్వలేక చెన్నాయి పాలెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ప్రలోభాలకు గురిచేసి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం జరిగింది. చెన్నాయి పాలెం గ్రామ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమైతుందని చెప్పడంతో ఏవి పాలో, ఏవి నీల్లో అని తెలుసుకొని ఈ రోజు హాలియా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ గార్ల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరి గులాబీ కండువా కప్పుకోవడం జరిగింది. ఎమ్మెల్యే గారు శీలం వెంకటేశ్వర్లు గారిని అభినందించి చెన్నాయి పాలెం బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గా పదవి బాధ్యతలు అప్పగించి, సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ లు మర్ల చంద్రారెడ్డి, జవాజి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులుబహునూతుల నరేందర్, కురాకుల వెంకటేశ్వర్లు,రవి నాయక్,పిడిగం నాగయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ కామెర్ల జానయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి, ఏసిఎస్ డైరెక్టర్ నూనె చేన్నాలు, సురభి రాంబాబు, త్రిపు రారం మండల ప్రధాన కార్యదర్శి పామోజీ వెంకటాచారి, బీఆర్ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి రాయనబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, కొనకంచి చంద్రమోహన్, సుండి శ్రీనివాస్, దోమలపల్లి చిన్న బిక్షం, సిద్ధాంతం కృష్ణ, మహిళా కార్యదర్శి చెవుల వినోద, కొనకంచి భవాని, నూనె శ్రీనివాస్, చెవుల శ్రీనివాస్, గుడిపాటి నాగయ్య, సోమయ్య, కిలారి సాంబయ్య,లక్ష్మీనారాయణ,చింతల వెంకటయ్య, దోరేపల్లి వెంకన్న,కాట్నం నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల వికాసంపై అవగాహన సదస్సు

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 8 (మనం న్యూస్): మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు ఆ సమావేశంలో ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు ఆదివారంలో పనిచేస్తున్న స్పోక్ పర్సన్ శంకరాచారి, అనిల్ కుమార్ లు పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల మానసిక వికాసం పై పిల్లల పెంపకం పై విద్యార్థుల చదువు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భాస్కరాచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పూలే జయంతి ఉత్సవాల రాష్ట్ర కమిటీ సభ్యులకు సన్మానం



భువనగిరి, ఏప్రిల్ 8 (మనం న్యూస్): సంఘ సంస్కర్త, సామాజిక ఉద్యమ నాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య కోరారు. శనివారం స్థానిక ఎస్వీ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కు చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు, విద్యార్థి సంఘ నాయకులు, విద్యావంతుడు మిర్యాల శ్రీనివాస్ కు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల రాష్ట్ర కమిటీ లో కన్వీనర్ గా అవకాశం రావడం అభినందనీయమన్నారు. అలాగే రాజాపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన జూకంటి ప్రవీణ్ కుమార్ కు ఉత్సవ కమిటీలో కో- ఆర్డినేటర్ గా అవకాశం రావడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు.ఈ సందర్భంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో మిర్యాల శ్రీనివాస్, జూకంటి ప్రవీణ్ కుమార్ లను పూలమాలలతో, శాలువా తో ఘణంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ మాటూరి అశోక్, కో- కన్వీనర్ లు కొడారి వెంకటేష్, రావుల రాజు,ఏశాల అశోక్, పిట్టల బాలరాజు, కొత్త నర్సింహ స్వామి, కొత్త బాలరాజు బీసీ సంఘాల, పార్టీల నాయకులు బెండె శ్రీకాంత్, చల్లగురుగుల రఘుబాబు, నక్కల చిరంజీవి, గుండెబోయిన సురేష్, వల్లపు ప్రవీణ్, వనం రాజు,నల్లమాస రాజు, చిన్నం కృష్ణ, సాదు ఉమా మహేశ్వర్, నీలం నర్సింహ, పులి వెంకటేష్, ఎండీ కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి

- నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్ మండవ వెంకటేశ్వర్లు



హుజూర్‌నగర్, ఏప్రిల్ 8, మనం న్యూస్: హుజూర్‌నగర్ నియోజకవర్గంలో టీడీపీకి పూర్వవైభవం తెచ్చి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్ మండవ వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం టీడీపీ నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్ మండవ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వ హయంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు రాజకీయ పదవులు, అన్ని వర్గాల ప్రజలకు అవసరమగు మౌలిక సంక్షేమ పథకాలు అందాయన్నారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదారాబాద్ నేడు దేశానికి 2వ రాజధానిగా పిలవబడుతుందంటే మాజీ సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలన విధానాలే కారణ మన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో అధికమొత్తంలో సభ్యత్వాలు చేయించి పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా టీడీపీ నాయకులు నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్‌గా ఎన్నికైన మండవ వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ముఖ్యనాయకులు కొమ్మగాని వెంకటేశ్వర్లు, కేసరి నాగయ్య, మాలోత్ నాగునాయక్, శీతల రోషపతి, ఇంజమూరి వెంకటయ్య, నేలపట్ల అంజయ్య, తిరుమలగిరి గోవిందు, పొదిల్ల అమరయ్య, మీసాల సైదులు, గుండు వెంకటేశ్వర్లు, సతీష్, మస్తాన్, వంశీ, కనకరత్నం, వెంక టేశ్వర్లు, రామారావు, కోటిరెడ్డి, గోపి, బ్రహ్మయ్య, నర్సింహరావు, నాగరాజు, జాను, రామానుంజ, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ బహిరంగ సభకు తరలివెళ్ళిన బీజేపీ నాయకులు



త్రిపురారం, ఏప్రిల్ 8 (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ త్రిపురారం మండలం ఛలో పరేడ్ గ్రౌండ్ ఈరోజు మన ప్రియతమ నేత మన దేశ ప్రధాని గారు హైద్రాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేస్తున్న సందర్భంగా గౌరవనీయులు శ్రీ నరేంద్ర మోడీ గారి బహిరంగ సభకు మండల అధ్యక్షుడు నర్సింగ్ యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో బయలు దేరిన త్రిపురారం మండల అధ్యక్షులు నర్సింగ్ యాదగిరి గౌడ్, ప్రధాన కార్యదర్శి మేదరి సైదులు, నాయకులు, కార్యకర్తలు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవకమిటీ వైస్ చైర్మన్‌గా పల్లగొర్ల మోదీరాందేవ్



భువనగిరి, ఏప్రిల్ 8 (మనం న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గా పల్లగొర్ల మోదీరాందేవ్ ను నియమిస్తూ శుక్రవారం జీవో జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మహనీయుని కమిటీలో చోటుదక్కడం అదృష్టంగా భావిస్తున్నానని, 15 సంవత్సరాలుగా విద్యార్థుల కోసం తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసినందుకుగాను గుర్తించి వైస్ చైర్మన్‌గా బాధ్యతలు ఇచ్చిన ప్రభుత్వానికి, ఎంపీ ఆర్ కృష్ణన్నకు, బీసీ శాఖ మంత్రి గంగుల కమలాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే బీసీ భవన్ లో ఎంపీ ఆర్ కృష్ణయ్య చైర్మన్, వైస్ చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో బీసీ ఫ్రంట్ చైర్మన్ గోరిగేమలేష్ యాదవ్, బీసీ సంఘం కన్వీనర్ లాల్ కృష్ణ, పూలే కమిటీ చైర్మన్ బీసీ విద్యార్థి సంఘం విద్యార్థిసంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లాపెల్లి అంజి, బీసీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ల సతీష్, శ్రీకాంత్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలతో దిష్టిబొమ్మలు తగలబెట్టించడం సరైన పద్ధతి కాదు

● కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు దేసెట్టి భూమేష్



మల్లాపూర్, ఏప్రిల్ 8, (మనం న్యూస్): తప్పు చేసిన వారు శిక్ష అనుభవిస్తారు పిల్లలతో దిష్టి బొమ్మలు తగలబెట్టించడం సరైన పద్ధతి కాదని కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు దేసెట్టి భూమేష్ అన్నారు. శనివారం రాఘవపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పేపర్ లీక్ విషయంలో బండి సంజయ్‌ని అక్రమంగా అరెస్టు చేసి రజాకార్ల పాలన నడిపిస్తున్న ప్రభుత్వ వైఖరి ఇక సాగదన్నారు. మండలంలోని రాఘవపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పదవ తరగతి చదివే పిల్లలతో దిష్టిబొమ్మలు తగలబెట్టించడం ఎంతవరకు సమంజసం అన్నారు. పిల్లల జీవితాలతో ఆడుకోవడం సరైన పద్ధతి కాదని హితవు చేశారు. ఏవైనా ఉంటే చట్టాలు చూసుకుంటాయని తప్పు చేసిన వారు తప్పక శిక్షలు అనుభవిస్తారని దాని గురించి బండి సంజయ్ పై ఆరోపణలు తెచ్చి పిల్లల జీవితాలతో ఆడుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునావృతం కాకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులను హెచ్చరిస్తున్నా మన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆరే రాజేందర్, మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి దేశెట్టి కిరణ్, అధికార ప్రతినిధి సూది దేవేందర్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అత్తి లక్ష్మణ్ తదితరులున్నారు.

## కాట్నపల్లిలో సినిమా సందడి



సుల్తానాబాద్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామంలో శనివారం సినిమా సందడీ కోలహలంగా ప్రారంభం అయ్యింది. కాట్నపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఎం6 ట్యూన్ నిర్మాణ సారథ్యంలో మీనుకుల మోహన్ నిర్మిస్తున్న సురేష్ దర్శకత్వంలో అల్లాహ్ అల్లా ఫేమ్ టోనీ హీరోగా నటిస్తున్న ప్రైవేట్ ఆల్బం షూటింగ్ కోలాహలంగా ప్రారంభం కాగా గ్రామంలోని వివిధ ప్రదేశాలలో సాయంత్రం 7గంటల వరకు షూటింగ్ కార్యక్రమాలు ఉంటాయని దర్శకుడు మీడియాకు వివరించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొరపల్లి మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు తాళ్లపల్లి మనోజ్‌గౌడ్, ఎంపీటీసీ పొన్నాల అనిత అంజయ్య, ఉప సర్పంచ్ శేఖర్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్ తిరుపతిరెడ్డి,పొన్నాల సతీష్, ఒగుల అంజయ్య, గ్రామ ప్రజలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మృతడి కుటుంబానికి ఆర్థిక సాయం



కోనరావుపేట, ఏప్రిల్ 8, మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం జై సేవాలాల్ భూక్యారెడ్డి తండా గ్రామంలో ఇటీవలే అటవీ ప్రాంతంలో విద్యుత్ ఘాతానికి గురై అకాల మరణం చెందిన భూక్య కిషోర్ కుటుంబానికి గ్రామంలోని ఉద్యోగులు ,ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అండగా నిలిచి తమ వంతుగా ఒక క్వింటల్ బియ్యాన్ని, 60 వేల నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. మృతుడు భూక్యా కిషోర్ ఇద్దరు కుమార్తెలపై అట్టి రూపాయలను బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయవలసిందిగా గ్రామ సర్పంచ్ ప్రమీల తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో లంబాడీల ఐక్యవేదిక జిల్లా నాయకులు బానోత్ నరేష్ కుమార్,ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు భీమ్లా నాయక్, ప్రధాన అధికారి హర్జ్య నాయక్,మరియు ఉద్యోగులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 15న గోవింద మాల మండల దీక్ష



వీణవంక, ఏప్రిల్ 8, (మనం న్యూస్): మండలంలోని మామిడాల పలి గ్రామంలోని శ్రీ పద్మావతి శ్రీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నందు 15వ తేది (శనివారం)న గోవింద మాల మండల దీక్ష స్వీకరణ ఉందని ఆసక్తిగల భక్తులు ఉదయం ఆలయానికి వచ్చేసి గోవిందమాల దీక్ష తీసుకొని కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ అర్చకులు సంతోష్‌చార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నరసింహాచార్యులు, శ్రీనివాస స్వామి, ఆలయకమిటీ వైస్ చైర్మన్ గాదె రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోదీ మా దేవుడు

● ప్లకార్డ్ ప్రదర్శించిన కరీంనగర్ బీజేపీ నాయకులు




కరీంనగర్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): శనివారంహైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన భారత ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు తరలి వెళ్లిన కరీంనగర్ బిజెపి నాయకులు కటకం లోకేష్ , నాగ సముద్రం ప్రవీణ్, అనిల్, ఉప్పర్ పల్లి శ్రీనివాస్, సురేష్ ,రమణారెడ్డి, అఖిల్ లు సభలో మోది మా దేవుడు అనే ప్లకార్డ్ ప్రదర్శించారు. సభా ప్రాంగణం లోప్రధాని మోడీ ఎదురుగా ప్లకార్డ్ ప్రదర్శించిమోడీ దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేశారు.

# చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్



వీణవంక, ఏప్రిల్ 8, (మనం న్యూస్): మండలంలోని ఘన్ముక్ల, మల్లన్నపల్లి, బ్రాహ్మణపల్లి, రెడ్డిపల్లి, బొంతుపల్లి, గంగారం గ్రామాలలోని లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం ద్వారా మంజూరైన కళ్యాణలక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం '' ఇంటింటికి పాడి కౌశిక్ అన్న '' పేరుతో శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి చెక్కులను పంపణీ చేశారు. అలాగే న్యాలపోచమ్మ కు ఐదు లక్షల రూపాయల రైతు భీమా ప్రొసిడింగ్ కాపి ని అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని పథకాలను మన రాష్ట్రంలో అమలు చేయడం జరుగు తుందని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం కెసీఆర్‌కు అండగా నిల బడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, జడ్పిటిసి వనమాల సాదవరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవ రెడ్డి, సర్పంచులు జున్నూతుల సునీత మల్లారెడ్డి, చదువు లక్ష్మి మహేందర్‌రెడ్డి, కోమల్‌రెడ్డి, నర్సయ్య, ఎంపిటిసిలు లక్ష్మిభూమయ్య, స్వరూప, పిఏసిఎస్ డైరెక్టర్లు కట్కూరి మదుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చదువు జితేందర్‌రెడ్డి, ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, గాజుల దావీద్, జున్నూతుల జనార్ధన్‌రెడ్డి, గంగాడి తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

# ఇందుర్తిలో బ్రహ్మంగారి చరిత్ర



చిగురుమామిడి, ఏప్రిల్ 8, (మనం న్యూస్): చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన గ్రామ కళాకారులచే ప్రదర్శింపబడుతుంది రెండు రోజులుగా జరిగే ఈ కార్యక్రమానికి మొదటి రోజు గ్రామ సర్పంచ్ అందె స్వరూప స్వామి కరీంనగర్ జిల్లా కళాకారుల కమిటీ అధ్యక్షులు వంగ సుధాకర్, కోశాధికారి బొల్లా కొమురయ్య ,మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ లు హాజరయ్యారు. ఎలాంటి లాభా పేక్ష లేకుండా సమాజ హితం కోసం పాటుపడు తున్న కళాకారులను అభినందిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క కళాకారునికి జిల్లా కమిటీ పక్షాన అధ్యక్షుడు వంగ సుధాకర్ ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అందే స్వామి, ఉప సర్పంచ్ తోట సతీష్, లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గాదె రఘునాథరెడ్డి రైతు సంఘం అధ్యక్షులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి,అందే చిన్న స్వామి వార్డు సభ్యులు చెల్పూరి విష్ణుమాచారి, డాక్టర్ రాజేందర్ జిల్లా మరియు మండల బాధ్యులు చందబోయిన పరశు రాములు, గట్టు మొగిలి, బింగి లక్ష్మీనారాయణ కుతాడి కొమురయ్య, సోన్నాయిల భరత్, కల్వాల చంద్రారెడ్డి, అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, సంపత్, అంజయ్య, రాములు, కొమురయ్య, రాజయ్య, తిరుపతి, రవీందర్, కుమారస్వామి, చంద్రయ్య, రమేష్, శ్రీనివాస్, రాజు, శంకర్, పోచయ్య, కిష్టయ్య, సంపత్, తదితరుల తోపాటు కరీంనగర్, మన్నంపెల్లి గాగిరెడ్డిపల్లి, సుందరగిరి, కొండాపూర్, ఓబులాపూర్, చిగురుమామిడి, నారాయణపూర్ , గొట్లమిట్ట, లంబాడిపల్లి తదితర గ్రామాల కళాకారులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ వైద్యశాలని సందర్శించిన డీఎంహెచ్ఓ



హుజురాబాద్, ఏప్రిల్ 8, (మనం న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సాజిదా అతహరి హుజురాబాద్ ప్రాంతీయ వైద్యశాలని సందర్శించారు. గర్భిణులు, బాలింత స్త్రీల క్లినిక్‌ను సందర్శించి గర్భిణీ స్త్రీలు, గైనకాలజిస్ట్ లతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు మరియు బాలింత స్త్రీలకు అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. అనంతరం లేబర్ రూమ్‌ను, గర్భిణీ స్త్రీల వార్డును,చిన్నపిల్లల క్లినిక్‌ను సందర్శించారు. వైద్యశాలకు ప్రతిరోజు ఎందరో గర్భిణీ స్త్రీలు వస్తున్నారని వారికి అందుతున్న సేవల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతి గర్భిణీ స్త్రీ కూడా సాధారణ ప్రసవం జరిగేలా ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు చూడాలని కోరారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు, ఆర్ఎంవోలు డాక్టర్ సుధాకర్ రావు, డాక్టర్ నారాయణరెడ్డి ,డివిజన్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్‌లు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తులచే కాలువ షెట్టర్ ధ్వంసం



వీణవంక, ఏప్రిల్ 8, (మనం న్యూస్): మండలంలోని కిష్టంపేట గ్రామం నుండి దేశాయిపల్లి, కోర్కల్, నరసింహులపల్లి గ్రామాల వైపు వెళ్లే 9 ఎల్ఎల్ కాలువ షెట్టర్‌ను గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని కాలువ పరివాహక ప్రాంత రైతులు తెలిపారు. పోలీసులు వెంటనే షెట్టర్ ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని, కాలువ అధికారులు ధ్వంసం అయిన షెట్టర్ స్థానంలో మరొక షెట్టర్ ఏర్పాటు చేసి నీటి వృధాను అరికట్టాలని వారు కోరారు.

## మోడీ సభకు బయలుదేరిన బీజేపీ శ్రేణులు



కరీంనగర్, ఏప్రిల్ 8, (మనం న్యూస్): శనివారం రోజున పెరేడ్ గ్రౌండ్ హైదరాబాదులో జరిగిన ప్రధాని మోడీ బిజెపి భారీ బహిరంగ సభలో నగర బిజెపి పశ్చిమ జోన్ నుండి సుమారు 200 మంది పాల్గొన్నారని జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి తెలిపారు. దుద్దెడ టోల్‌గేట్ వద్దకరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , జోన్ నాయకులు ఎడమ సత్యనారాయణరెడ్డి, చిత్తారెడ్డి లక్ష్మణ్ రావు, కరప్రభాకర్ రెడ్డి, ఈ రెడ్డి తిరుమలరెడ్డి, గోలి సత్యనారాయణ రెడ్డి, ఎం లక్ష్మీరాజౌ, గోదారి నరేష్, దుర్గం ఆంజనేయులు లు పశ్చిమ జోన్ బిజెపి నాయకులకు స్వాగతం పలికారు.

## ఇఫ్తార్ విందు...



వీణవంక, ఏప్రిల్ 8, (మనం న్యూస్): రంజాన్ మాసోత్సవము సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహ్మద్ సాహెబ్‌హుస్సేన్ శనివారం సాయంత్రం మండలంలోని వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు, ముస్లీం పరివారాలకు, పత్రికావిలేకరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా సాహెబ్‌హుస్సేన్ మాట్లాడుతూ పరమ పవిత్రమైన రంజాన్ మాసం లోచేసే దాన ధర్మాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు.

## ప్రధాని మోడీ బహిరంగ సభకు తరలిన కరీంనగర్ బీజేపీ శ్రేణులు

● జెండా ఊపి ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



కరీంనగర్, ఏప్రిల్ 8, (మనం న్యూస్): హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన భారత ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు కరీంనగర్ బిజెపి శ్రేణులు తరలి వెళ్లారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి శనివారం ఉదయం తిమ్మాపూర్ మండలం రేణికుంట ప్రాంతంలో వాహనశ్రేణిని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టబోయే 11 వేల అభివృద్ధి పనులకు ప్రధానమంత్రి మోడీ శంకుస్థాపన చేయడం హర్షణీయం అన్నారు.బిజెపి మోది ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కి కట్టుబడి ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు . రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వానికి రాజకీయాల మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని అందుకే ప్రధాని మోడీ తెలంగాణలో చేసే అభివృద్ధి పనుల కార్యక్రమాలకు దూరంగా ఉంటుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ క్లోం వాసుదేవ రెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ జిల్లా ఆఫీస్ సెక్రెటరీ మాడుగుల ప్రవీణ్, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, పెరుక శ్రవణ్, ముత్యాల జగన్ రెడ్డి బండ రమణారెడ్డి, కార్పొరేటర్లు కచ్చు రవి, కొలగాని శ్రీనివాస్, కాసర్ల ఆనంద్, తిమ్మాపూర్ మండలాధ్యక్షుడు సుగుర్తి జగన్, దొడ్డేల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి డిపో మేనేజర్‌గా వేదవతి



మెట్ పల్లి, ఏప్రిల్ 8, (మనం న్యూస్): గత కొంతకాలంగా మెట్ పల్లి బస్ డిపో మేనేజర్ లేక ఇన్చార్జి మేనేజర్లతో నెట్టుకొస్తున్న తరుణంలో ఎట్టకేలకు పర్మినెంట్ మేనేజర్‌గా శ్రీమతి జి వేదవ తిగురువారం విధుల్లో చేరానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగాశనివారం ఆమె మాట్లాడుతూ హైదరాబాదులోని దిల్‌షుక్ నగర్ డిపో నుండి పదోన్నతి పై వచ్చినట్లు ఆమె తెలిపారు. ఇంతవరకు కోరుట్లఇంచార్జీ డిపో మేనేజర్ వ్యవహరించారని ఇకనుండి తను డిపో అధికారుల కార్మికుల సహకారంతో డిపో అభివృద్ధిలో నడిపించేలా కృషి చేస్తానన్నారు .

## ఉచిత సంతాన సాఫల్య వైద్యశిబిరం



పెద్దపల్లి, ఏప్రిల్ 8, (మనం ప్రతినిధి): రేఖాసాగర్ ఐవీఎఫ్ మరియు రిసర్చ్ సెంటర్ కరీంనగర్ వారి సౌజన్యంతో ఆదివారం పట్టణంలో ఉచితసంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ప్రతినిథులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పోలిస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రీకృష్ణ ఆసుపత్రిలో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు కరీంనగర్ రేఖాసాగర్ ఐవీఎఫ్ మరియు రీసర్చ్ సెంటర్ వైద్యనిపుణులు, ఐవీఎఫ్ స్పెషలిస్టు డాక్టర్ రేఖారాణి, గైనాకాలజిస్ట్ స్పెషలిస్టు డాక్టర్ ఎన్ భవ్యలు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉచిత రిజిస్ట్రేషన్, ఉచిత ఓపి కన్సల్టేషన్ మరియు ఉచిత కౌన్సిలింగ్ నిర్వహించే ఈక్యాంపులో పెద్దపల్లి మండలంలోని పిల్లలు లేని దంపతులు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ ప్రతినిథులు తెలిపారు. పూర్తి వివరాలకోరకు 9490704277, 7416405277గల నెంబర్లకు పోన్ చేసి సంప్రదించాలని వారు కోరారు.

# కరీంనగర్ పెద్దపల్లి

## హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

● యూనియన్ జిల్లా కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్



సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 8, (మనం న్యూస్): హమాలీ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. బివైనగర్ లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ హాజరయ్యారు .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి లు మాట్లాడుతూ హమాలీ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ఐకెపి సెంటర్లలో పనిచేస్తున్న అమాలీ కార్మికులకు క్వింటాలకు 50 రూపాయల కూలీ ప్రభుత్వమే నిర్ణయించి రైతుల నుండి కాకుండా ప్రభుత్వమే నేరుగా చెల్లించాలని కోరారు. హమాలీ కార్మికులకు పెన్షన్ సౌకర్యం, ఇన్సూరెన్స్, గుర్తింపు కార్డులు అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ వారం రోజుల్లోగా హామాలి కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే కార్మికులందరూ కూడా పనుల బంద్‌కు పిలుపునిస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు గొర్రె మల్లేశం, ఆనుముల రవి, సింగిరెడ్డి శంకర్, పిట్టల శ్రీనివాస్, శాస్త్రిబోయిన లింగం, సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పర్లపల్లి నియామకం



కరీంనగర్, ఏప్రిల్ 8, (మనం న్యూస్): తెలుగునాడు విద్యార్థి సమాఖ్య(టీ ఎన్ ఎస్ ఎఫ్) తెలంగాణ రాష్ట్రశాఖ అధ్యక్షునిగా పర్లపల్లి రవీందర్ రెండవసారి నియామకమయ్యారు.ఈ మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు.హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన పర్లపల్లి రవీందర్ టీఎన్ఎస్ఎఫ్‌లో వివిధ హోదాల్లో విద్యార్థులు, విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారు.టీ ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా నియామకం తర్వాత సమస్యలపై అనేక పోరాటాలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా రెండోసారి అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు, అందుకు సహకరించిన పార్టీ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, నన్నూరి నర్సిరెడ్డి, కాట్రగడ్డ ప్రసూన, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు వంచ శ్రీనివాస్ రెడ్డి లకు రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో డాక్టర్ సాజిదా అతహరి



జమ్మికుంట, ఏప్రిల్ 8, (మనం న్యూస్): జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాజిదా అతారి తన బృందంతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని ప్రసవాల సంఖ్య పెంచాలని ఆసుపత్రి సూపరిండెంట్‌ను ఆదేశించారు. అలాగే వ్యాధి నిరోధక టీకాలు సమయానికి వేయాలని అశ్రద్ధ చేయకూడదని సూచించారు.కంటి వెలుగు శిబిరాలను 18 సంవత్సరాలు పై బడిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు, సూపరిండెంట్ డాక్టర్ రమేష్, వైద్యాధికారులు, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ ఎడ్యుకేటర్ అశోక్ కుమార్,సీసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఖబ్రస్తాన్‌ను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ఏప్రిల్ 8, (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఖబ్రస్తాన్‌ను శనివారం మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు సందర్శించారు. ఖబ్రస్తాన్ లో ముస్లిం పెద్దల సమాదుల మధ్యలో ఏపుగా పెరిగిన చెట్ల పొదలను తొలగించి వచ్చి పోయే వారికి ఇబ్బంది లేకుండా చేస్తామని ముస్లిం పెద్దలకు హామీ ఇచ్చారు. అనంతరం 14న డా' బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల బాబా సాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ జయంతి ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరిశీలించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిశీలించారు. డ్రైనేజీ సమస్య ఉందని స్థానిక కౌన్సిలర్ రవీందర్ తెలుపగా సమస్యను పరిశీలించి సమస్య అతి త్వరగా పరిష్కరిస్తామని స్థానిక కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ కి వార్డు ప్రజలకు మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాతకాల రమేష్ పొనగంటి సారంగం, అఇఖి చైర్మన్ పోనగంటి సంపత్ మేడిపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## సీపీఐ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దహనం



సిరిసిల్లటౌన్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను నిరసిస్తూ శనివారం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సిపిఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా తెలంగాణ పర్యటనకు రావడం సిగ్గుచేటు అని రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన నరేంద్ర మోడీ అటు పార్లమెంటులోనూ ఇటు ప్రజల్లోనూ అనేక అబద్ధాలు మాట్లాడుతున్నాడని అన్నారు. గతంలో తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణిని ప్రైవేటుపరం చేయనని చెప్పి ఇప్పుడు సింగరేణి బొగ్గు బావులుఅన్నింటిని ప్రైవేటు చేయడానికి పూనుకున్నాడని ఇది అత్యంత దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని గ్యాస్ డీజిల్, పెట్రోల్ ధరలు సామాన్య మానవుడికి అందుబాటులో లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేనిచో భవిష్యత్తులో రానున్న ఎన్నికలలో అసెంబ్లీ సీట్లు కూడా దక్కవని గుంటి వేణు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పంతం రవి, కడారి రాములు, మంచకట్ల రమేష్, సామల మల్లేశం, అధ్య వేణు ,సామ నాగరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, సరిత ,చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

- విశ్వశాంతిలో చిత్రలేఖన, వ్యాసరచన పోటీలు




సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 8, (మనం న్యూస్): అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని శనివారం విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సత్తుపల్లి ఫైర్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని ఆ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు , వివిధ వర్గాల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. అగ్నిమాపక యంత్రాలు, ఫైరు బుల్లెట్లు, ఫైర్ పరికరాలతో అవగాహన కల్పించడంతోపాటు విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో విజేతలైన వారికి చంద్రశేఖర్ రెడ్డి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు ,సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల నిరసన దీక్షను జయప్రదం చేయండి



తిరుమలగిరి, ఏప్రిల్ 8, (మనం న్యూస్): ప్రభుత్వ పెన్షనర్ల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే నిరసన దీక్షను జయప్రదం చేయాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి మండలశాఖ అధ్యక్షులు జి. సుదర్శన్‌రావు, కార్యదర్శి బి. నర్సయ్య కోరారు.శనివారం ఆసంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యాన్ని అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలలో పెంచనర్లకు ఉచితంగా అందించాలని పెండింగ్‌లో ఉన్న మూడు డిఆర్‌లు వెంటనే మంజూరు చేయాలని ప్రతి నెల మొదటి తేదినే పెన్షన్లు ఖాతాలో వేయాలని పెన్షన్ కమ్యూటేషన్ 15 నుండి 12సంలకు తగ్గించాలని ఆడిషనల్ క్వాంటం 65 సంవత్సరములకు వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ మందడి పద్మారెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ మద్దురి రాములు, ఉపాధ్యక్షులు వంగాల నర్సయ్య, జిల్లా కౌన్సలర్లు కాకి వెంకట్‌రెడ్డి, కందుకూరి కృష్ణమాచారి, ప్రచార కార్యదర్శి జయపాల్‌రెడ్డి, ఎం. వెంకటయ్య, దామోదరచారి, రాంరెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ సేఫ్టీ-అవగాహనపై చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు




మధిర, ఏప్రిల్ 8 (మనం న్యూస్): 2023 ఏప్రిల్ 14 నుంచి 20 వరకు జరగనున్న 'ఫైర్ వారోత్సవాలను' పురస్కరించుకొని మధిర మండలంలోని మాటూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఫైర్ సేఫ్టీ – అవగాహన పై చిత్రలేఖనం వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయికృష్ణమాచార్యులు తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి మధిర ఫైర్ ఆఫీసర్ యర్రగుంట వెంకటేశ్వరరావు చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో కంటే భిన్నంగా ప్రస్తుత ఫైర్ ఉద్యోగులు అగ్ని, జల, రోడ్ ప్రమాదాల సందర్భంగా ప్రజలకు సేవలు అందించడానికి ఉంటు న్నారని, అందరూ దీనిని సద్వినియోగపరుచుకుని అవసరమైన సందర్భంలో ఫైర్ స్టేషన్ నెం. 101, 08749 274301, 8712699284 కు కాల్ చేసినట్లయితే సిబ్బంది తక్షణమే వచ్చి తగు సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఫైర్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీ-సేవ్ రెండవరోజు నిరసనలు

- బిశ్వాస్ కమిటీ ప్రకారం వెంటనే 1.91లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు రిలీజ్ చేయాలి
- తుంపాల కృష్ణమోహన్
- వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ టి-సేవ్‌లో బాగంగా ధర్నా చౌక్ వద్ద రిలే నిరాహారదీక్ష
- నిమ్మరసం ఇచ్చి విరమింపచేసిన జిల్లేపల్లి సైదులు




ఖమ్మం, ఏప్రిల్ 8, (మనం బ్యూరో): వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇంఛార్జి తుంపాల కృష్ణమోహన్ అధ్యర్యం లో నిరుద్యోగులు, విద్యార్థుల పట్ల బీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం చూపుతున్న కక్షపూరిత వైఖరి పట్ల వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నిరసన కార్యక్రమాలలో బాగంగా ఈ రోజు ఖమ్మం కలెక్టేట్ ఎదుట ధర్నా చౌక్ వద్ద రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇంఛార్జి తుంపాల కృష్ణమోహన్ మాట్లాడుతూ నిరుద్యోగులు, విద్యార్థుల కోసం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల ఏర్పాటు చేసిన టి-సేవ్ (తెలంగాణ స్టూడెంట్స్ యాక్షన్ ఫర్ వేకెన్సీస్ అండ్ ఎంప్లాయిమెంట్) పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరురుగుతున్న టి-సేవ్ పిలుపును అందుకొని నిరుద్యోగులు విద్యార్థులు పాల్గొని బీఆర్ఎస్ రద్దు చేయాలని కోరుతూ ప్రదర్శన గా ముందుకు కదిలారు ఈ సందర్భంగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇంఛార్జి తుంపాల కృష్ణమోహన్ మాట్లాడుతూ టీఎస్‌పీఎస్‌సీ బోర్డును ప్రక్షాళన చేయాలి.

పేపర్లు బయటకు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారాన్ని సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రాల కుంభకోణంలో దోషులను కఠినంగా శిక్షించాలి పరీక్షలు తిరిగి నిర్వహించాలి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు నెలకు రూ.3016 నిరుద్యోగ భృతి చెల్లించాలి ఉద్యోగాలు రాని నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలి, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి పేద విద్యార్థులపై భారం పడకుండా పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించాలి చేయాలి యూనివర్సిటీలు, కాలేజీలు, స్కూళ్లలోని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి బీఆర్ఎస్ ప్రభుత్వం 2014 ఎన్నికల్లో ఇంటికో ఉద్యోగం ఇస్తా అని మాయమాటలు చెప్పిన కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెప్పాలి మరియు తెలంగాణ ఆశాజ్యోతి గా షర్మిల అక్క ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వం చూపుతున్న వివక్షా ను ఎండకడుతుంది అని మాట్లాడరు ఈ కార్యక్రమం లో మద్రి శ్రీనివాస్, గణపవరపు సురేష్, రావుల గంగరాజు, వెంకట లాలయ్య, అరుణ, లావణ్య రాజవర్ధనరెడ్డి, గంగరాజు, ఉదయకుమార్, ఎస్‌కె పాషా, ప్రవీణ్ రెడ్డి, సుధాకర్, సురేష్, అరుణ, లావణ్య, గడ్డం కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పరాయి పాలన వద్దు.. ఇంటి పాలన ముద్దు



జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 8 (మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని మిని పంక్షన్‌హాల్‌లో పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య అధ్యక్షతనజరిగిన పరాయి పాలన వద్దు....ఇంటి పాలన ముద్దు అనే కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంసీపీఐయు కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పరాయి పాలన వద్దు– మా ఇంటి పాలనే ముద్దు అని నిర్వహించిన పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి నియోజకవర్గంలోని 9మండలాల నుండి భారీగా కార్యకర్తలు నాయకులు హాజరైరిని తెలిపారు.గత 35 సంవత్సరాలుగా వలన పాలనలో అభివృద్ధికి నోచుకోక వలసవాదుల కబంధహస్తాల్లో పడి తల్లడిల్లుతున్న తుంగతుర్తిని ఇకనైనా బాగు చేసుకుందామన్నారు. నియోజకవర్గంలోని రేపు రాబోయే ఎన్నికల్లో స్థానికులకే టిక్కెట్ ఇవ్వలని అన్ని పార్టీలు కలిసి తీర్మాణం చేయడం జరిగిందన్నారు. ఒకవేళ లోకల్ వాళ్లకి టికెట్ ఇవ్వని పార్టీ ఏదైనా ఉంటే వాళ్ల టిక్కెట్ ఇచ్చిన వారికి లోకల్ వాళ్లకు ఏపార్టీ అయితే టికెట్ ఇస్తుందో ఆపార్టీకి బహిరంగంగా ప్రచారం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్, బీఎస్‌పీ నాయకులు దంలోఉ తిరుపతి, బీఎస్పీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బుడిగ మల్లేష్‌యాదవ్, ప్రియాంకర్, షేక్ నజీర్, నారబోయిన వెంకట్‌యాదవ్, కూరం లింగయ్య, ధనుంజయ్, వజ్జె చిన్న వీరయ్య, చెరుకు శైలేందర్, దడిపెల్లి వెంకట్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పోటీ చేసే విషయంపై పవన్ కళ్యాణ్ కసరత్తు చేస్తున్నారు

- జనసేన పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు వంగా లక్ష్మణ్‌గౌడ్



దమ్మపేట, ఏప్రిల్ 8 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు వంగా లక్ష్మణ్ గౌడ్ వ్యక్తిగత పనుల నిమిత్తం రాజమండ్రి వెళ్లివస్తూ తిరుగు ప్రయాణంలో దమ్మపేట మండల జనసేన పార్టీ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు ఇంటికి మధ్యాహ్నం విందుకు వచ్చారు సమాచారం అందుకున్న యువత ఒక్కసారిగా అక్కడికి చేరుకోవడంతో అక్కడ సందడి వాతావరణం ఏర్పడింది,అనంతరం కార్యకర్తలతో పార్టీ స్థితిగతులపై దాదాపు రెండు గంటలపాటు చర్చించారు తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసే విషయంపై పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తీవ్ర కసరత్తు చేస్తున్నట్టు ఆయన వివరించారు దానిలో భాగంగా ఇక్కడ జనసేన బలంగా ఉంది అని ఆంధ్ర సరిహద్దు కావటంతో పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పర్యటన ఎప్పుడైనా ఉండొచ్చు అనే లీకులు కూడా ఇచ్చారు,భవిష్యత్ లో ఇప్పుడున్న కార్యకర్తలే రేపటి నాయకులుగా మారతారు అంటూ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ వారిలో ఉత్సాహాన్ని నింపారు,వంగా లక్ష్మణ్ గౌడ్ తో ఫోటోలు దిగేందుకు యువత ఉత్సాహం చూపించటం తో అక్కడ వాతావరణం కోలాహలంగా మారింది,జై జనసేన జై జై జనసేన అంటూ యువత నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అబ్దుల్ రెహమాన్ నాగేంద్రబాబు నాయుడు జంగా చంద్రశేఖర్ గరికె రాంబాబు షణ్ముఖ ఎం సాయి ప్రకాష్ శీలం వెంకట్ బషీర్ కార్యకర్తల నాయకులు పాల్గొన్నారు.

## విభజన హామీలు నేరవేర్చని మోడీ రాష్ట్రానికి వచ్చే అర్హత లేదు




నడిగూడెం, ఏప్రిల్ 8, (మనం న్యూస్): రాష్ట్ర విభజన అమలు చేయని మోడి రాష్ట్రానికి వచ్చే అర్హత లేదని సీపీఎం మండల కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రానికి మోడి పర్యటనను వ్యతిరేకిస్తు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మోడి గో బ్యాక్ అని నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బెల్లకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి బొగ్గు గునులకు టెండర్లు పిలిచిన నరేంద్రమోడికి తెలంగాణలో అడుగుపెట్టే నైతిక హక్కు లేదని విమర్శించారు. ఈకార్యక్రమంలో సీపీఎం, ప్రజా సంగాల భాద్యులు మాజీ కోఆప్షన్ ఎస్‌కె. లతీఫ్‌బాబు, ఎస్‌కె మస్తాన్, శాఖ కార్యదర్శి ఆనంతుల కృష్ణయ్య, మల్లెపల్లి కళ్యాణ్, నవీన్, వినోద్, గోపాలకృష్ణ, ఆర్జున్, అభిమాన్యు, అబ్దుల్ జగన్, అశోక్, వినోద్, రాజశేఖర్, శ్రీను, సాంబయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్న దయానందం




జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 8, (మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మినర్సింహస్వామి దేవాలయంలో శనివారం తెలంగాణ అర్ధగణాంకశాఖ డైరెక్టర్ జి. దయానందం స్వామి వారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని ఆలవర్చుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డిప్యూటి డైరెక్టర్ డి. శివకుమార్, సూర్యాపేట ముఖ్య ప్రణాళిక అధికారి గూడ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డైరెక్టర్ రమణ, డిప్యూటి గణాంక అధికారి కిషన్, డిప్యూటి విజనల్ గణాంక అధికారి బి. లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 8, (మనం న్యూస్)( జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, కాసర్లపహాడ్, పర్సాయపల్లి, తుంగగూడెం, సీతారాంపురం, బొల్లంపల్లి, మరియు రామన్నగూడెం, కొత్తగూడెంలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ఆదివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1–00వరకు పీఎం వరకు అర్వపల్లి సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం కరెంట్‌కి అంతారయం ఏర్పడుతుందని ఏఈ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలందరు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

## ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు

జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 8, (మనం న్యూస్): తెలంగాణ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటరఫర్ నర్సస్‌వారు తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ కార్పోరేషన్ సహకారంతో ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఉచిత వసతి భోజన సుదుపాయం కలదని 18 సం.నుండి 35సం. వరకు యువతి యువకులు గొప్ప అకాశములు ఉపయోగించుకోవాలిని ప్రాజెక్ట్ డైరెక్టర్ సీహెచ్ సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ ఆనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించబడు తుందన్నారు. వివరాల కోసం 9848581100,9059902355, 9963616463 నెంబర్‌లను స్పందించగలరని తెలిపారు. చివరి తేది ఏప్రిల్ 15వరకు ఉంటుందని తెలిపారు.

# ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఇదేం గతి..?

- పగులుతున్న బండలు... ఊరుతున్న పై కప్పులు
- ఆందోళన చెందుతున్న బాలింతరాలు
- పట్టించుకోలేని స్థితిలో ఇంజనీరింగ్ అధికారులు
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న వైద్య సిబ్బంది







నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 8 (మనం న్యూస్): నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఆధునిక హక్కులతో గత 2012 సంవత్సరంలో నిర్మాణం చేపట్టిన విషయం తెలిసిందే. ఏకంగా 7 అంతస్థుల భవనంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంసీఐ(మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) నిబంధనలకు అనుగుణంగా భవన నిర్మాణం జరిగింది. అనాతి కాలంలోనే భవనంలోని గదులలో పగిలిన బండలు, ఉరుతున్న పిచ్చులు, పై కప్పులు వంటి సమస్యల వల్ల బాలింతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉరుతున్న మురికి నీరు వల్ల దుర్గంధం వెదజల్లి రోగులతో పాటు రోగి బంధువులకు పెద్ద సమస్యగా మారిందని రోగి బంధువులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా కురిసిన వర్షాలకు వార్డ్ మొత్తం మురికి నీటితో కంపు కొడుతుందనీ రోగులు తో పాటు రోగి బంధువులు ఆసుపత్రికి రోగులకు చూడడానికి వచ్చిన వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మురికి నీటితో ఇంతటి దుర్గంధం వెదర్జల్లుతుంటే ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ గాని సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లానా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నట్లు రోగి బంధువులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి ప్రత్యేకంగా ఇంజనీరింగ్ అధికారులు ఉన్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు రోగి బంధువులు అయితే ఏకంగా ఆసుపత్రి సూపర్డెంట్ తో పాటు ఆకస్మిక తనిఖీ లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన తక్షణమే సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్కు సమాధానం ఇస్తూ సమస్యలు పరిష్కరించకుండా గాలికి వదిలేసారని రోగులు తోపాటు ఆస్పత్రి సిబ్బంది కూడా చర్చించుకుంటున్నారు. ఒక జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ జిల్లా కలెక్టర్ ఆదేశాలు చేస్తూ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని రోగులు మండిపడుతున్నారు. ముఖ్యంగా బాలింతల వార్డులో ఇలాంటి సమస్యలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం అనర్థాలకు దారితీసే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని పలువురు భావిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేయకుండా తక్షణమే సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని రోగులు,రోగి బంధువులు, ఆసుపత్రి సిబ్బంది కోరుతున్నారు.





# మోడీకి రాష్ట్రంలో పర్యటించే అర్హత లేదు




ఖమ్మం, ఏప్రిల్ 8 (మనం బ్యూరో): తెలంగాణకు వివిధ సందర్భాల్లో చేసిన వాగ్దానాలు రాష్ట్ర విభజన చట్ట ప్రకారం దక్కాల్సిన హక్కులు, వాటాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిరాకరిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. శనివారం మోడీ తెలంగాణ పర్యటన నిరసిస్తూ సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ సుందరయ్య భవన్ నుండి సరిత క్లీనిక్ వరకు జరిగింది. అనంతరం పార్టీ జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణి వంటి సంస్థలను పూర్తిగా ప్రైవేటీకరించడాని పూనుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా సింగరేణిలో మరోసారి బొగ్గు గనుల వేలానికి కేంద్ర నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నీటిని ఒక్కొక్కటిగా ప్రైవేటు కార్పోరేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు కుట్ర పన్నుతున్నదని తెలిపారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన హార్టికల్చర్ విశ్వవిద్యాలయాలు ఎన్టిపిసి విద్యుత్ కేంద్రం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వంటి విభజన చట్టంలో హామీల అమలు ఊసే ఎత్తటంలేదని లేదని విమర్శించారు. యుపిఏ హయాంలో మంజూరైన ఐటిఐఆర్ ను రద్దు చేసిందని తెలిపారు. కష్ణా నది జలాల పంపిణీ పంచాయతీ పై రివర్ మేనేజ్మెంట్ బోర్డులు ఏర్పాటు చేసి రెండు నదులను తన పరిధిలోకి కేంద్రం లాక్ ఉందని పేర్కొన్నారు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల అభివద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. దేశంలో లాభాలతో నడిచే బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, ఉక్కు, బొగ్గు, రైల్వే, విమానాశ్రయాలు, ఆయిల్ కంపెనీలు, నౌకాశ్రయాలు, రక్షణ రంగంతో సహా అన్ని రంగాలను ప్రైవేటీకరణ చేసే చట్టాల అమలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను కాలు రాసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటన వ్యతిరేకించాలని అన్నారు. దేశంలోనే సహజ వనరులను, దేశ సంపదను అంబానీ లాంటి కార్పోరేట్ వ్యక్తులకు కట్టబెడుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజలపై విపరీతమైన పన్నుల భారం మోపుతున్న నరేంద్ర మోడీ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలు కనీసం రెండు పూటల తిండితినడానికి కూడా నోచుకోకుండా, బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి నిత్యవసర వస్తువుల ధరలతో పాటు, అడ్డు అదుపు లేకుండా జిఎస్టి పేరుతో ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని, మరొకవైపు దేశం వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెటడమే కాకుండా, కార్పొరేట్ శక్తులు బ్యాంకు నుండి తీసుకున్న వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నారని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి మన ధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకొని వస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటి సభ్యు లు మెరుగు సత్యనారాయణ, దొంగల తిరుపతిరావు, ఆర్.ప్రకాష్, ఖమ్మం టూటౌన్, త్రీ టౌన్, అర్బన్ మండల కార్యదర్శిలు బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీనివాసరావు, బత్తిని ఉపేందర్, కార్పోరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావ్, నాయకులు మెరుగు రమణ, అమరావతి, తుశాకుల లింగయ్య, నర్రా రమేష్, బాగం అజిత, బండారు యాకయ్య, ఇమామ్, మాచర్ల గోపాల్, జిల్లా ఉపేందర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పర్యటనను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో నల్లజెండాలతో ప్రదర్శన, రాస్తారోకో

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): స్థానిక సత్తుపల్లి సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్రంలో మోడీ పర్యటన ను నిరసిస్తూ పాత సెంటర్లో నల్లజెండాలతో ర్యాలీ నిర్వహించి అనంతరం రాస్తారోకో నిర్వహించారు ఈ కార్యక్రమం సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు మాట్లాడుతూ, మోడీ అధికారంలో వచ్చిన తర్వాత విభజన హామీలను అమలు చేయడంలో పూర్తిగా మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు తెలంగాణకు రావలసిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని వాటి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా బయ్యారం హుక్కు గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల చవితి తల్లి ప్రేమ చూపుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సింగరేణి గనులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ఆలోచనను విరమించుకోవాలని అదేవిధంగా సింగరేణి బొగ్గు గనుల్లో లో విదేశీ పెట్టుబడులు తీసుకొచ్చి గనుల ను ప్రైవేటీకరణ చేసే కుట్రను విడనాడాలని అన్నారు. తెలంగాణ కు రావలసిన నిధులను ఇవ్వటం లో కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు, అంతేకాకుండా ఇవాళ ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు బలాయిస్తూ ప్రశ్నించే గొంతుకులు నోరు నొక్కేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఇవన్నీ చేయటంలో విఫలం అయిన నరేంద్ర మోడీ తెలంగాణలో పర్యటన పర్యటించే నైతిక హక్కు లేదని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో కొలికపోగు సర్వేశ్వరరావు, బాజీ ,వలి, వెంకటేశ్వరావు, నబి, సైదా, నాగుల్ మీరా, శ్రీనివాస్ ,రమేష్ ,కుమార్, చంద్రం, భాష, జిలాని ,బాబు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి బాలాజీ ఇండస్ట్రీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, ఏప్రిల్ 8 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట (నియోజకవర్గం), దమ్మపేట మండల కేంద్రంలోని బాలాజీ థియేటర్ ఎదురుగా పసుమర్తి సోమేశ్వరరావు చే ఏర్పాటు చేసిన శ్రీ లలిత ఎంటర్ ప్రజేస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ , పెద్దాపురం వారి శ్రీ లలితా ఎక్స్ క్లుజీవ్ అవుట్లెట్ - లక్ష్మి బాలాజీ ఇండస్ట్రీస్ ను అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని.. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం పక్కనే ఉన్న చవ్వా నాగేశ్వరరావు - దేవిశ్రీ షాప్ కు వెళ్లి వారిని ఆత్మీయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు,వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు, పోతినేనీ వెంకట్ రావు, దమ్మపేట టౌన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ బాబు,పగడాల రాంబాబు,అబ్దుల్ జిన్నా, ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగేదాకా పట్టించుకోరా?

తల్లాడ, ఏప్రిల్ 8 (మనం న్యూస్): తల్లాడ రింగ్ సెంటర్ కూడలిలో కొత్తగూడెం వైపు వెళ్లే ప్రధాన రహదారి పక్కన బిఎస్ఎన్ఎల్ కేబుల్ మరమ్మత్తుల కోసం వారం రోజుల క్రితం పెద్ద గుంత తీసి సిమెంట్ వరలు అమర్చి గుంతపూడ్చటం మరిచారు. దీంతో వాహనదారులు, ఆ పక్కనే ఉన్న వ్యాపారస్తులకు ఇబ్బందికరంగా మారింది. నిన్న ఓ చిన్న వ్యక్తి నడుచుకుంటూ వెళ్లి ఆ గుంతలో పడిన సంఘటన విధితమే. నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా అధికారుల పనితీరు తేటతెల్లమవుతుంది. ఎటువంటి ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ఐఐటీ విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేత

తల్లాడ, ఏప్రిల్ 8 (మనం న్యూస్): తల్లాడ మండలం పరిధిలో అన్నారుగూడెంకు చెందిన పేద విద్యార్థిని తంబళ్ల సింధు ఇంటర్మీడియట్ ప్రభుత్వ కళాశాల సాంఘిక సంక్షేమ శాఖ దానవాయిగూడెం లో చదువుకొని 914 మార్కులు సాధించింది. జేఈఈ అడ్వాన్స్ లో 507 ర్యాంకు దక్కించుకోని కేరళ రాష్ట్రం పాలక్కాడ్ ఐఐటీలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువు కుంటుంది. చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సింధుకు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చేతులు మీదుగా శనివారం విద్యార్థినికి ఇంజనీరింగ్ చదువు కొరకు లాప్టాప్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ పేద కుటుంబం నకు చెందిన సింధు ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రభుత్వ కళాశాలలో అభ్యసించి ఐఐటీ సాధించడం గౌరవంగా ఉందన్నారు. సింధు ముందు ముందు మరెన్నో ఉన్నత శిఖరా లును అధిరోహించాలని ఆయన కోరారు. చేతన ఫౌండేషన్ ద్వారా ఐఐటీ విద్యార్థినికి ఇంజనీరింగ్ చదువు కొరకు లాప్టాప్ అందించడం అభినందనీయం అన్నారు. చేతన ఫౌండేషన్ చేస్తున్న సమాజహిత కార్యక్రమంల ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు దొడ్డ సీతారామయ్య, మాదినేని నరసింహారావు, చంద్రకాని నవీన్, షేక్ రషీద్ , కళ్యాణపు సాంబశివ రావు , ముత్తినేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యతిరేకి మోడీ

ఖమ్మం, ఏప్రిల్ 8 (మనం బ్యూరో): ప్రధాని మోడీ రాష్ట్ర వ్యతిరేకి అని తెలంగాణాభివృద్ధిని అడ్డుకుంటున్నారని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. ప్రధానిగామోడీ పాలన కాలంలో తెలంగాణా రాష్ట్రం పట్ల సానుకూలంగా స్పందించిన దఖాలాలు లేదని అందుకు మోడీ రాష్ట్ర పర్యటనను నిరసిస్తున్నామన్నారు. మోడీ పర్యటనను నిరసిస్తూ శనివారం స్థానిక జెడ్పీసెంటర్‌లో ఆందోళన నిర్వహించారు. మోడీ గోబ్యాక్, సింగరేణి ప్రైవేటీకరణను నిలుపు చేయాలని, విభజన హామీ అమలు చేయాలని కార్యకర్తలు నినదించారు. ఈ సందర్భంగా హేమంతరావు మట్లాడుతూ 150 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణిని ప్రైవేట్ పరం చేయాలని మోడీ సర్కార్ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలలో బొగ్గు ఉత్పత్తిని కోలిండియాకు అప్పగించిన మోడీ సింగరేణిలోని బొగ్గు నిక్షేపాలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలని చూస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికే కోయగూడెం ఓ.సి.ని అరవిందో కంపెనీకి అప్పగించారని హేమంతరావు తెలిపారు. తెలంగాణకు విభజన హామీలలో బాగంగా ఇస్తామన్న బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ, ఖాజీపేట రైల్వేకోచ్‌ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ సహా ఏ ఒక్కహామీని అమలుచేయ లేదన్నారు. తెలంగాణాభివృద్ధిలో పాలుపంచు కోని బీజేపీకి గాని, మోడీకి గాని తెలంగాణ రాష్ట్రంలో పర్యటించే హక్కులేదన్నారు. మతపరమైన విధానాలతో రాష్ట్రంలో గంధరగోళం సృష్టించేందుకు బీజేపీ, మోడీ ప్రయత్నిస్తున్నదని ఆ క్రమంలోనే రాష్ట్రంలో వరుస ఘటనలు చోటు చేసుకుంటాయన్నారు. దేశంలో మెజార్టీ, మైనార్టీ ప్రాతిపధికన రాజకీయాలు చేస్తూ మెజార్టీమతస్తులను రెచ్చగొట్టే పద్దతికి బీజేపీ పూనుకున్నదన్నారు. తెలంగాణలో పర్యటించే హక్కుకాని, రాజకీయాలు చేసే హక్కుగాని బీజేపీకి లేదన్నారు. చైతన్యవంతులైన ఈగడ్డపై బీజేపీ ఎత్తుగడలు పనిచేయవని హేమంతరావు స్పష్టం చేశారు. విభజన హామీలు నేరవేర్చేవరకు సి.పి.ఐ పోరాడుతుందన్నారు.కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితిసభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె.జానిమియా, కొండపర్తిగోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గసభ్యులు బి.జి.క్లెమెంట్, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తొట రామాంజనేయులు, రావిశివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, పగడల మల్లేష్, కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ, ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మినారాయణ, పగిడిపల్లి ఏసు, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# వైఎస్ఆర్‌టీపీ ఆధ్వర్యంలో టీ సేవ్ కార్యక్రమం



దమ్మపేట, ఏప్రిల్ 8 (మనం న్యూస్): భద్రా ద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజ కవర్గం దమ్మపేట మండలం కేంద్రంలో వై యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం కూడలి లో ఈ రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మండల ప్ర. దాన కేంద్రాలు లో టి.సేవ్ కార్యక్రమం ద్వారా ప్రదర్శన కార్యక్రమం కు వైయస్ఆర్ తెలంగా ణ పార్టీ అధినేత్రి షర్మిల పిలుపు మెరకు ద మ్మపేట మండల కేంద్రం లో ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి గ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించిన అనంతరం ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా వైయస్ఆర్ తెలంగాణ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సోయం వీరభద్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు నిధులు నియామకాల పేరుతో 1200 మంది నిరుద్యోగుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం మాయ మాటల ప్రభుత్వం అని యెద్దేవా చేసారు, ఎన్నికల హామీలలో ఇంటికో ఉద్యోగం లేని ఎడల నిరుద్యోగులకు ప్రతి నెల 3016/- ఇస్తానని గద్దెనెక్కి ఇవ్వకపోగా ,పోటి పరీక్షల కు సన్నద్ధం అయ్యో నిరుద్యోగ అభ్యర్థులకు బీఆర్ఎస్‌పార్టీ నిర్లక్ష్యం కారణంగా పలు పేపర్లు లీకేజీ కావడం టిఎస్ఎస్పి ఛైర్మన్,సభ్యుల పని తనం యే మిటో అద్దం పడుతోంది అని ఆయన దుయ్యబట్టారు. తక్షణమే వారి నీ తొలగించాలి అని,చదువుకుంటే మంచి ఉద్యోగాలు వస్తే త మా బ్రతుకులు బాగుపడతాయి అనుకున్నా నిరుద్యోగులు ఆశలను ఆడియశలు చేసింది అని మండిపడ్డారు.పేపర్ లీకేజీ వ్యవహారము అంతటికి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణం అని.పేపర్లు లీకేజీ వెనుక బీఆర్ఎస్ పార్టీ నాయకులు హస్తం ఉన్నాది అని వారి నీ వెనుక నుండి నడిపిస్తోంది ప్రభుత్వం కు చెందిన పెద్దలు ప్రమేయం ఉన్నాది అని వారు ఆరోపించారు. దీనిపై తక్షణమే సిట్టింగ్ జడ్జి తో విచారణ జరపాల్సిన అవసరం ఉన్నాది అని ఆయన అన్నారూ. ఆది మరవక ముంధే తెలంగాణ రాష్ట్రం లో పదో తరగతి పరీక్ష ప్రశ్నపత్రాలు కుడా లీకేజీ కావడం శోచనీయమైంధీ అని అటు బీజేపీ యిటు బీఆర్ఎస్ దొంగ నాటకాలు అడుతున్నాయి అని,రెండు పార్టీలు వేరు వేరు కాదు కాదు తెలంగాణ రాష్ట్రం లో రాజకీయ స్వలాభం కోసం పెద్ద రాజకీయ నాటకం ఆడుతున్నాయి అని యిధి ప్రజాలు నమ్మే స్థితి లో లేరు అని అన్నారూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలు నింపడూ లో విఫలం అయ్యాయి అని .నిరుద్యోగులు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి నశించాలి అన్నారు ప్రతిపక్షాలన్నీ నిరుద్యోగుల పక్షాన కలిసి అధికార పక్షాన్ని ప్రశ్నించాల్సింది పోయి చేయాల్సింది పోయి పొత్తుల కోసం వెంపర్లాడటం సిగ్గుచేటు అన్నారు 2023 ఎన్నికల్లో నిరుద్యోగులు మీకు బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయని వైయస్ఆర్ తెలంగాణ పార్టీ నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తుందని ఆయన అన్నారు.ఈ ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ మండల అధ్యక్షులు కొనకల్ల శ్రీనివాసరావు కందుకూరి రాంబాబు అధికార ప్రతినిధి సోయం. కృష్ణ మాజీ ఎంపీటీసీ గంట వెంకటేశ్వరరావు దమ్మపేట మండల విద్యార్థి విభాగం నాయకులు ఇమ్రాన్. అస్లాం. జల్లారపు.వెంకటేశ్వరరావు తంకెల్ల ఏసు పాదం సూర్య కుమార్. కుక్కల కృష్ణవేణి. యూత్ నాయకులు కూరపాటినరేష్. వెంకట్. చారిగుళ్ల ప్రదీప్. వాడే నరసింహారావు (వార్డ్ మెంబర్) నారం శీను ఎలికే.నరసింహారావు,చేపా జోగా రావు , రమేష్. సుమన్. సున్నం కృష్ణ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర విభజన హామీలు అమలుచేయని 'నరేంద్ర మోడీ' గో బ్యాక్




భద్రాచలం, ఏప్రిల్ 8 (మనం న్యూస్): రాష్ట్ర విభజన హామీలు అమలు చేయని, నరేంద్ర మోడీప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు దారాధత్తం చేస్తున్న నరేంద్ర మోడీ,భద్రాచలం నియోజకవర్గానికి ద్రోహం చేసిన మోడీ రాష్ట్ర పర్యటనకు అనర్హుడని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు విమర్శించారు. నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో గో బ్యాక్ నరేంద్ర మోడీ పేరుతో ప్ల కార్డులు చేతబూని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత కార్మిక, కర్శక ,ప్రజావ్యతిరేక విధానాలను అమలుపరుస్తూ అదాని,అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు బయ్యారం ఉక్కు పరిశ్రమ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు మొదలగు హామీలు అమలు చేయకుండా సింగరేణి రైల్వే, విమానాయానం, మొదలగు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తున్నారని అన్నారు. వందే భారత్ రైలును ప్రారంభించడానికి వచ్చే నరేంద్ర మోడీ గారు భద్రాచలం శ్రీ రామచంద్రునికి రైలు మార్గం ఎందుకు వేయడం లేదో సమాధానం చెప్పాలని అన్నారు.జాతీయ ప్రాజెక్టు పోలవరం వల్ల భద్రాచలానికి ముప్పు రాకుండా కేంద్రం రక్షణ చర్యలు చేపట్టాలనీ పోలవరం ప్రాజెక్టు పేరుతో 7 మండలాలను ఒక్క కలం పోటుతో ఇచ్చేసిన కేంద్రం ఐదు విలీన గ్రామ పంచాయతీలను అ యినా తిరిగి ఇప్పించాలనీ, రెండు రాష్ట్రాలను కూర్చోబెట్టి ఎటపాక, గుండాల వైపు ఆంధ్ర ప్రదేశ్‌లో కరకట్టల నిర్మాణం ద్వారా భద్రాచలం రక్షణ భాధ్యత కేంద్రం చేపట్టాలి.ఇందుకు పోలవరం నిధులు కేటాయించాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, జిల్లా కమి టీ సభ్యులు సరియం కోటేశ్వరరావు, సున్నం గంగా, కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు యు. జ్యోతి,ఎన్ నాగరాజు, లక్ష్మణ్ ,కోరాడ శ్రీనివాస్ ,కుంజా శ్రీనివాస్,ఎస్. భూపెంద్ర, ఎంవీఎస్ నారాయణ, సతీష్ ,సోయం జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కొత్తగూడెం

### జలబిందెలతో అమ్మవారికి అభిషేకం



కారేపల్లి రూరల్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): మండల పరిధిలోని పేరు పల్లి గ్రామంలో కొలువైన గురమ్మ తల్లి జాతరలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జాతర సందర్భంగా గ్రామస్థులు స్వచ్ఛందంగా విరాళాలు వేసుకుని మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా శుక్రవారం రాత్రి గ్రామంలోని మహిళలు అమ్మవారికి జలబిందెలతొ అభిషేకం నిర్వహించారు. ఆలయ చైర్మన్ పుట్టా నాగేశ్వరరావు జాతర ఏర్పాట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిర్వఘ్నంగా కొనసాగేందుకు కృషి చేస్తున్నారు. కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు అమ్మవారిని దర్శించుకున్నారు. చైర్మన్ పుట్టా నాగేశ్వరరావు, సర్పంచ్ అజ్మీరా నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావులు ఎస్సైకు తీర్థప్రసాదాలు అందచేశారు. జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై బందొబస్తు ఏర్పాటు చేశారు.

### లిఫ్ట్ పైపుల దొంగతనానికి యత్నం



కారేపల్లి రూరల్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): పట్టపగలే లిఫ్ట్ పైపులను దొంగలిస్తుండగా గ్రామస్థుల రాకతొ వ్యవసాయ భూములలో దొంగలు పడవేసి పరారైన సంఘటన శనివారం మండలంలొ చోటు చేసుకుంది. దీనికి సంభందించి గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పేరుపల్లి శివారులొ వ్యవసాయ పోలాలకు నీరు అందించేందకు లిఫ్ట్ పైప్‌లు ఏర్పాటు చేశారు. ఈక్రమంలొ శనివారం ఉదయం సుమారు 10గంటల సమయంలొ దొంగలు లిఫ్ట్ పైపులు ఉడబికి ఎత్తుకెళుతున్నారు. అటుగా వెళుతున్న రైతులు గమనించి అరవడంతొ అక్కడే వదిలేసి దొంగలు పారిపోయారు. గ్రామంలొ గురవమ్మ తల్లి జాతర జరుగుతుండగా శనివారం ఉదయం అన్నదాన కార్యక్రమం ఉండటంతొ గ్రామస్థులు అందరూ ఈ జాతర వద్దే ఉన్న సమయంలొ ఈ దొంగతన జరగడం పట్ల గ్రామానికి చెందిన వారే అయి ఉంటారని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇటీవల గ్రామంలొ సైతం ఒక ఇంట్లో చోరీ జరిగి కొంత సోత్తు చోరీ అయింది.

### బియ్యం వితరణ చేసిన బీఆర్ఎస్ నాయకులు

కారేపల్లి రూరల్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): మండల పరిధిలొని శాంతినగర్‌కు చెందిన ఉండం రాకేష్ ఇటీవల అనారోగ్యానికి గుర్రై మృతిచెం దారు.మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్ నాయక్‌లు రాకేష్ దశది న కర్మలకు వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్, ఆదాయపు పన్ను కమీషనర్ జీవన్‌లాల్ ఆదేశాలతొ 25కేజిల బియ్యం వితరణగా అందచేశారు.

### మహాధర్నాలో మండల బీఆర్ఎస్ నాయకులు

కారేపల్లి రూరల్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): సింగరేణి ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్ర బిఆర్ఎస్ అధినాయకత్వం పిలుపుమేరకు శనివారం కొత్తగూడెంలొ చేపట్టిన మహాధర్నాకు బిఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్ళారు. వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ నేతృత్వంలొ మండలం నుండి భారీగా కార్యకర్తలు సైతం తరలివెళ్ళారు. ఈకార్యక్రమంలొ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, ఎంపిపి మాళోత్ శకుంతలకిశోర్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్‌రావు, సర్పంచ్ బాణోత్ కుమార్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, డేగల ఉపేందర్, మండల యూత్ బిసి, మైనార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రఘు, ఎస్కే గౌస్‌పాషా, పిల్లి వెంకటేశ్వర్లు, మీడియా కన్వీనర్ రాంకిశోర్‌నాయక్, యూత్ ప్రధాన కార్యదర్శి బాణోత్ కోటి, యువజన నాయకులు అజ్మీరా యుగంధర్, కల్తీ అరుణ్‌కుమర్, బాణోత్ వీరన్న, సక్రు, కార్యాలయ ఇంచార్జ్ తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### ముస్లింలకు ఉపయోగపడని షాధీఖానా..!

కారేపల్లి, ఏప్రిల్ 8 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి ముస్లింల సౌకర్యం కోసం షాదీఖానా నిర్మిస్తే నేడు రాజకీయాలకు నెలవుగా మారి ప్రభుత్వం లక్ష్యం నీరుగారిపోతుందని ముస్లిం పెద్దలు వాపోయారు. శనివారం కారేపల్లిలొ జామేమసీధ్ అధ్యక్షుడు ఎస్కే గౌసుద్దీన్ అందచేసిన రంజాన్ తోఫా కార్యక్రమాన్ని మసీద్ వెనక ఉన్న ఖాళీ స్థలంలొ నిర్వహించారు. ఈసందర్భంగా ముస్లిం పెద్ద సాదిక్ అలి మాట్లాడుతూ లక్షల రూపాయలు వెచ్చించి షాదీఖానా నిర్మిస్తే ఇలా అరుబయట కార్యక్రమాలు నిర్వహించుకోవడం భాధకరంగా ఉందన్నారు. ప్రారంభించిన అనంతరం షాదీఖానా సక్రమంగా ముస్లిం సోదరులకు ఉపయోగపడిందే లేదన్నారు. ఇంకా షాదీఖానాలొ పరిష్కరించాల్సిన సమస్యలు ఉన్నాయని, ఇలాంటి పరిస్థితికి రాజకీయాలే కారణమన్నారు. అందరికి ఉపయోగపడే వాటి వద్ద రాజకీయాలు చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా షాదీఖానా లక్ష్యం నెరవేరే దిశగా బాధ్యులు, పాలకులుకృషి చేయాలని కోరారు.

### శ్రీకంఠ మహేశ్వరస్వామి భూమి శంకుస్థాపన

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): గౌడ కులస్తులకు కుల దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి నూతన భూమి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో గౌడ సంఘం కులదైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవస్థానం. నిర్మించుకొనుటకు క్రీశేజూజూ కొండం బుచ్చి రాములు గౌడ్ యశోదమ్మ గార్ల మనవరాలు విజయ జ్ఞాపకార్థాలతో వారి కుమారులు కొండం వెంకన్న గౌడ్, సత్యనారాయణ గౌడ్ ,శీను గౌడ్ ,ఆంజనేయులు గౌడ్ వారి తల్లిదండ్రుల పేర్ల మీద భూమి దాతలుగా ఇవ్వడం వారి కుటుంబ సభ్యులు ఆనందనీయం అన్నారు. తప్పకుండా శ్రీ కంఠమహేశ్వర స్వామి వారి దేవాలయానికి త్వరలో నిర్మాణం చేస్తామని వారు తెలిపారు.. ఒక గౌడ సమాజం కోసం నిర్మిస్తున్న పోలేపల్లి గ్రామ గౌడ పెద్దలకు సర్వత్రా అభినందనలు వెల్లువెత్తాయి.గ్రామంలో కాటమయ్య స్వామి వారి దేవాలయం నిర్మించుకొనుటకు గౌడ సంఘం యూత్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి గౌడ సంఘం పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

### సాయిబాబా ఆలయ పంచమ వార్షికోత్సవంలో పాల్గొన్న మట్టా..

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): సత్తుపల్లి, కొత్తూరు గ్రామంలో శ్రీ శ్రీ జ్ఞాన సాయి బాబా దేవాలయం పంచమ వార్షికోత్సవ సందర్భంగా సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న, ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ,డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , ఆలయ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ మట్టా దయానంద్ దంపతులను శాలువా సన్మానించారు. ప్రముఖులు నరేందర్ రెడ్డి,వినుకొండ కృష్ణ,భీమిరెడ్డి సుబ్బారెడ్డి, మందపాటి వెంకటరెడ్డి, మట్టా చెన్నరావు, తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా



దమ్మపేట, ఏప్రిల్ 8 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం చెందిన ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్ అద్వర్యంలో బొగ్గుగనుల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా చేపట్టిన మహాధర్నా కార్యక్రమంలో అశ్వారావుపేట శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వర రావు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయడ చాలా దారుణం అని దీన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన తెలియజేశారు ఎమ్మెల్యేతో పాటు, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు మరియు దమ్మపేట సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు మాజీ ఆత్మా కమిటీ చైర్మన్ కేవీ పోతినెని వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా సింగరేణిని ప్రైవేటుపరం చేసే అవకాశం లేదు

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానం అంటూ ఉండదని ముఖ్యమంత్రి అనేకసార్లు ప్రకటించారు. సింగరేణిలో మాత్రం గడచిన 8 సంవత్సరాల కాలంలో 63 వేల ఉద్యోగాలను 43 వేలకు కుదించారు. ఈ అసమర్ధతను కప్పిపుచ్చుకోవడానికి సింగరేణి ప్రైవేటీకరణ అంశాన్ని ఓ ఆయుధంగా వాడుకోవాలని చూస్తున్నారని జీవన్ రెడ్డి అన్నారు.శనివారం స్థానిక నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీజీవన్ రెడ్డి మాట్లాడుతూప్రత్యేక తెలంగాణ ఏర్పడేనాటికి సింగరేణి డిపాజిట్లు 3500 కోట్లు ఉండగా, ప్రస్తుతం ఆ సంస్థ పదివేల కోట్ల అప్పుల్లో కూరుకుపోయి ఉందన్నారు. అరబిందో శరత్ చంద్రారెడ్డికి రాష్ట్ర ప్రభుత్వంతో ఉన్న వ్యాపార లావాదేవీలతోనే కోయగూడెం బొగ్గు బ్లాక్ వారికి దక్కేలా చూసారని తెలిపారు. తాడిచర్ల ప్రాజెక్టు జెన్కో నేపంతోప్రైవేట్ పరం చేశారని ఆయన మండిపడ్డారు. సింగరేణిలో మరో 50 వేల మందికి ఉపాధి కల్పించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం సింగరేణిలోని 35 వేల మంది ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పారట్ట నగర లధ్యక్షులు కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి,చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 8 (మనం న్యూస్): సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.సైబర్ నేరాలకు గురైతే టోల్ ఫ్రీ నెంబర్లు 1930, డయల్ 100,లకు తక్షణమే కాల్ చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడు తూ సోషల్ మీడియాలో ప్రకటనలు చూసి లేదా సోషల్ మీడియా గ్రూప్స్ లో అధిక లాభాలు ఆశ చూపించే మెసేజ్‌లు నమ్మి మోసపోవద్దని, సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అప్రమత్తతతోనే సైబర్ మోసాలకు చెక్ పెట్టవచ్చు న్నారు. ఏదైనా వ్యక్తికి సంబంధించిన బ్యాంకు అకౌంట్ కానీ, పాన్ కార్డు కానీ, ఇతర అకౌంట్లు బ్లాక్ అవుతుందని భయపెట్టి వారి నుంచి వ్యక్తిగత సమాచారం తీసుకొని సైబర్ నేరం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో ఇంటర్నెట్ ఉపయోగం పెరగడం వల్ల ప్రతి వ్యక్తి ఏదో అవసరానికి ఫోన్లు వాడడం జరుగుతుందని అన్నారు. అదునుగా సైబర్ నేరగాళ్లు మన వ్యక్తిగత సమాచారాన్ని దొంగలించిమనబ్యాం కులు,వ్యాలెట్స్ఇతరవాటి నుండి డబ్బులు సులువుగా దోచేస్తున్నా రన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలని అన్నారు.

## ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలి

### వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ షాకీర్ హుస్సేన్



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 8 (మనం న్యూస్): సిపిఆర్ శిక్షణ ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన పెంచుకోవాలని వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ షాకీర్ హుస్సేన్ అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలోనిర్వహించినసిపిఅర్ మరియు ఏఈ డి ప్రథమ చికిత్స అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ ఎవరైనా హార్ట్ ఎటాక్, ఫిట్స్,పాముకాటు, కరెంటు షాక్, యాక్సిడెంట్ కు గురైనప్పుడు అత్యవసర సమయంలో మనము అందించే సి పి ఆర్ శిక్షణ ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడ గలమని ఎక్కువగా ప్రమాదాలకు గురైన వెంటనే గాయపడ్డ వారికి మానసిక ధైర్యం కల్పించడంకోసం సపోర్ట్ గా వుంటూ ప్రథమ చికిత్స అందించి అంబులెన్స్ కు సమాచారం అందించాలని చెప్పారు.జిల్లా వైద్యా శాఖ అధికారి రవి శంకర్ మాట్లాడుతూ ఎప్పుడైనా యాక్సిడెంట్, పాముకాటు, ఫిట్స్, హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు ఆ అత్యవసర సమయంలో ఏమి చేయాలో చాలామందికి తెలియదని ఆ గోల్డెన్ అవర్ లో హార్ట్ ఎటాక్ గురైన వారికి సిపిఆర్ ఎంతో ఉపయోగపడుతుందని హార్ట్ ఎటాక్ వచ్చిన ఆసమయంలో సదరు వ్యక్తికి మనం ఇచ్చే ధైర్యం ముఖ్యమని అన్నారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లు హార్ట్ ఎటాక్ వచ్చిన సమయంలో ఎలాంటి చికిత్స అందించి క్షతగాత్రులను ఎలా కాపాడాలని తెలియజేసారు. డాక్టర్ మంజుల,డాక్టర్ శ్రీ హరినాథ్ రెడ్డి,డాక్టర్ నదియా అర్ ఐ జగన్, వనపర్తి టౌన్ ఎస్ ఐ రూరల్ ఎస్సు, ఆర్ఎస్ఐ మరియు ఏఆర్, సివిల్ పోలీసులు 80 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సీఐపై చేయి చేసుకున్న.... ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

- నూతనకల్ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో సంఘటన
- వెలుగులోకి రాకుండా కప్పిపుచ్చే యత్నాలు
- మా.. అధికారిపై చేయి చేసుకుంటారా అంటు ఖాకీల కస్సుబుస్సు
- నిందితునిపై 353 సెక్షన్ కింద కేసు నమోదు
- జిల్లా పోలీస్ శాఖలో చర్చనీయాంశంగా మారిన వైనం





సూర్యాపేట, ఏప్రిల్ 8, మనం ప్రతినిధి: విధుల్లో ఉన్న..... ఓ పోలీస్ అధికారిపై...... జిహెచ్ఎంసీలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఈఈ)గా పని చేస్తున్న ఓ...... అధికారి చేయి చేసుకున్న సంఘటన....... తుంగతుర్తి నియోజకవర్గంలోని నూతనకల్ మండలంలో శుక్రవారం జరిగింది..... విషయంలోకి వెళితే.... భారతీయ రాష్ట్ర సమితి అధిష్ఠానం పిలుపు మేరకు నూతనకల్ మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం.... సమ్మేళనానికి హజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులను.... నియంత్రించే యత్నంలో విధుల్లో ఉన్న...... నాగారం సిఐ రాజేష్ నాయక్ అక్కడ జరుగుతున్న కోలాహలాన్ని శృతి మించకుండా అదుపు చేయడంలో భాగంగా..... కొంత దురుసుగా వ్యాఖ్యలు చేయడంతో అక్కడే ఉన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్..... తననే అంటావా అంటు కల్పించుకుని ఆ పోలీస్ అధికారిపై చేయి చేసుకోవడం సంచలనం సృష్టించింది..... అక్కడే ఉన్న పలువురు బిత్తరపోయి చూస్తు ఉండిపోయారు. వివరాల్లోకి వెళితే........ మండలంలోని ఒక గ్రామ సర్పంచ్‌కూమారుడు అయిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్... తల్లిదండ్రుల వద్దకు వచ్చినట్లు తెలుస్తుంది.... దీనిలో భాగంగా తన తండ్రితో కలిసి ఆత్మీయ సమ్మేళనానికి హజరైనట్లు సమాచారం.... ఒక సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అధికారిపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవరు ఊహించని విధంగా చేయి చేసుకున్న తీరును జిల్లా పోలీస్....... అధికార యంత్రంగం.... సీరియస్‌గా తీసుకున్నట్లుగా తెలుస్తుంది..... శుక్రవారం జరిగిన ఈ సంఘటనను...... బయటకు పొక్కకుండా చేసేందుకు అధికార పార్టీ నాయకులు కొందరు విశ్వప్రయాత్నాలు చేసినట్లు బోగట్టా...... సమాజంలో తల్లిదండ్రుల తర్వాత దండించే హక్కు పోలీసులకు రాజ్యాంగం కల్పించింది.... కానీ కొందరు స్వార్థం కొరకు ఆ చట్టాన్ని ఉల్లంఘన చేస్తు ఇలాంటి దుశ్చర్యకు పాల్పడు తుండటం ఆశ్చర్యానికి గురి చేస్తుంది.... పోలీస్ వ్యవస్థపై ప్రజలకు ఎంతో నమ్మకం, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా నిరంతరం ప్రజలకు రక్షణ కల్పించే ఖాకీల పరిస్థితే ఇలా ఉంటే, సామాన్యుల పరిస్థితి ఏమిటోనని అక్కడే ఉన్న సామాన్య ప్రజలు చర్చించుకోవడం కంటపడింది..... అదేవిధంగా పోలీస్ యంత్రంగం కూడా సామాన్య ప్రజలపట్ల బాధ్యత మెలగాలని, చట్టం పరిధిలో అందరు సమాన మేననే నమ్మకం కలిగించే విధంగా ప్రయత్నించాలని, కానీ నేటి సమాజంలో కొంతమంది..... అధికారులు బాధ్యతను మరిచిపోయి ప్రవర్తిస్తు అప్రతిష్టపాలు అవుతూ నలుగురి నోళ్లల్లో నానే విధంగాదిగజారిపోతున్నారు.దీంతోఇలాంటి సంఘటనలు..తరుచు అక్కడక్కడ బయట పడుతుండటం చూస్తునే ఉన్నాం.ఏదిఏమైన సమాజంలో ప్రజలకు సేవలు అందించే పోలీసు లపై ఇలాంటి సంఘటన జరగడం ఎంతో బాధకర మని పలువురు మేధావులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు....

**నిందితునిపై 353 సెక్షన్ కింద కేసు నమోదు చేశాంః డీఎస్పీ**

శుక్రవారం జరిగిన సంఘనటలో పోలీస్ అధికారిపై చేయి చేసుకున్న నిందితునిపై 353... సెక్షన్ కింద కేసును నమోదు చేశామని డీఎస్పీ నాగాభూషణం ''మనం ప్రతినిధి'' తో తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిపై చేయి చేసుకోవడం హేయమైన చర్యని, ఈ కేసులో ఎంతటి వారినైన చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రపంచంలో అన్నింటికన్నా సహకార శక్తి బలమైనది

### నష్టాల సాకుతో ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముతున్న మోడీ

### తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 8, మనం న్యూస్: ప్రపంచంలో అన్నింటికన్నా సహకార శక్తి బలమైనదని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సహకార సంఘాల ద్వారా 208 మంది రైతులకు రూ.2.30 కోట్ల విలువైన రుణాలను లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సమిష్టి పెట్టుబడితో కష్టపడితే ఏ కార్యక్రమం అయినా విజయవంతం అవుతుందని నడిపే ప్రణాళిక, మనసు లేక కేంద్రం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుకు ధారాదత్తం చేస్తున్నదనినష్టాల సాకుతో ప్రభుత్వరంగ సంస్థలను మోడీ అమ్ముతున్నారని సహకార రంగాన్ని బలోపేతం చేయడం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు.వినూత్న ఆలోచనలతో సహకార సంఘాల ఆదాయం పెంచాలని పాలమూరులో వేరుశెనగ, కంది, పప్పుశెనగ పరిశ్రమల ఏర్పాటుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వరి కొను గోళ్లు, వ్యవసాయ యాంత్రీకరణ వ్యాపారంపై సహకార సంఘాలు దృష్టిపెట్టాలని పాడి రైతుల సహకార సంఘం అమూల్ దేశానికే ఆదర్శంగా ఉన్నదని తెలిపారు.మహారాష్ట్రలో రైతుల సారథ్యంలోని సహకార సంఘాల చక్కెర పరిశ్రమలు విజయ వంతంగా నడుస్తున్నాయని ఒక్కొక్క పరిశ్రమ 3 వందల కోట్ల నుండి 12 వందల నుండి 15వందల కోట్ల విలువ చేస్తుందని దేశంలో పరిశ్రమల విలువను పెంచి అధికమొత్తంలో బ్యాంకు రుణాలు తీసుకుని నష్టాల పేరుతో వ్యాపారులు బ్యాంకులకు టోకరా వేసి సామాన్య ప్రజలకు నష్టం చేస్తున్నారని తెలంగాణలో రైతుల భాగస్వామ్యంతో సహకార సంఘాల ద్వారా ఆహారశుద్ది పరిశ్రమల ఏర్పాటు చేస్తున్నామని ఒక్క పరిశ్రమ మొదలైతే వందల పరిశ్రమల ఏర్పాటుకు అదే నాంది అవుతుందని తెలియచేసారు.



# తెలంగాణ సిరుల గని సింగరేణిని వేలం వేస్తే మహోద్యమం తప్పదు

- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో మహాధర్నా
- మహా ధర్నాకు హాజరైన ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు
- తెలంగాణను విచ్ఛిన్నం చేయాలని బీజేపీ కుట్ర
- సింగరేణి పరిరక్షణకు భావితరాల భవిష్యత్తుకు కలబడదాం నిలబడదాం





భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 8 (మనం ప్రతినిధి) : తెలంగాణకు సింగరేణి ఒక ఆర్థిక, సామాజిక జీవనాడి లాంటిదని, కేంద్రం బొగ్గు గనులను ప్రైవేటీకరణ కుట్రలకు తెర లేపిందని, ఖమ్మం జిల్లా సత్తుపల్లి బ్లాక్ 3, శ్రావణ్పల్లి, పెనగడప గనులకు మరోసారి వేలంకు నోటిఫికేషన్ వేసిందని అయా ప్రక్రియలను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో మహోద్యమం చేపడతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మరియు టిబిజికెఎస్ అధ్వర్యంలో చేపట్టిన నిరసన, మహాధర్నాలో ముఖ్య అతిథిగా హాజరైన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు హాజరై మాట్లాడారు.తెలంగాణకు సిరుల గని అయిన మన బొగ్గు గనులను మనం కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముఖ్యంగా బొగ్గు గనుల ద్వారా విద్యుత్ ను ఉత్పత్తి చేసుకుని, ప్రజల ప్రయోజనాలు, వ్యవసాయం కోసం రైతులకు ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు.దాదాపు 135 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి ఎన్నో లక్షల మందికి ఉపాధిని కల్పించిందని, రోడ్లు, విద్యాలయాలు, ఆసుపత్రులు ఏర్పాటు చేసి మనకు అశ్రమాన్ని కల్పించిందన్నారు. నేడు కేంద్రం అనాలోచిత నిర్ణయం వల్ల సింగరేణిని మనకు దూరం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుందని కేంద్ర ప్రభుత్వం పై మంత్రి ధ్వజమెత్తారు.సింగరేణిని ప్రైవేటీకరిస్తే రాష్ట్రం చీకటిమయం అవుతుందని, బొగ్గు గనుల్లో వచ్చే లాభాలను పంచే సంస్థ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతారని, వారసత్వ ఉద్యోగాలు, ఉద్యోగ భద్రత, నియామకాల్లో రిజర్వేషన్లు, బోనస్లు, అలవెన్సులు ఇతర సంక్షేమ కార్యక్రమాలు రద్దవుతయన్నారు.సింగరేణి ఉద్యోగులకు అత్యధిక బోనస్ ఇచ్చిన ముఖ్యమంత్రిగా కేసీఆర్ చరిత్రలో మిగిలిపోయాడని, ఇది సహించలేని కేంద్రం దాన్ని అంతమొందించాలని కేంద్ర ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీ రామ రక్షగా ఉన్నాడు కాబట్టే ఇప్పటిదాకా సింగరేణి ఇంకా మిగిలి ఉందని లేకపోతే దాన్ని ఇప్పటికే కార్పొరేట్‌లకుదరాదత్తంచేసి ఉండేవారని పేర్కొన్నారు.సింగరేణి నీ ప్రైవేటీరణ చేయం అని చెప్పి మళ్ళీ గనులకు వేలంకు పెట్టడం సిగ్గుచేటు అన్నారు. సింగరేణి ఏ విధంగా ప్రైవేటు పరం చేస్తారో మేము కూడా చూస్తామన్నారు.ప్రతి ఏడాది లాభాలలో ఉన్న సింగరేణిని లాభాల బాట పట్టకుండా కుట్రలతోనే సమర్థవంతమైన అధికారులను తప్పి స్తారని, తప్పించేందుకు కేంద్రం కుట్రలు చేస్తారని అన్నారు. విదేశాలకు ముందుమోడీ వెళతారు ఆ తరువాత అదాని వారి వెనకాల పోతారని, నీ స్నేహి తులైన ఆదానికి ప్రభుత్వ సంస్థలను బంగారు పళ్లెంలో పలహారంలా పెడతావని, కేవలం వాళ్లకు మేలు చేసేందుకే ప్రభుత్వ అస్థులను, ప్రభుత్వ సంస్థలను అమ్మి వారికి లాభం చేకూర్చడం సిగ్గుచేటన్నారు. సింగరేణి సంస్థను నష్టాల్లోకి పంపాలని కేంద్ర ప్రభుత్వం ముఖ్యఉద్దేశం అని అన్నారు. సింగరేణి తెలంగాణ ప్రజల హక్కు అని స్పష్టం చేశారు. దీన్నీ అమ్మాలని చూస్తే తెలంగాణ సమాజం గుండెల్లో రగులుతున్న అగ్నిని మీరు చూడల్సి వస్తుందని హెచ్చరించారు. వందే భారత్ రైళ్ళను ఇప్పటికే 10సార్లకు పైగా ప్రధాని మోడీ ప్రారంభించారని, ఒకే రైలును ఎన్ని సార్లు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. సింగరేణి వేలం విషయంపై కేంద్రం వెనకి తగ్గకుంటే జంగ్ సైరన్ మోగిస్తామని, బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కేసీఅర్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటిఆర్ నేతృత్వంలో మరో ప్రజా ఉద్యమం నిర్మిస్తామని స్పష్టం చేశారు.

**తెలంగాణ రాష్ట్రాన్ని అస్థిరపరిచేందుకే మోడీ కుట్ర**

**- ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

తెలంగాణ రాష్ట్రాన్ని అస్థిర పరచాలని ఉద్దేశంతో, తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న సింగరేణి సంస్థను ప్రైవేటు పరం చేసేందుకు ప్రధాని మోడీ కుట్రలు పన్నుతున్నారని రేగ కాంతారావు ఆరోపించారు. సిరుల తల్లిగా పేరుగాంచిన సింగరేణి సంస్థ అనేది తెలంగాణ బిడ్డల ఆస్తి అని సింగరేణి సంస్థను ప్రైవేటుపరం చేయాలని చూస్తే తెలంగాణలో ఉన్న ప్రతి ఒకరు తిరగబడే రోజు వస్తుందని రేగా హెచ్చరించారు. ఇప్పటికే టెండర్లు ప్రక్రియను ప్రారంభించిన విధానాన్ని నిలుపుదల చేసి టెండర్లను ఉపసంహరించుకోవాలని రేగా డిమాండ్ చేశారు. బిజెపి విధానం అమ్మడం అయితే, బిఆర్ఎస్ విధానం కాపాడడం అని రేగ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సిరుల తల్లిగా ఉన్న సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసినట్లయితే తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిర పరవచ్చని దురుద్దేశంతో ప్రధాని మోడీ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. కెసిఆర్ ను నిలువరించడం బిజెపి వల్ల అయ్యే పని కాదని రేగ పేర్కొన్నారు.అనంతరం ఎంఎల్ఏలు వనమా, లావుడియా రాములు నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి ఎం ఎల్ సి తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రలు మాట్లాడుతూ, సింగరేణిలో బొగ్గు బావలను ప్రైవేటీకరణ చేస్తే రిజర్వేషన్లు ఎత్తివేయడం జరుగుతుందని సింగరేణి మనుగడకు ముప్పు వాటిల్లడమే కాకుండా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు లేక తెలంగాణ బిడ్డలు రోడ్డున పడే పరిస్థితి దేశ ప్రధాని తీసుకు వస్తున్నాడని ఆరోపించారు. భారతదేశంలోనే నెంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకోవటమే కాకుండా అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సాధిస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిజెపి కేంద్ర ప్రభుత్వం అడుగడుగున అడ్డుపడుతూ నిధులు రాకుండా చూస్తుందన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రానికి కూడా అన్ని సర్వహక్కులు ఉన్నాయనేది ప్రధాని మోడీ గుర్తించుకోవాలని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశిస్తే తెలంగాణ బిడ్డలు తెగింపు చేస్తే దేశ ప్రధాని మోడీ హైదరాబాద్కు ఎలా వస్తారని హెచ్చరించారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేస్తే బిజెపికి నూకలు చెల్లినట్లేనని హెచ్చరించారు. బిజెపి తరపున తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిజెపి మంత్రులు నేతలు ఎంపీలు ఎందుకు నోరు మెదపటం లేదు ప్రశ్నించడం లేదని సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మోడీ తానా అంటే బిజెపి ప్రజా ప్రతినిధులు తందాన అంటారని తెలంగాణ రాష్ట్రం గానీ తెలంగాణలో బతుకుతున్న అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తు ఎటు పోయినా పరవాలేదు గాని కార్పొరేటు శక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలను దార దత్తం చేస్తూ అంబానీ అధానీ లాంటి బేరగాళ్లకు కట్టబెట్టేందుకు ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఎలా ప్రైవేటీకరణ చేస్తుందో చూస్తామని సవాల్ విసిరారు. తెలంగాణలో ఇప్పటికే నాలుగు బొగ్గు బావలను ప్రైవేటు కన్నా చేసేందుకు టెండర్లు కూడా పిలిచారని అయితే సబ్బండ వర్గాలను కలుపుకొని ఎదురు తిరిగితే తోక ముడిచి జారుకున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్, పినపాక ఎంఎల్ఏ రేగా కాంతారావు, కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు, ఇల్లందు ఎంఎల్ఏ హరిప్రియ, వైరా ఎంఎల్ఏ లావుడియా రాములు నాయక్, అశ్వారావుపేట ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య, పాలేరు ఎంఎల్ఏ కందాళ ఉపేందర్ రెడ్డి, ఎం ఎల్ సి తాతా మధు, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డి వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ దిండిగాల రాజేందర్, టిబిజికెఎస్ అధ్యక్షులు బి వెంకట్రావు, జేవీఎస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# భారీ కార్ల ర్యాలీతో కొత్తగూడెం మహాధర్నాకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

- మహాధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 8 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రైటర్ బస్తి నందుగల బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు కొత్తగూ డెం జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బొగ్గు గనులను నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయబోనని కళ్ళు బొల్లి మాటలు చెప్పి గనులను వేలం, ప్రవేటీకరణను నిరసిస్తూ బొగ్గు గాని ప్రాంతాలలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్న కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యఆధ్వర్యంలో సత్తుపల్లి నుండి వందల కార్లతో మహాధర్నా ప్రాంగణానికి ర్యాలీగా వెళ్ళి సంఘీభావం తెలిపి ధర్నాలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు.





# నిజామాబాద్

## సమాజ సేవతో ఎంతో సంతృప్తి

సిద్దిపేట, ఏప్రిల్ 8, మనం న్యూస్ ప్రతినిధిః ఎంత సంపాదించినా లభించని తృప్తి సామాజిక సేవా కార్యాక్రమాల్లో పాల్గోనడం ద్వారా కలుగుతుందని సిద్దిపేట రూరల్ మండలం పొన్నాల గ్రామ సెక్రటరీ కె.గీతాకుమారి అన్నారు. చిన్న వయస్సు నుండే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గోనడం అలవాటు చేసుకోవాలని తద్వారా సమాజం పై పూర్తి అవగాహన కలుగుతుందన్నారు. పొన్నాల గ్రామంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం - 2 యూనిట్ విద్యార్థినిలు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గోంటున్నారు. శనివారం నాడు ఉదయం యెగా కార్యక్రమాల్లో పాల్గోనడంతో పాటు బస్టాండ్, స్కూల్ ఆఫ్ నర్సింగ్, కళాశాలల వద్ద శ్రమదానం చేయడంతో పాటు వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేయడం, గ్రామంలో జరుగుతున్న కంటి వెలుగు పై అవగాహన, అందుకు సంబంధించిన కరపత్రాల పంపిణీ, నిరుద్యోగుల సర్వే లెక్కలు తేల్చే సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్న వేళలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ కార్యదర్శి గీతా కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక వైపు విద్యలో రాణిస్తూనే మరో వైపు సేవా కార్యక్రమాల్లో పాల్గోనాలని అప్పుడే మంచి పౌరులుగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సీతారం మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థినిలు మట్టిలో మాణిక్యాలు అని జాతీయ సేవా పథకం కార్యక్రమంలో ఇంత మంది విద్యార్థులు స్వయంగా పాల్గోనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా.సామ సువర్ణ దేవి, కళాశాల ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్, తదితరులు పాల్గోన్నారు.

## జన్‌ధన్ ఖాతాలో వేస్తామన్న రూ.15 లక్షలు ఏవీ..?

- అప్పుల్లో దేశం ముందు వరుసలో
- రాహుల్ పై కక్షసాధింపు మూర్ఖత్వం
- హస్తంతోనే ప్రజలకు భవిష్యత్తు

సిద్దిపేట, ఏప్రిల్ 8, మనం న్యూస్ ప్రతినిధిః అవినీతి సొమ్మును కక్కిస్తం...నల్ల కుభేరుల ఆటలు కట్టిస్తాం..ప్రతి జన్‌ధన్ ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైంది మోదీ అంటూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోస్టు కార్డుల ఉద్యమాన్ని నిర్వహించారు. శనివారం నాడు పార్టీ అధిష్టానం పిలుపు మేరకు స్థానిక హెడ్ పోస్టుఫీసు కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమాన్ని నిర్వహించారు. టీపీసీసీ సభ్యులు దరిపల్లి చంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి మార్క సతీశ్ గౌడ్‌లు మాట్లాడుతూ ప్రధాని మోదీ 2014 లో ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు 15 లక్షలు ఇంకా ఎందుకు పంపలేదని, పోస్టుకార్డుల ఉద్యమం ద్వారా మరోసారి గుర్తు చేస్తున్నామన్నారు. పేదోడి అకౌంట్‌కు రూ.15 లక్షలు, ఒక్కో ఏటా రెండు లక్షల ఉద్యోగాల కల్పన ఎంత వరకు వచ్చిందో జవాబు చెప్పాలన్నారు. 2014 లో ప్రపంచ కుభేరుల జాబితాలో 609 వ స్థానంలో ఉన్న అదానీ కంపెనీలు మోదీ ప్రధాని అయ్యాక ప్రపంచంలోనే ద్వితీయ స్థానంలో 140 బిలియన్ కోట్లకు ఎలా ఎదిగాడో చెప్పాలన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాహుల్ గాంధీ ఇదే అంశాన్ని ప్రశ్నిస్తే కుట్ర పూరితంగా పరువు నష్టం కేసు దాఖాలు చేయడం సిగ్గుచేటన్నారు. కక్ష సాధింపు చర్యలో భాగంగానే రాహుల్ పై అనర్హత వేటు వేసారని ఈ నిర్ణయం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అన్నారు. భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ గ్రాఫ్‌ను అమాంతం పెంచిన రాహుల్‌ను చూసి మోదీ భయపడుతున్నారని అందుకే అక్రమ కేసులు బనాయిస్తున్నరన్నారు. ఏవరూ ఎన్ని వేషాలు వేసినా ముమ్మాటికి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కే పట్టం కట్టి రాహుల్ గాంధీకి పట్టం కట్టేందుకు అందరూ సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్, రైతు సమితీ కన్వీనర్ నాయిని నర్సింహరెడ్డి, డిసిసి మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, టిపిసిసి సభ్యులు గాడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శంకర్, బర్ల రాంచంద్రం, మిట్టపల్లి గణేశ్, భిక్షపతి, రాములు, గాయిజోద్దిన్, ఫయిజోద్దిన్; తదితరులున్నారు.

## మీ సాయం.. స్ఫూర్తిదాయకం



మిరుదొడ్డి, ఏప్రిల్ 8, మనం న్యూస్ః ప్రార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేతులు మిన్న అనే నానుడికి నిదర్శనంగా గ్రామానికి చెందిన వారు ఆదర్శంగా నిలుస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన కొండ వెంకటేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పద్మశాలి సంఘం జిల్లా సహయ కార్యదర్శి డాక్టర్ జనార్ధన్ రూ.6 వేలు, ఇత్తడి వ్యాపార స్నేహితులు గడ్డం ఆంజనేయులు, సిద్ధాల సత్తయ్య, ఎలుముల స్వామి, ఎలుమల మారుతిలు కలిసి రూ.5 వేలు, గ్రామానికి చెందిన కానుగంటి కోటీశ్వర్ 25 కిలోల బియ్యాన్ని అందజేసారు. బాధిత కుటుంబానికి భవిష్యత్తులో ఏ కష్టమొచ్చినా అండగా ఉంటమాని వారు తెలిపారు.

## లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న అడిషనల్ డీసీపీ



బెజ్జంకి, ఏప్రిల్ 8, మనం న్యూస్ః బెజ్జంకి శ్రీలక్ష్మీనరసింహస్వామిని సిద్దిపేట అడిషనల్ డీసీపీ సందేపోగు మహేందర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అడిషన్ డిసిపికి ఘనస్వాగతం పలికి శాస్త్ర ృతంగా పూజలు చేసి ఘనంగా సన్మానించారు. ఆనంతరం ఆయనకు ఆలయ అర్చకులు ప్రసాదాన్ని అందజేసారు. ఈ సందర్భంగా డిసిపి మహేందర్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలని బెజ్జంకి ఎస్.ఐ.ప్రవీణ్‌రాజుకు ఆయన సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు.

# రెడ్డి కార్పొరేషన్ ప్రకటించాలి




సిద్దిపేట, ఏప్రిల్ 8, మనం న్యూస్ ప్రతినిధిః మరిచిపోయిన హామీని గుర్తు చేసేందుకు సాగుతున్న పోరాటంతో స్పందన రాని పక్షంలో మరింత ఉధృత పోరాటానికి సిద్ధమని రెడ్డి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ స్పష్టం చేసింది. 2018 ఎన్నికల సందర్భంలో చట్ట బద్ధత కలిగిన రెడ్డి కార్పొరేషన్ ప్రకటిస్తామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మాటిచ్చి నాలుగేండ్లు అవుతున్న కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రెడ్డి సంఘాలు గ్రూపుల్లా విడిపోయి రెడ్డి కార్పొరేషన్ కోసం చేస్తున్న ఉద్యమాలు ప్రభుత్వాన్ని కదిలించలేక పోతున్నాయనే ఉద్ధేశ్యంతో ఇక సంఘటిత పోరుకు సిద్ధమయ్యామన్నారు. సిద్దిపేట కేంద్ర ంగా రాష్ట్ర పరిధిలోని ఆయా రెడ్డి సంఘాలు ఐక్యకార్యాచరణ కమిటీ ఏర్పడి సిద్దిపేటలో ఆత్మీయ సమ్మేళనం పేరుతో డిమాండ్ల సాధన కోసం సై అన్నారు. శనివారం నాడు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పొన్నాల శివారులో గల ఓ ప్రైవేట్ ఫంక్షన్ హల్‌లో నిర్వహించిన కార్యక్ర మంలో రెడ్డి ఐకేసి ప్రతినిధులు మాట్లాడారు. 2015 సంవత్సరం నుండి రెడ్డి ఐక్యవేదిక, రెడ్డి జేఏసి, రెడ్డి జాగృతి, రెడ్డి జేఏసి 2, వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ రెడ్డి పేర్లతో ఎవరికి వారుగా శక్తివంచన లేకుండా కార్పొరేషన్ సాధన కోసం న్యాయపరమైన హక్కుల సాధన కోసం దీక్షలు, ధర్నాలు, సభలు, పాదయాత్రలు, నిరసనలు, అసెంబ్లీ, ప్రగతిభవన్ ముట్టడి వంటి అనేక ఉద్యమాలను చేపట్టామన్నారు. వాటితో ఆశించిన ఫలితం లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో రెడ్డి ఐకేసి పేరుతో అన్ని సంఘాలు ఐక్యంగా ఉద్యమపోరాటానికి సిద్ధమయ్యాయన్నారు. రాబోయే రోజుల్లో రెడ్డి కార్పొరేషన్ ప్రకటించడంతో పాటు నిధులు కేటాయించాలని లేని పక్షంలో పోరాట తీవ్రతను మరింత పెంచుతామన్నారు. ఆస్తులు పోయినా అప్పులు చేసినా నికరంగా ఉండే రెడ్డిల బతుకులు రోజు రోజుకు దీన స్థితికి నెట్టవేయబడుతున్నాయని రెడ్డి అంటేనే పలువురికి సహాయం చేసే పరిస్థితి నుండి ఇంకొక్కరి దగ్గర చేయి చాచాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. ఈ పరిస్థితుల్లో ఉద్యమాల ద్వారా రెడ్డి కార్పొరేషన్ సాధించకుంటే రేపటి తరానికి అన్యాయం చేసినవాళ్లమవుతామని అందుకే సమిష్టి సంఘటిత పోరాటాలకు సిద్ధమయ్యమన్నారు. రాబోయే ఎన్నికల లోపు చట్టబద్ధత కూడిన రెడ్డి కార్పొరేషన్ ప్రకటించడమే కాకుండా రూ.5 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని, ప్రతి యేడు రాష్ట్ర నిధులు కేటాయిస్తామని హామీని ప్రభుత్వం ఇవ్వాలన్నారు. విదేశీ విద్యానిధి పథకాన్ని ప్రతి పేద రెడ్డి విద్యార్థికి వర్తింపజేయాలని ప్రస్తుతం ఉన్న 36 జనరల్ గురుకులాలను వందకు పెంచాలని డిమాండ్ చేసారు. ప్రతి రైతుకు రూ.5 లక్షల హెల్త్‌కార్డు ఇవ్వడంతో పాటు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను పూర్తి స్థాయిలో రాష్ట్రంలోని అన్ని విభాగాలకు వర్తింపజే యాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సబ్సిడీలు, అన్ని పేద రెడ్డిలకు వర్తింపచేయడమే కాకుండా విద్య, ఉద్యోగాల్లో వయోపరిమితి, మరియు కటాఫ్ మార్కులను సడలించాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయడమే కాకుండా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో రెడ్డి సంక్షేమ భవన్ నిర్మాణానికి 5 ఎకరాల స్థలం, రూ.10 కోట్ల ఫండ్‌ను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ఐకేసి అధ్యక్షులు ఏనుగు సంతోష్‌రెడ్డి, ఆయా సంఘాల ప్రతినిధులు జక్కిరెడ్డి నరేందర్‌రెడ్డి, జైపాల్ రెడ్డి, పిట్ట శ్రీనివాస్ రెడ్డి, నల్ల సంజీవరెడ్డి, పోమండ్ల శ్రీనివాస్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, తడిసిన సుమన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, డి.కె.వసంత రెడ్డి, వంటేరు ఉమాదేవి, మిట్టపల్లి స్వరూప, ఏడ్ల శ్రీనివాస్ రెడ్డి, దొండల బాపురెడ్డి, జగ్గు మల్లారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## బండి.. నోరు జాగ్రత్త



సిద్దిపేట, ఏప్రిల్ 08, మనం న్యూస్ ప్రతినిధిః బండి సంజయ్ జాగ్రత్తగా మాట్లాడాలని ఇష్ట మొచ్చినట్టు మాట్లాడితే మంత్రి హరీశ్‌రావు పై అవాక్కులు చేవాక్కులు పేల్చితే సహించేది లేద ని, ఖబడ్దార్ అంటూ బీఆర్ఎస్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి హెచ్చరించారు. నిన్నటి రోజున రంగధాంపల్లిలోని అమరవీరుల స్థూపం సాక్షిగా మాట్లాడిన అబద్ధపు మాటలకు బీఆర్ఎస్ నాయకులు ముఖ్యంగా హరీశ్‌రావు అభిమానులు ఆగ్రహంతో ఉన్నారని మాట మా ట్లాడే ముందు నిజనిజాలు తెల్చుకోవడంతో పా టు ఏవరి గురించి మాట్లాడుతున్నామో ఇంగి తం ఉండాలని నోరు ఉంది కదా అని ఇష్టమొ చ్చినట్లు మాట్లాడితే బీఆర్ఎస్ చేతితలో గుణ పాఠం తప్పదన్నారు. శనివారం నాడు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాయ లంలో నాయకులు కుంభాల ఎల్లారెడ్డి, లోక లక్ష్మీరాజ్యం, బూర మల్లేశంలతో కలిసి మాట్లా డారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడు తూ తెలంగాణ ఉద్యమంలో ఏ రోజు పాల్గోనని బండి సంజయ్‌కి అమరుల త్యాగాల గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ఉద్యమాల సమయంలో బండి సంజయ్ ఎక్కడ ఉన్నాడో అందరికి తెలుసు అని ఉద్యమమే ఊపిరిగా కేసీఆర్ మాటే శాసనంగా మంత్రి హరీశ్‌రావు చేసిన నాటి ఉద్యమం ఎంతో మంది యువకులకు ఊపిరినిచ్చిందన్నారు. కేసీఆర్ మాటే శాసనంగా క్రమశిక్షణ కలిగిన సైనికుడిగా ప్రాణం ఉన్నంత సేపు కేసీఆర్‌తోనే బతుకు అంటూ పలుమార్లు హరీశ్‌రావు స్వయంగా చెప్పిన బండి సంజయ్ నిన్నటిరోజున హరీశ్‌రావు పై పార్టీ మారుతాడనే విధంగా వ్యాఖ్యలు చేయడం బండి సంజయ్ విజ్ఞతకే వదిలేస్తున్నమన్నారు. నోరు తెరిస్తే అబద్ధాలు ఇతరుల పై బురద జల్లడం తప్ప బండి సంజ య్‌కు ఇంకేమీ రాదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఏనాడు కూడా పాల్గోనని బండి సంజయ్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తే అమరుల ఆత్మలు క్షోభిస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌ల పట్ల అనుచిత వ్యాఖ్యానాలు చేయడం తప్పితే చేసిందేమి లేదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు బీఆర్ఎస్ సర్కార్ అనుక్షణం కృషి చేస్తుందని, పేపర్ లీకేజీలకు బీజేపి ఓ వైపు పాల్పడుతూనే మరో వైపు ఉద్యోగాలు భర్తీ చేయడంలేదంటూ అందోళనలు చేయడం దివాళ కోరు రాజకీయాలకు పరాకాష్ట అన్నారు. ఇప్పటికైనా రాజకీయ పబ్బం కోసం మతాన్ని అడ్డుపెట్టుకొని రెచ్చగొట్టడం మానుకుంటే బాగుంటుందని లేని పక్షంలో బీఆర్ఎస్ చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## అబద్ధపు ప్రచారాలు చేస్తుండ్రు




నిజామాబాద్ ఏప్రిల్ 8 (మనం న్యూస్): జిల్లాలోని వేల్పూర్ మండలంలోని రామన్నపేట్ గ్రామ సంరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సభ్యులు రాజరాపు లింబాద్రి, శోభన్ , పర్స రత్నయ్యలు మాట్లాడుతూ రామన్నపేట్ గ్రామంలో ముదిరాజ్ లను గ్రామాభివృద్ధి కమిటీ కుల బహిష్కరణ చేసిండ్రు అని,ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని అబద్దాలు మాట్లాడడం జరిగింది. అసలు విషయం పక్కన బెట్టి తప్పుడు ప్రకటనలు చేయడం బాధకరం. అసలు విషయం గ్రామంలో ముదిరాజ్ కులస్థులు పెద్దమ్మ ఆలయం ఉన్న సుమారు 5 ఎకరాల 30 గుంటల ప్రభుత్వ గైరాన్ భూమి కీ అనుమతి లేకుండా అక్రమంగా, దౌర్జన్యంగా ప్రహరీ గోడ నిర్మించారు. ఆ స్థలం లో ఇంకా శుక్రరం దేవి, లక్ష్మి నృసింహా స్వామి, పాస్కారాజులు, ఎల్లుల్లా ఎల్లమ్మ, కొడాపూరం ఎల్లమ్మ,పెడంగటి ఎల్లమ్మ ఆలయాలు నిర్మించి ఉన్నాయి. వాటికి వెళ్ళడానికి దారి వదలకుండా వారికి అనుగుణంగా ప్రహరీ నిర్మించుకొని గెట్ పెట్టి తాళం వేశారు. ఈ మిగితా ఆలయాలకు వెళ్లాడని దారి ఇవ్వండి అని అడిగితే దారి లేదు ఏమి లేదు మా గెట్ లొంచే పోండి రండీ అని గెట్ తాళం తీసేది లేదు అని అన్నారు. ఈ సమస్యను పక్కన బెట్టి తొలగించిన వీడీసీని బదునాం చేసేందుకు కుల బహిష్కరణ చేసిండ్రు అని అబద్దాలు చెప్పడం శోచనీయం. ముదిరాజ్ లు చెప్పే అబద్ధం మాటలను నమ్మి మా గ్రామ సమస్యల్లో ముదిరాజ్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు తలదూర్చి అసలు విషయం తెలుసుకోకుండా ఆజ్యం పోస్తూ మాకు మాకు కొట్లాటలు పెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా గ్రామ సమస్య మేమే పరిష్కరించుకొంటామని ఇందులో ఎవ్వరు తలదూర్చొద్దని అన్నారు. మా సమస్య మేము పరిష్కరించుకోలేని సమయంలో సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఉందని తెలిపారు. గ్రామం లో కుల బహిష్కరణ, ఇసుక అక్రమ రవాణా అవస్తవమని వారు తేల్చి చెప్పారు. ఈ ప్రెస్ మీట్ లో గ్రామ సంరక్షణ కమీటి సభ్యులు జవ్వాజి వేణు, అంబకాతన్న, సాకలి నారాయణ, సోమ్ సాయన్న, మంగలి దామోదర్, ఎలుక సురేష్ గౌడ్,రాజేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కొక్క పథకం ఆణిముత్యమై దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది



నిజామాబాద్ రూరల్, ఏప్రిల్ 8 (మనం న్యూస్): నా బలం గౌరవ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ .. నా బలగం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజలనీ,బిఆర్ఎస్ పార్టీకి స్తంభాలు పార్టీ కార్యకర్తలె అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శనివారం నిజామాబాద్ రూరల్ ప్రాంతంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లో ఆయన పాల్గొని మాట్లాడారు.అభివృద్ధి చేయకుండా కుళ్ళు కుతంత్రాల, కుట్రలతో ఏదైనాచేతకాని పార్టీ ఉన్నదంటే అది 100% బీజేపీ బిజెపి పార్టీననీ ఆరోపించారు. అభివృద్ధి చేసే పార్టీ బిఆర్ఎస్... బిఆర్ఎస్ కార్యకర్తలే పార్టీకి పునాదులు కంటికి రెప్పల కాపాడుకుంటాము అని ఆయన అన్నారు.మాకు కులం లేదు మతం లేదనీ ఆయన అన్నారు. మత విద్వేషపు రెచ్చగొట్టే పార్టీ బీజేపీ సిగ్గు లేని బీజేపీ నీ ఈ అమృత గార్డెన్ ఫంక్షన్ లో నిర్వహించిన డిచ్ పల్లి మండల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో నుంచి తరిమికొట్టేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్, నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్, ఆత్మీయ సమ్మేళన నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ డిప్యూటీ చైర్మన్ ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్ , ముఖ్య అతిథి పార్లమెంట్ సభ్యులు కె.ఆర్. సురేష్ రెడ్డి , మరియు ఎమ్మెల్సీ విజీ గంగాధర్ గౌడ్ , జిల్లా యువ నాయకులు జడ్పిటిసి జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు బాజిరెడ్డి జగన్మోహన్ హాజరైనారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ నా బలం గౌరవ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ .. నా బలగం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు..ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడు కుంటామని,మా పార్టీకి కులం, మతం లేదని ఆయన అన్నారు.జై తెలంగాణ.. జై భారత్.. జై కేసీఆర్...! ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలో డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్ , స్థానిక జడ్పిటిసి దాసరి ఇంద్రా లక్ష్మి నరసయ్య , మండల పార్టీ అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి , రైతుబంధు అధ్యక్షులు నారాయణ రెడ్డి , మాజీ అధ్యక్షులు కృష్ణ , సీనియర్ నాయకులు పద్మారావు , సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మోహన్ రెడ్డి , ఎంపిటీసీలు ఫోరం అధ్యక్షులు సాయిలు , జనరల్ సెక్రెటరీ హరికిషన్, మండల ఉపాధ్యక్షులు అంకం గిరి , మరియు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, ఉప సర్పంచులు, యూత్ అధ్యక్షులు అమీర్ , టిఆర్ఎస్వి నాయకులు శ్రీకాంత్ గారు, మండల యూత్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిద్దిపేట

## ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయండి

- ప్రశ్నాపత్రాల లీకేజీని సిట్టింగ్ జడ్జీతో విచారణ చేపట్టాలి
- నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలి
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి
- హస్టల్‌లో నాణ్యమైన భోజనం అందించాలి
- వైఎస్సార్ తెలంగాణ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జీ మాదాడి విజయభాస్కర్ రెడ్డి




దుబ్బాక, ఏప్రిల్ 8, మనం న్యూస్ః ఉద్యోగాలకు ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ విజయభాస్కర్ రెడ్డి డిమాండ్ చేసారు. దుబ్బాక పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరుద్యోగుల కోసం కొట్లాట అనే నినాదంతో దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి బోర్డును వెంటనే ప్రక్షాళన చేసి పేపర్లు బయటకు రాకుండా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారాన్ని సిబిఐ, సిట్టింగ్ జడ్జీలతో విచారణ చేపించాలని ఆయన డిమాండ్ చేసారు. ప్రశ్నాపత్రాల కుంభకోణంలో దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సిఆర్ బిస్వాల్ కమిటీ ప్రకారం వెంటనే 1.91 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగభృతి రూ.3016 వెంటనే చెల్లించలన్నారు. ఉద్యోగాలు రాని నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలన్నారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. అర్హులైన యువతకు బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల లోన్‌లను అందజేయాలని ఆయన కోరారు. యూనివర్సిటీలకు చెల్లించాల్సిన బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని ఆయన డిమాండ్ చేసారు. యూనివర్సిటీలు, కళాశాల, పాఠశాలల్లోని ఖాళీలను వెంటనే పూర్తి చేయాలన్నారు. అన్ని రకాల విద్యాలయాల్లో యుద్ధ ప్రాతిపదికన మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆయన కోరారు. హస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డబోయిన శ్రీనివాస్, ఎల్లం, కె.ఎల్లం, తదితరులున్నారు.

## నిరుపేద కుటుంబాలకు బీఆర్ఎస్ అండ

- రూ.5 వేలు అందజేత
- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి



మిరుదొడ్డి, ఏప్రిల్ 8, మనం న్యూస్ః నిరుపేద కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన కొండ వెంకటేశం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తోట అంజిరెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన హమీ ఇచ్చారు. నిరుపేదల సంక్షేమానికి సహయం అందిస్తున్నామని బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహయాన్ని అందజేసారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు తోట కమలాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి-మల్లయ్య, ఏఎంసి వైస్‌చైర్మన్ మల్లేశం గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు సిద్ధాల సత్తయ్య, గ్రామ అధ్యక్షుడు బాబు, ఆత్మకమిటీ డైరెక్టర్ ఎలుముల స్వామి, నాయకులు చంద్రం, ఆంజనేయులు, ఎల్లయ్య, తదితరులున్నారు.

## బస్టాండ్‌లో ఫ్రిజ్‌ను ప్రారంభించిన ఎస్ఐ సురేష్, డీఎం దేవదానం



తల్లాడ, ఏప్రిల్ 8 (మనం న్యూస్): వేసవికాలం నేపథ్యంలో తల్లాడ బస్టాండ్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన చల్లని తాగునీరు (ఫ్రీజ్ ను) తల్లాడ ఎస్సై సురేష్, మధిర డిపో మేనేజర్ దేవదానం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ దేవదానం మాట్లాడుతూ రాష్ట్ర రవాణాశాఖ చైర్మన్ సజ్జనర్ ఆదేశాల మేరకు ప్రతి బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం వేసవికాలంలో ఫ్రీజ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రయాణికులు కూర్చునేందుకు ఏయిర్ కుర్చీలు, ఫ్యాన్లు తో పాటు మరుగుదొడ్లు వినియోగించేందుకు ఉచిత సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఫ్రిజ్ ను ఏర్పాటు చేసిన ఆర్టీసీ యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

# మూడోసారి ఓడిన ఢిల్లీ..

**57 పరుగుల తేడాతో రాజస్థాన్ ఘన విజయం**

**ఒంటరి పోరాటం చేసిన కెప్టెన్ డేవిడ్ వార్నర్**




న్యూఢిల్లీ: ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్తాన్ రాయల్స్ 57 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 200 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 142 పరుగులు మాత్రమే చేయగలిగింది. డేవిడ్ వార్నర్ 65 పరుగులతో ఒంటరిపోరాటం చేశాడు. మరి ఢిల్లీ ఓటములకు కారణాలు విశ్లేషిస్తే ప్రధానంగా బ్యాటింగ్ వైఫల్యమే వారి ఓటములకు కారణం అని చెప్పొచ్చు. తాజాగా రాజస్తాన్‌తో మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యం స్పష్టంగా కనిపించింది. కెప్టెన్ డేవిడ్ వార్నర్ 65 పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. అతనికి అండగా నిలబడేవారే కరువయ్యారు. మధ్యలో లలిత్ యాదవ్ 38 పరుగులతో నిలకడగా ఆడినప్పటికి అతను ఔట్ అయిన తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా వికెట్లు కోల్పోతూ వచ్చింది. అయితే ఆఖరి వరకు నిలబడినప్పటికి జట్టు బ్యాటర్ల నుంచి మద్దతు లేనప్పుడు వార్నర్ మాత్రం ఏం చేయగలడు. అలా చివరికి వార్నర్ 65 పరుగుల వద్ద ఎల్బీగా వెనుదిరిగాడు. అప్పటికే ఢిల్లీ ఓటమి ఖరారైపోయింది. ఆడిన మూడు మ్యాచ్‌లలోనూ ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ మోస్తరుగా ఉన్నప్పటికీ బ్యాటింగ్ ఆర్డర్ మాత్రం సరిగ్గా లేదని చెప్పొచ్చు. లక్నోతో ఆడిన తొలి మ్యాచ్‌లో చేజింగ్‌లో విఫలమైంది. లక్నో ఇచ్చిన 194 పరుగుల టార్గెట్‌ను చేధించలేక 143 పరుగుల వద్దే ఆగిపోయింది. ఇక గుజరాత్‌తో మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ భారీ స్కోరు చేయడంలో విఫలమైంది. 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 162 పరుగుల సాధారణ స్కోరుకే పరిమితమైంది. బలమైన బ్యాటింగ్ లైనప్ కలిగి ఉన్న గుజరాత్ 18.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని అందుకుంది.ఇక మూడో మ్యాచ్లో చేజింగ్‌లో మరోసారి విఫలమైంది. చాలా స్లోగా ఆడుతున్నాడంటూ వార్నర్‌పై విమర్శలు వచ్చాయి. కానీ అదే వార్నర్ లేకపోతే ఇవాళ ఢిల్లీ ఘోర ఓటమిని చవిచూసేది. అయినా ఒక మ్యాచ్‌లో కెప్టెన్ ఒక్కడే ఆడితే సరిపోదు.. జట్టులోని మిగతా ఆటగాళ్లు కూడా తమ వంతు బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తేనే విజయం వరిస్తుంది.

## పాకిస్థాన్ క్రికెట్ బోర్డులో అయోమయం



ఇస్లామాబాద్: పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)లో అయోమయకర పరిస్థితి నెలకొంది. పీసీబీ ఒక్కో సిరీస్‌కు ఒక్కో కోచ్‌కు మారుస్తూ గందరగోళం సృష్టిస్తుంది. ఆ జట్టు ఆడిన గత సిరీస్ (షార్జా వేదికగా ఆఫ్ఘనిస్తాన్‌తో టీ20 సిరీస్) కోసమని అబ్దుల్ రెహ్మాన్‌ను హెడ్‌కోచ్‌గా నియమించిన పీసీబీ.. ఆ సిరీస్‌లో పాక్‌కు చేదు అనుభవం (1–2తో పాక్ సిరీస్ కోల్పోయింది) ఎదురుకావడంతో రోజుల వ్యవధిలో మరో కోచ్‌ను మార్చింది.స్వదేశంలో త్వరలో ప్రారంభంకానున్న న్యూజిలాండ్ సిరీస్ కోసమని పాక్ క్రికెట్ బోర్డు న్యూజిలాండ్‌కే చెందిన గ్రాంట్ బ్రాడ్బర్న్‌ను తాత్కాలిక హెడ్కోచ్గా నియమించుకుంది. ఇక్కడ ఓ ఆసక్తికర విషయం ఏమిటంటే.. పాక్ ఏ జట్టుతో అయితే సిరీస్ అడుతుందో, ఆదే దేశానికి చెందిన కోచ్ల సేవలను వినియోగించుకుంటుంది.గతంలో చాలా సందర్భాల్లో ఇలాగే జరిగింది. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలతో ఆడినప్పుడు ఆ దేశ మాజీ కోచ్‌ల సేవలను వినియోగించుకుంది. మిక్కీ ఆర్థర్ వైదొలిగాక చాలాకాలంగా రెగ్యులర్ కోచ్ లేని పాక్.. స్వదేశీ మాజీలు సక్లయిన్ ముస్తాక్, మిస్బా ఉల్ హక్, అబ్దుల్ రెహ్మాన్లను ట్రై చేసి వదిలేసింది.కాగా, కివీస్‌తో సిరీస్ కోసమని గ్రాంట్ బ్రాడ్బర్న్‌ను తాతాల్కిక హెడ్‌కోచ్‌గా నియమించిన పీసీబీ.. అతనికి డిప్యూటీగా తాజా మాజీ కోచ్ అబ్దుల్ రెహ్మాన్‌ను నియమించడం ఆసక్తికర అంశం. ఇలా చేయడం స్వదేశీ కోచ్ అయిన అబ్దుల్ రెహ్మాన్‌ను అవమానించడమేనని పాక్ మాజీలు అభిప్రాయపడుతున్నారు. బ్రాడ్బర్న్‌తో పాటు పీసీబీ ఆండ్రూ పుట్టిక్‌ను బ్యాటింగ్ కోచ్‌గా నియమించింది. ఆఫ్ఘనిస్తాన్‌తో సిరీస్‌కు బౌలింగ్ కోచ్‌గా పనిచేసిన ఉమర్ గుల్‌ను కొనసాగించింది.

## అదే మమ్మల్ని ముంచింది

**సన్ రైజర్స్ కోచ్ లారా**

**వరుసగా రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిన హైదరాబాద్**



హైదరాబాద్: ఐపీఎల్‌లో గత రెండు సీజన్లలో 8వ స్థానంతో నిరాశ పరిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తీరు మారడం లేదు. తాజా సీజన్‌ను కూడా రెండు ఘోర పరాజయాలతో ప్రారంభించింది. తొలి పోరులో సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడిన రైజర్స్ నిన్న రాత్రి లక్నోలో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ చేతిలో చిత్తయింది. రెండు మ్యాచ్ ల్లోనూ పేలవ బ్యాటింగ్‌తో నిరాశ పరిచింది. ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ ఓడి పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ ఆటగాళ్ల ప్రదర్శనపై ఆ జట్టు హెడ్ కోచ్ బ్రియాన్ లారా అసంతృప్తి వ్యక్తం చేశాడు. టాపార్డర్ చెత్త బ్యాటింగ్ వల్లే ఓడిపోతున్నామని చెప్పాడు. లక్నోతో మ్యాచ్ తర్వాత లారా మీడియాతో మాట్లాడాడు. 'మేం ఆడిన పిచ్ స్ట్రోక్ ప్లేకు అనుకూలించలేదు. కానీ, మా ఓటమికి దాన్ని సాకుగా చెప్పడం లేదు. కచ్చితంగా మా బ్యాటింగ్‌ను మెరుగుపరుచుకోవాలని భావిస్తున్నాను. మేం ఆరంభంలోనే వికెట్లు కోల్పోయి ఇబ్బంది పడుతున్నాం. తొలి మ్యాచ్ తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లు కోల్పోయాం. ఈ రాత్రి (లక్నోతో పోరు) ఏడు బంతుల్లోనే మూ డు వికెట్లు కోల్పోవడం ఆట రూపురేఖలను మార్చేసింది. అన్మోల్ ప్రీత్, మార్ క్రమ్, బ్రూక్ ముగ్గురూ ఔటవడం మమ్మల్ని కోలుకోలేని దెబ్బకొట్టింది. కాబట్టి కచ్చితంగా మా బ్యాటి ంగ్ మెరుగవ్వాల్సి ఉంది. ఈ సమస్యకు మేం తక్షణమే పరిష్కారం కనుగొనాలి' అని చెప్పుకొ చ్చాడు. లోపాలు సరి చేసుకుంటేనే మెరుగైన ఫలితాలు వస్తాయని లారా పేర్కొన్నాడు.

## మా విజయానికి సీక్రెట్ అదే..



న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2023లో లక్నో సూపర్ జెయింట్స్ రెండో విజయం నమోదు చేసింది. అటల్ బిహారి వాచ్ పేయి స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐదు వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ గెలుపొందింది.ఈ విజయంతో పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో నిలిచింది. ఇక ఈ ఘన విజయంపై మ్యాచ్ అనంతరం లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కేఎల్ రాహుల్ స్పందించారు. ఈ అద్భుతమైన విజయానికి కారణం తమ జట్టు స్పిన్నర్లే అని రాహుల్ అన్నారు. ఈ మ్యాచ్‌లో స్పిన్నర్లు అద్భుతంగా రాణించారు. కృనాల్ పాండ్యా మూడు వికెట్లతో ఎస్‌ఆర్‌హెచ్ టాప్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. మిశ్రా రెండు, రవి బిష్ణోయ్ ఒక వికెట్ పడగొట్టారు. రాహుల్ కీలక సమయాల్లో స్పిన్నర్లను ఊపయోగించి సన్ రైజర్స్ హైదరాబాద్‌ను ఏ దశలోనూ కోలుకోకుండా చేశాడు.లక్నో వికెట్ పరిస్థితి ఎలా ఉందో మాకు ఒక రోజు ముందే అర్థమైంది.. గత రెండు వారాలుగా మేము ఇక్కడే ఉన్నామని కేఎల్ రాహుల్ అన్నారు. కాబట్టి ఇక్కడి పరిస్థితులు ఎలా ఉంటాయో మాకు బాగా తెలుసు.. ఒక వేళ నేను టాస్ గెలిచి తొలుత బౌలింగే ఎంచుకునే వాడిని.. ఇక్కడ ఎలా ఆడాలో నాకంటూ కొన్ని ప్లాన్స్ ఉన్నాయి. మొదటి రెండు ఓవర్లలో పేసర్లకు బంతి అద్భుతంగా టర్న్ అవ్వడం గమనించాను.. జయదేవ్ ఉనద్కట్ వేసిన కొన్ని బంతులు అనూహ్యంగా అయ్యాయి. అటువంటి సమయంలో స్పిన్నర్లను తీసుకువస్తే బంతి మరింత టర్న్ అవుతుంది అని నేను భావించాను అని లక్నో కెప్టెన్ కేఎల్ రాహుల్ అన్నారు. అందుకే కృనాల్ పాండ్యా చేతికి బంతిని ఇచ్చాను.. అతడు అద్భుతమైన బౌలింగ్ చేశాడు. ఇక లక్నో వంటి వికెట్‌పై చాలా తేలికగా బ్యాటింగ్ చేయాలి.. మేము ఈ మ్యాచ్‌లో ఒక యూనిట్‌గా ముందుకు సాగిపోయాం.. అందుకే గెలిచాం.. రాబోయే మ్యాచ్‌ల్లో ఇదే రిపీట్ చేస్తాం అని కేఎల్ రాహుల్ పేర్కొన్నాడు.

## వ్యూహాలతో ప్రత్యర్థులకు చికాకు తెప్పిస్తాడు..

**ధోనీ కెప్టెన్సీపై ఉతప్ప ప్రశంసలు**



న్యూఢిల్లీ: ఐపీఎల్ 16వ సీజన్‌లో ఎంఎస్ ధోనీ నాయకత్వంలోని చెన్నై సూపర్ కింగ్స్ ఇవాళ ముంబయి ఇండియన్స్‌తో తలపడనుంది. గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓడిపోయిన చెన్నై.. లక్నో మీద పోరాడి 12 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో ఓటమి అనంతరం ధోనీ కెప్టెన్సీపై టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఇంతకుమునుపు ఉన్నంత పదునైన నాయకత్వ పటిమ లేదని వ్యాఖ్యానించాడు. అయితే, సెహ్వాగ్ వ్యాఖ్యలకు విభిన్నంగా మాజీ ఆటగాడు రాబిన్ ఉతప్ప స్పందించాడు. ధోనీ కెప్టెన్సీ సామర్థ్యంపై ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని స్పష్టం చేశాడు. ధోనీ ప్రత్యర్థిగా ఆడాలంటే చాలా చికాకు అనిపిస్తుందని ఉతప్ప వ్యాఖ్యానించాడు.ఓ ఛానెల్‌తో ఉతప్ప మాట్లాడుతూ.. ''నేను గతంలో సీఎస్కేకు ప్రత్యర్థిగా చాలా మ్యాచ్‌లు ఆడా. నాకు ఎప్పుడూ చికాకు వచ్చేది. అతడితో (ధోనీ) ఆడే సమయంలో నేను ఇరిటేట్ అయ్యేవాడిని. ఒక మ్యాచ్‌లో హేజిల్వుడ్ బౌలింగ్ చేసేటప్పుడు ఫైన్‌లెగ్‌లో ఎవరినీ ఉంచేవాడు కాదు. ఓకే, ఆఫ్‌సైడ్ వేస్తాడు కాబట్టి బౌండరీ (డీప్ పాయింట్ మీదుగా) కొట్టాలని భావించేవాడిని. కానీ, అదే బంతికి పెవిలియన్‌కు చేరా. ఎక్కడికైతే కొట్టకూడదని బ్యాటర్లు భావిస్తారో.. ఆ వైపే ఆడేలా చేయడం ధోనీ ప్రత్యేకత. బ్యాటర్ మైండ్తో ఎంఎస్ ఆడతాడు. విభిన్నంగా ఆలోచించే అవకాశం బ్యాటర్లకు ఇవ్వడు. బౌలర్లకు మాత్రం మరిన్ని అవకాశాలు ఇస్తాడు. ఎక్కడ వేయాలని వారు భావిస్తున్నారో ముందే పసిగట్టేస్తాడు. దీనికొక ఉదాహరణ.. దేవదూత్ పడిక్కల్ బంతిని పైకి లేపేస్తాడు. అతడు అలాంటి షాట్లు బాగా ఆడతాడు. ఇలాంటి షాట్లనే ఆడేలా అతడిపై ఒత్తిడి తెచ్చి మరీ ధోనీ తన బౌలర్లతో వికెట్ తీయిస్తాడు. దీంతో ఫైన్ లెగ్ స్థానం నుంచి ఫీల్డర్‌ను లెగ్ గల్లీ ప్లేస్‌కు తీసుకొస్తాడు. ఇలాంటి విషయాలపై పట్టు ఎలా సాధించాడా..? అని అనుకొనేవాడిని'' అని తెలిపాడు. రాబిన్ ఉతప్ప గత సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆడిన విషయం తెలిసిందే. అంతకుముందు రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ తరపున ప్రాతినిధ్యం వహించాడు.

## దసరా దర్శకుడికి మరో బిగ్ ఆఫర్..



మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు నూతన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల. స్టార్ డైరెక్టర్ సుకుమార్ శిష్యుడిగా అద్భుతమైన టేకింగ్‌తో తన టాలెంట్ ప్రూవ్ చేసుకున్నాడు. హిందీలో ఈ కు అంతగా పాజిటివ్ టాక్ రాకపోయినప్పటికీ సౌత్ లో మాత్రం సూపర్ డూపర్ హిట్ అయ్యింది. అటు కలెక్షన్స్‌లోనూ ఏమాత్రం తగ్గేదేలే అన్నట్లుగా దూసుకుపోతుంది. విడుదలైన ఆరు రోజుల్లోనే వంద కోట్ల మార్క్ అందుకుంది. దర్శకుడు తన ఎగ్జిక్యూషన్ టేకింగ్‌పై ప్రశంసలు అందుకున్నాడు. దసరా బ్లాక్ బస్టర్ ఎఫెక్ట్‌తో ఇప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో ఈ దర్శకుడికి ఆఫర్స్ వస్తున్నట్లు తెలుస్తోంది.తాజాగా శ్రీకాంత్ ఓదెలకు మరో బంపర్ ఆఫర్ వచ్చినట్లుగా తెలుస్తోంది. అక్కినేని అఖిల్‌ను డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ చేయనున్నారట. అయితే వీరిద్దరి కాంబోపై ఒప్పందం కాలేదని.. ప్రస్తుతం చర్చల దశలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అఖిల్ నటిస్తోన్న ఏజెంట్ చిత్రం రిలీజ్ అయ్యాక.. కాస్త గ్యాప్ తీసుకుని శ్రీకాంత్ ఓదెలను కలుస్తారని.. ఆ తర్వాతే వీరి ప్రాజెక్ట్‌పైఅనౌన్స్‌మెంట్ రానుందని టాక్. ఇక దసరా చిత్రానికి నిర్మాతగా వ్యవహరించిన దర్శకుడు సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నారట. ఈ గురించి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద నాని.. కీర్తి సురేష్ నటించిన దసరా చిత్రం హవా నడుస్తోంది. సింగరేణి బొగ్గు గనుల నేపథ్యంలో వచ్చిన ఈ మూవీకి తెలుగు రాష్ట్రాల్లో కాసుల వర్షం కురిపిస్తోంది. ముఖ్యంగా నైజాం ఏరియాలో ఈ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇందులో సాయి కుమార్, సముద్రఖని, దీక్షిత్ శెట్టి కీలకపాత్రలలో నటించగా.. సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు.

## 'మళ్లీ పెళ్లి' టీజర్ వచ్చేస్తోంది..




నరేష్, పవిత్ర లోకేష్ ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ హ్యాపెనింగ్ నేమ్స్. యంగ్ స్టార్ హీరో, హీరోయిన్ కలిసి కనిపించినా రానంత క్రేజ్ నరేష్–పవిత్ర లోకేష్‌ల పేరు వినిపిస్తే వచ్చేస్తుంది. అంత సెన్సేషన్ చేసిన ఈ జంట, ఇటివలే పెళ్లి ఫోటోలు పోస్ట్ చేసి అందరికీ షాక్ ఇచ్చాడు. నరేష్–పవిత్రాల పెళ్లి అయిపోయింది అనే వార్త టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. అంటే ఈ కపుల్‌పై పబ్లిక్ ఎంత ఇంటరెస్ట్ చూపిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇటీవలే అందరికీ షాక్ ఇస్తూ నరేష్ ఎవరూ ఊహించని ఒక అనౌన్స్‌మెంట్ ఇచ్చాడు. గతంలో బయటకి వచ్చిన ఫోటోలు అంతా పబ్లిసిటీ స్టంట్ మాత్రమే అని చెప్తూ 'మళ్లీ పెళ్లి' అనే సినిమా అనౌన్స్ చేసాడు. టైటిల్, ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌లు కూడా రిలీజ్ చేసాడు నరేష్. తన హోమ్ బ్యానర్ 'విజయకృష్ణ మూవీస్' తెలుగు ఆడియన్స్‌కి ఎన్నో సూపర్ హిట్ సినిమాలని ఇచ్చిందివిజయ నిర్మల మరణించిన తర్వాత ఈ బ్యానర్‌పై ఎలాంటి సినిమాలు బయటకి రాలేదు. ఇన్నేళ్ల తర్వాత విజయకృష్ణ మూవీస్ బ్యానర్ పెట్టిన 50వ వసంతంలో మళ్లీ ఆ లెజెండరీ బ్యానర్‌పై నరేష్ 'మళ్లీ పెళ్లి' సినిమాని నిర్మిస్తున్నాడు. సంక్రాంతి కింగ్, సంక్రాంతి రాజుగా పేరు తెచ్చుకున్న ప్రొడ్యూసర్ టరన్డ్ డైరెక్టర్ ఎమ్మెస్ రాజు 'మళ్లీ పెళ్లి' సినిమాని తెలుగు–కన్నడ బాషల్లో తెరకెక్కిస్తున్నాడు. ఈ సమ్మర్‌లో ఆడియన్స్ ముందుకి రానున్న 'మళ్లీ పెళ్లి'కి సురేష్ బొబ్బిలి మ్యూజిక్ అందిస్తున్నాడు. సమ్మర్ రిలీజ్ అనుకుంటున్నారు కాబట్టి మేకర్స్ 'మళ్లీ పెళ్లి' ప్రమోషన్స్‌కి కిక్ స్టార్ట్ చేస్తూ టీజర్‌ని రిలీజ్ చెయ్యడానికి రెడీ అయ్యారు. ఏప్రిల్ 13న మళ్లీ పెళ్లి టీజర్‌ని విడుదల చేస్తున్నట్లు ఎమ్మెస్ రాజు అనౌన్స్ చేశాడు. ఈ విషయాన్ని అనౌన్స్ చేస్తూ రిలీజ్ చేసిన పోస్టర్‌లో నరేష్–పవిత్రలు కలిసి లవ్ బర్డ్స్‌లా కనిపించారు. లేట్ వయసులో ఘాటు ప్రేమ అన్నట్లు, ఈ ప్రేమకథ ఆడియన్స్‌ని ఎంతవరకూ మెప్పిస్తుందో తెలియదు కానీ నరేష్–పవిత్రల పెళ్లి గోల అంతా సినిమా కోసమే అని తెలియడంతో 'ఇదంతా సినిమా కోసమా?' అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇక ఈ సినిమాలో నరేష్, పవిత్ర లోకేష్‌తో పాటు శరత్ బాబు, జయసుధ, వనిత విజయ్ కుమార్, అనన్య నాగళ్ల, అన్నపూర్ణ, ప్రవీణ్ యెండమూరి తదితరులు నటిస్తున్నారు.

**మనం సినిమా**

manamcinema

## అక్కినేని కుర్రాడు స్పీడ్ పెంచాడు




అక్కినేని ప్రిన్స్ అఖిల్ మొదటిసారి పాన్ ఇండియామార్కెట్‌ని టార్గెట్ చేస్తూ నటిస్తున్న సినిమా 'ఏజెంట్'. స్టైలిష్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న సురేందర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని ఏకే ఎంటర్టైన్మెంట్స్ ప్రొడ్యూస్ చేస్తుంది. షూటింగ్ పార్ట్ ఎప్పుడో కంప్లీట్ చేసుకోని ఏజెంట్ సినిమాని ముందుగా 2021 డిసెంబర్ 24న రిలీజ్ చెయ్యాలి అనుకున్నారు, ఆ తర్వాత 2022 ఆగస్ట్ 12న రిలీజ్ చెయ్యాలి అనుకున్నారు. ఈ సమయంలో అఖిల్‌కి ఇంజ్యూరీస్ అవ్వడంతో ఏజెంట్ వాయిదా పడింది. దీంతో 2022 ఆగస్ట్ నుంచి 2023 జనవరికి షెడ్యూల్ అయ్యింది. ఈ టైంలో పెద్ద సినిమాల విడుదల ఉం డడంతో ఏజెంట్ ఆగిపోయాడు. షూటింగ్ పార్ట్ ఇంకా కంప్లీట్ కాకపోవడం, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పెండింగ్ ఉండడం లాంటి కారణాల వలన ఏజెంట్ సినిమా ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వచ్చింది. ఈసారి మాత్రం టార్గెట్ మిస్ కాదు అంటూ ఏప్రిల్ 28న ఏజెంట్ రిలీజ్ డేట్ ని మేకర్స్ అనౌన్స్ చేశారు. చెప్పిన సమయానికి ఎట్టి పరిస్థితిల్లో సినిమాని రిలీజ్ చెయ్యడానికి రెడీ అయిన మేకర్స్ ఏజెంట్ సినిమా ప్రమోషన్స్ ని కిక్ స్టార్ట్ చేశారు. ఇప్పటివరకూ గ్లింప్స్, టీజర్, సాంగ్స్‌తోనే అంచనాలు పెంచుతూ వచ్చిన మేకర్స్ అఖిల్ బర్త్‌డే రోజున మూడు స్పెషల్ పోస్టర్స్‌ని రిలీజ్ చేశారు. అఖిల్‌ని యాక్షన్ మోడ్‌లో ప్రెజెంట్ చేస్తూ డిజైన్ చేసిన ఈ పోస్టర్స్ అక్కినేని ఫాన్స్‌లో జోష్ నింపింది.ప్రస్తుతం ఏజెంట్ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి, ట్రైలర్‌తో పాజిటివ్ వైబ్‌ని సెట్ చేస్తే చాలు అఖిల్ ఖాతాలో సాలిడ్ హిట్ పడినట్లే. ఇప్పుడున్న హైప్‌ని మేకర్స్ ఇలానే సస్టైన్ చేస్తూ వెళ్లాలి, అప్పుడే ఏప్రిల్ 28న సాలిడ్ ఓపెనింగ్స్ వస్తాయి. మరి ఈ జోష్‌ని ఇంకో మూడు వారాల పాటు ఏజెంట్ మేకర్స్ మైంటైన్ చేస్తారేమో చూడాలి.

## అమిషా పటేల్‌పై అరెస్ట్ వారెంట్



బాలీవుడ్ బ్యూటీ అమిషా పటేల్‌పై రాంచీ సివిల్ కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. చెక్ బౌన్స్ కింద ఆమెపై 420, 120 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. దీంతో అమిషా, అమె బిజినెస్ పార్ట్నర్ క్రునాల్‌కు వ్యతిరేకంగా సివిల్ కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. వివరాలు.. అమీషా పటేల్‌కు చెందిన 'దేశీ మ్యాజిక్' చిత్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్‌గా రాంచీ జిల్లాలోని హర్ము ప్రాంత నివాసి అజయ్ కుమార్ సింగ్‌ను ఆమె సంప్రదించింది.దీంతో అజయ్ కుమార్ రూ.2.5 కోట్లను అమీషా ఖాతాకు బదిలీ చేశాడు. మేకింగ్‌తో పాటు ప్రచార కార్యక్రమాలకు ఖర్చు పెట్టాలని ఆయన అమిషాను కోరాడు. ఈ ఒప్పందం ప్రకారం ఆమె 2013లో ప్రాజెక్టును పట్టాలెక్కించింది. సినిమా షూటింగ్‌ను మాత్రం పూర్తి చేయలేదు. ఫలితంగా అజయ్ డబ్బును వెనక్కి ఇవ్వాలని నటిని పలు మార్లు కోరాడు. అక్టోబర్ 2018లో అమీషా రూ.2.5 కోట్లకు ఒకటి, రూ.50 లక్షలకు మరో చెక్‌ను ఇచ్చింది.కానీ, ఆ చెక్స్ బౌన్స్ అయ్యాయి. దీంతో అజయ్ సింగ్ ఆమెపై రాంచీ సివిల్ కోర్టులో అమిషా, ఆమె బిజినెస్ పార్ట్నర్ క్రునాల్‌పై కేసు నమోదు చేశాడు. ఈ క్రమంలో తాజాగా ఈ కేసు విచారణకు అమిషా హాజరు కాగా ఆమె తరపు న్యాయవాది మాత్రం కోర్టుకు ముందు హాజరు కాలేదు. దీంతో కోర్టు ఈ కేసు విచారణను ఏప్రిల్ 15కు వాయిదా వేసింది. అలాగే గతంలో రూ. 32.25 లక్షల చెక్ బౌన్స్ కేసులో భోపాల్ కోర్టు అమిషాకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసిన సంగతి తెలిసిందే.

## సోషల్ మీడియాను షేక్ చేస్తున్న 'పుష్ప 2' పోస్టర్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్– సుకుమార్ కాంబోలో తెరకెక్కుతున్న చిత్రం పుష్ప 2. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై అభిమానులు భారీ అంచనాలను పెట్టుకున్నారు. అంచనాలకు తగ్గట్టుగానే సుకుమార్.. బన్నీని చూపించిన తీరు ఆకట్టుకుంటుంది. ఇక అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ అయితే సోషల్ మీడియాను షేక్ చేసిందని చెప్పాలి. ఒక స్టార్ హీరో అయ్యి ఉండి ఇలా చీరకట్టి, కాళికా మాత రూపంలో దర్శనమిస్తాడు అని ఎవ్వరు ఊహించలేకపోయారు. మొదటి నుంచి చెప్పుకొస్తున్నట్లే పాత్ర కోసం బన్నీ ఏదైనా చేస్తాడు. ఇప్పుడు కూడా కథలో భాగంగానే ఈ గెటప్ ను వేసినట్లు తెలుస్తోంది. ఈ కాళికా మాత గెటప్ వెనుక చాలా పెద్ద కథనే ఉందట. ప్రస్తుతం ఈ పోస్టర్ వెనుక ఉన్న కథను నెటిజన్లు డీకోడ్ చేస్తున్నారు.పూర్వ కాలంలో తిరుపతి పరిసర ప్రాంతాల్లో పాలెగాండ్ల రాజ్యం నడుస్తూ ఉండేది. వారు ఏది చెప్తే అదే రాజ్యం. ఇక మహిళలపై వారు చేసే అత్యాచారాలకు లెక్కే ఉండేది కాదట. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా నచ్చిన అమ్మాయిని బలవంతం చేసే చంపేసే వారట. దీంతో అక్కడ ఉన్న గ్రామస్థులు తమ కష్టాలను చెప్పుకొని ప్రార్థిస్తే గంగమ్మ తల్లి అవతరించిందట. ఆమెకు భయపడి పాలెగాండ్లు అంతా అడవిలోకి పారిపోయి దాక్కొ నేవారట. ఇక వారిని బయటకు తీసుకురావడానికి మగవారే ఆడవారిగా మారి చీరకట్టుకొని.. అడవిలోకి వెళ్లి వారిని బయటకు తీసుకొచ్చేవారట. వారిని గంగమ్మ సంహారిం చేదని చెప్పుకొస్తారు. అలా గంగమ్మ తల్లి అవతారించాక ఆ గ్రామాలలో అత్యాచారం ఆగిపోయాయట. ఇక ఈ కథ ఆధారంగానే పుష్ప 2 ఉండబోతుందని సమాచారం. అడవిలో ఉన్న విలన్స్ ను చంపడానికి పుష్ప.. కాళికా మాతలా మారి దుష్ట సంహారం చేస్తాడట. ఇదే గెటప్ లో క్లైమాక్స్ ఫైట్ ను సెట్ చేశాడట సుక్కు. ఇక ఈ డీకోడ్ లో నిజం ఎంత ఉన్నదో తెలియదు కానీ, ఇదే కనుక నిజమైతే పుష్ప 2 క్లైమాక్స్ నభూతో నభవిష్యత్ అవుతుందని చెప్పుకొస్తున్నారు. మరి ఈ సినిమాను సుక్కు ఏ విధంగా ప్లాన్ చేశాడో చూడాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

## 'ఆడు జీవితం' ట్రైలర్ విడుదల..

ప్రయోగాలకు పెట్టింది పేరు మలయాళ చిత్ర పరిశ్రమ. చిన్న చిన్న సబ్జెక్టులతో మైండ్ బ్లోయింగ్ సినిమాలను దర్శకులు తెరకెక్కిస్తుంటారు. కథానాయకులు సైతం ఒకవైపు కమర్షియల్ సినిమాల్లో నటిస్తూనే సరైన పాత్ర వచ్చినప్పుడు ఒడిసి పట్టేస్తారు. అలాంటి వారిలో పృథ్వీరాజ్ సుకుమారన్ ఒకరు. ఆయన కీలక పాత్రలో రూపొందిన సర్వైవల్ డ్రామా 'ఆడుజీవితం'. ఇంగ్లీష్‌లో 'ది గోట్ లైఫ్' పేరుతో విడుదల చేస్తున్నారు. ఉత్తమ దర్శకుడిగా జాతీయ అవార్డు అందుకున్న బ్లెస్సీ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. పొట్టకూటి కోసం సౌదీకి వలస వెళ్లిన నజీబ్ మొహమ్మద్ అనే మలయాళీ ఎన్ని కష్టాలు పడ్డాడు? అక్కడ బానిస బతుకు నుంచి బయటపడేందుకు ఎడారి బాట పట్టిన అతడు ఎలా బతికాడు? తెలియాలంటే సినిమా చూడాల్సిందే. బెన్నీ డానియల్ రాసిన నవల 'ఆడు జీవితం' ఆధారంగానే బ్లెస్సీ ఈ సినిమాను తీర్చిదిద్దారు. బ్లెస్సీ ఒకటి కాదు రెండు కాదు, ఏకంగా పదిహేనేళ్ల పాటు ఈ సినిమా కోసం పనిచేస్తూ వచ్చారు.

### మెస్మరైజ్ చేస్తున్న పృథ్వీ నటన



'ఆడు జీవితం' ట్రైలర్ మూడు నిమిషాలు పైనే ఉండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ తన నటనతో కట్టిపడేశారు. బానిస బతుకు అనుభవిస్తున్న వలస కూలీగా ఆయన జీవించాడు. ఎడారిలో ఆహారం దొరక్క బక్క చిక్కిపోయిన వ్యక్తిగా తనని తాను మార్చుకున్న తీరూ అలరిస్తోంది. వాదీరమ్, జోర్డాన్, సహారా, అల్జీరియా ఎడారుల్లో ఈ సినిమాను చిత్రీకరించారు. కొవిడ్ సమయంలో చిత్ర బృందం జోర్డాన్‌లోనే 70 రోజులు ఉండిపోవాల్సి వచ్చింది. చిరంజీవి నటించిన 'సైరా'లో ఓ పాత్ర కోసం పృథ్వీరాజ్‌ను సంప్రదించగా ఈ సినిమా కోసం విదేశాల్లో ఉండటంతో ఆ అవకాశాన్ని వదులుకున్నారు. ఇక ఈ చిత్రంలో అమలాపాల్ కథానాయికగా నటిస్తోంది. ఆస్కార్ అవార్డు గ్రహీతలు ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, రసూల్ పూకుట్టి సౌండ్ ఇంజినీర్గా పనిచేస్తున్నారు. ఈ సినిమాను 3డీలోనూ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.